PRGI Reg No -"APTEL/26/A1193

# నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

చదవండి..... చదివించండి....

శుభోదయ

ప్రతిక్షణం... ప్రజల కోసం...

www.netishubhodaya.com

96965 71571

ప్రచురణ : ఆంధ్రప్రదేశ్, సంపుటి 01, సంచిక 62, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -8, బుధవారం - 22 - ఏప్రిల్ - 2026 , వెల రూ.5/-

## 'ఊపిరి ఉన్నంత వరకు..' పహల్గామ్ బాధితుల వ్యథ



పహల్గామ్: సరిగ్గా ఏడాది క్రితం జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్ నెత్తురోడింది. పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు మతం పేరుతో 26 మంది అమాయకులను పొట్టనపెట్టుకున్న ఆ చీకటి రోజును యావత్ దేశం ఇంకా మర్చిపోలేదు. ఆనాటి ఉగ్రదాడికి ఏప్రిల్ 22తో ఏడాది పూర్తవుతున్న తరుణంలో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. ఒకపక్క ఆత్మీయులను కోల్పోయిన ఆవేదన, మరోపక్క ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరక పోవడం వారిని మరింత కుంగదీస్తున్నాయి. మిగతా..2లో

## మోదీని ఉగ్రవాది అనలేదు.. నా వ్యాఖ్యలను వక్రీకరించారు




ఢిల్లీ: ప్రధాని నరేంద్ర మోదీపై తాను చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదం కావడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మంగళవారం స్పష్టత ఇచ్చారు. తాను ప్రధాని మోదీని 'ఉగ్రవాది' అని పిలవలేదని, తన వ్యాఖ్యలను తప్పుగా అర్థం చేసుకున్నారని వివరించారు. మంగళవారం నాడు విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన, ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణాన్ని ఉద్దేశించే తాను ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు.

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?.. 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా?: కేసీఆర్ సభపై కవిత సెటైర్లు




- ఈ నెల 25న కొత్త రాజకీయ పార్టీని ప్రకటించనున్న కల్వకుంట్ల కవిత
- మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు
- యూత్ రాజకీయాల్లోకి రావాలంటూ జాగృతి అధ్యక్షురాలు పిలుపు
- తన పార్టీలో యువతకు ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని వ్యాఖ్య

## కూటమి నేతల ప్రకటనలు సముచితంగా లేవు
## చంద్రబాబుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ

- ★రాష్ట్ర విభజనపై కూటమి నేతల వ్యాఖ్యలు సరిగా లేవన్న పొన్నం
- ★ఇలాంటి వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల ప్రజల మధ్య విద్వేషాలను రగిలించే ప్రమాదం ఉందని హెచ్చరిక
- ★రెండు రాష్ట్రాలు పరస్పర సహకారంతో ముందుకు సాగడం అవసరమని వ్యాఖ్య




హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల విభజన అంశం మళ్ళీ తెరపైకి వచ్చింది. ఈ అంశానికి సంబంధించి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబుకి

# రేవంత్ రాహువు..
# కేసీఆర్ కేతువు

- కరీంనగర్‌లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన
- 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు
- రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం.
- మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు
- బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే.




హైదరాబాద్: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాహువు అయితే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కేతువు అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. నువ్వు చావాలంటే నువ్వు చావాలంటూ ఒకరికొకరు పైకి తిట్టుకుంటూ ఇద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను చంపుకుతింటున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం సహా కేసీఆర్ కుటుంబం చేసిన అవినితిని కప్పిపుచ్చేందుకు రేవంత్ రెడ్డి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. కరీంనగర్‌లోని రేకుర్తి చెరువు సుందరీకరణ పనులకు కేంద్ర మంత్రి బండి సంజయ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మేయర్ కొలగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, కార్పొరేటర్లు గుగ్గిళ్ల రమేశ్, బోయినిపల్లి ప్రవీణ్ రావు, బండ రమణారెడ్డి తదితరులతో మీడియాతో రేవంత్ రెడ్డి, కేసీఆర్‌పై నిప్పులు చెరిగారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ..'కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమృత్- 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. మిగతా..2లో

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను.. కానీ!: హరీశ్ రావు

- తన ఢిల్లీ పర్యటనపై రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని విమర్శ
- విషయం ఉన్నవారు ఎవరూ ఇలాంటి పనులు చేయరన్న హరీశ్ రావు
- రేపు సుప్రీంకోర్టులో ఓటుకు నోటు కేసు విచారణ ఉందని వెల్లడి




## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త




## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల చేతుల్లో కీలుబొమ్మ - జీవన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు




- 2015లో టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో ఓటుకు నోటు కేసులో దొరికిపోయారని ఆరోపణ
- మేం పాలన మార్పు కోరుకుంటున్నాం కానీ రేవంత్ రెడ్డికి కీడు జరగాలని కోరుకోవడం లేదని వ్యాఖ్య

## అంబటి రాంబాబుపై మరో కేసు నమోదు




- అంబటిపై కేసు నమోదు చేసిన నగరంపాలెం పోలీసులు
- అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశంలో దీక్ష నిర్వహించారంటూ కేసు
- ఇప్పటికే రెండు కేసుల్లో 17 రోజుల పాటు రిమాండ్‌లో ఉన్న అంబటి

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

## తమిళనాడులో చంద్రబాబు ఎన్నికల ప్రచారం

- చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి మీడియా సమావేశం
- డీలిమిటేషన్‌పై డీఎంకే, కాంగ్రెస్ తీరును ఎండగట్టిన చంద్రబాబు
- మహిళా రిజర్వేషన్లను అడ్డుకుని దక్షిణాదికి నష్టం చేశారని ఆవేదన
- మాతృభాషను గౌరవిద్దాం.. ఇతర భాషలపై ద్వేషం వద్దని హితవు



అమరావతి: అభివృద్ధి, సంక్షేమం, ఉద్యోగాల కల్పన జరగాలంటే అది ఒక్క ఎన్డీఏతోనే సాధ్యమని, తమిళనాడు రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకురాగల శక్తి ఎన్డీఏ కూటమికి ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం నాడు చెన్నైలో కేంద్రమంత్రి పీయూష్ గోయల్‌తో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా డీఎంకే, కాంగ్రెస్ పార్టీల వైఖరిపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తమిళనాడు ప్రస్తుత రాజకీయ పరిస్థితుల వల్ల రాష్ట్రం ఎలా నష్టపోతుందో వివరించారు.

రాహుల్, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?

మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లుల విషయంలో డీఎంకే, కాంగ్రెస్ పార్టీలు దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం చేశాయని చంద్రబాబు ఆరోపించారు. "మహిళా రిజర్వేషన్ బిల్లుపై కేంద్రాన్ని ఓడించామని డీఎంకే, కాంగ్రెస్, టీఎంసీ, ఎస్పీ వంటి పార్టీలు భావిస్తున్నాయి. కానీ వాస్తవానికి వారు ఈ దేశ మహిళలను, దక్షిణాది రాష్ట్రాలను ఓడించారు. జనాభాతో సంబంధం లేకుండా ప్రస్తుతం ఉన్న సీట్లకు అదనంగా 50 శాతం పెంచాలనేది కేంద్రం ప్రతిపాదన. ఆ పెరిగిన సీట్లలో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు వస్తాయి. దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. మిగతా..2లో

## ఉపాధి హామీ పథకాన్ని కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది




- గ్రామీణ ఆర్థిక వ్యవస్థను టీడీపీ ప్రభుత్వం దెబ్బతీస్తోందన్న జగన్
- గత రెండేళ్లుగా ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం వెనకబాటులో ఉందని వెల్లడి
- ఉపాధి హామీ వ్యయం, పనిచేసిన కుటుంబాల సంఖ్య తగ్గాయని ఆరోపణ
- అవినీతిపై ఉన్న శ్రద్ధ ప్రజా సమస్యలపై లేదని విమర్శ

## ఏపీలో ఉద్యోగుల స్థానికతపై కొత్త రూల్స్.. అమల్లోకి రాష్ట్రపతి ఉత్తర్వులు




- 1975 నాటి ఉత్తర్వుల స్థానంలో 2025 పేరుతో కొత్త నిబంధనలు
- డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులు స్థానికులకే రిజర్వ్
- 26 జిల్లాల ప్రాతిపదికన జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ల పునర్వ్యవస్థీకరణ
- కేడర్ల మార్పు ప్రక్రియ పూర్తి చేసేందుకు ప్రభుత్వానికి 27 నెలల గడువు

## మోదీని ఉగ్రవాది అనలేదు.. నా వ్యాఖ్యలను వక్రీకరించారు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నెలకొన్న భయానక వాతావరణాన్ని ఉద్దేశించే తాను ఆ వ్యాఖ్యలు చేశానని తెలిపారు. "మోదీ ఉగ్రవాది అని నేను అనలేదు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని, సంస్థలను, ఏజెన్సీలను బెదిరించడానికి వాడుకుంటున్నారని చెప్పాను" అని ఖర్గే స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థలతో సహా కీలకమైన వ్యవస్థలన్నీ రాజకీయ ఒత్తిడిలో పనిచేస్తున్నాయని, ఇది ప్రజాస్వామ్య విలువలను బలహీనపరుస్తోందని ఆరోపించారు. ఎన్నికల సంఘం (ఈసీ) కూడా స్వతంత్రంగా వ్యవహరించడం లేదని, బీజేపీకి అనుబంధ కార్యాలయంలా మారిపోయిందని విమర్శించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ ఈ బిల్లుకు ఎప్పుడూ మద్దతు ఇస్తోందని పునరుద్ఘాటించారు. అయితే, ఈ బిల్లును డీలిమిటేషన్‌తో ముడిపెట్టేందుకు కేంద్రం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. తాము బిల్లును కాదని, డీలిమిటేషన్‌ను తీసుకురావడాన్ని మాత్రమే వ్యతిరేకించామని తెలిపారు. ధనబలం, కండబలం, దర్యాప్తు సంస్థలను అడ్డం పెట్టుకుని బీజేపీ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తోందని ఆరోపించారు. తమిళనాడులో డీఎంకే నేతృత్వంలోని కూటమి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

## తెలంగాణలో యువత అంతా ఏమైంది?..
## 75 ఏళ్ల వ్యక్తి నవ యువకుడా?: కేసీఆర్ సభపై కవిత సెటైర్లు

హైదరాబాద్: తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పార్టీలకు ప్రత్యామ్నాయంగా నిలిచేందుకు జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ ప్రస్థానానికి ముహూర్తం ఖరారు చేశారు. ఈ నెల 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా కొత్త రాజకీయ పార్టీని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆమె అధికారికంగా ప్రకటించారు. తన కొత్త పార్టీలో యువతకు, తెలంగాణ ఉద్యమకారులకు అత్యంత ప్రాధాన్యత ఉంటుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల తీరుపై, ముఖ్యంగా మాజీ సీఎం కేసీఆర్ వ్యాఖ్యలపై ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. జగిత్యాలలో సోమవారం జరిగిన బీఆర్ఎస్ సభలో సీనియర్ నేత జీవన్ రెడ్డి ఆ పార్టీలో చేరారు. ఈ సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను కవిత తీవ్రంగా తప్పుబట్టారు. 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకుని, ఆయనకు 25 ఏళ్లు తగ్గిపోయాయని, నవ యువకుడిగా అద్భుతాలు చేస్తారని కేసీఆర్ పొగడటం హాస్యాస్పదమన్నారు. అలాంటప్పుడు రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఏమవ్వాలని ఆమె ప్రశ్నించారు. యువత ఆకాంక్షలను గుర్తించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. పచ్చి తెలంగాణ వ్యతిరేకి అయిన జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకుని, తెలంగాణ పునర్నిర్మాణం గురించి మాట్లాడటం దారుణమన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఉట్టి కథలు చెబుతుంటే, అధికార కాంగ్రెస్ పార్టీ పిట్ట కథలు చెబుతోందని, కానీ ఏ ఒక్కరూ ప్రజల కష్టాల గురించి మాట్లాడటం లేదని కవిత విమర్శించారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించి ప్రజలు తప్పు చేశారని కేసీఆర్ అనడం ఆయన అహంకారానికి నిదర్శనమన్నారు. ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి వారిని తప్పుబట్టడం సరికాదన్నారు. బీఆర్ఎస్ సభలో బీజేపీని పల్లెత్తు మాట అనలేదని, మహిళా రిజర్వేషన్ల ఊసే ఎత్తలేదని ఆమె మండిపడ్డారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో ఆ పార్టీ ప్రజల్ని తప్పుదోవ పట్టిస్తోందని దుయ్యబట్టారు. కొత్త పార్టీ ప్రకటన నేపథ్యంలో నగరవ్యాప్తంగా ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు సహకరించాలని, అడ్డంకులు సృష్టించవద్దని కవిత కోరారు. ప్రజాస్వామ్యంలో కొత్త శక్తులు ఎదిగేందుకు అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇదే సమయంలో తమ సమస్యల సాధన కోసం ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెకు కవిత తన సంపూర్ణ మద్దతును ప్రకటించారు. ప్రజల గొంతుకగా నిలిచేందుకే తాను నూతన రాజకీయ ప్రయాణాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆమె వెల్లడించారు.

## కూటమి నేతల ప్రకటనలు సముచితంగా లేవు
## చంద్రబాబుకు తెలంగాణ మంత్రి పొన్నం లేఖ

హైదరాబాద్: ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ రాష్ట్రాల విభజన అంశం మళ్లీ తెరపైకి వచ్చింది. ఈ అంశానికి సంబంధించి తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ ఏపీ సీఎం చంద్రబాబుకి లేఖ రాశారు. రాష్ట్ర విభజనపై ఇటీవల కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలు రెండు రాష్ట్రాల మధ్య చిచ్చు పెట్టేలా ఉన్నాయని లేఖలో పొన్నం ఆందోళన వ్యక్తం చేశారు. విభజనను తప్పుబడుతూ టీడీపీ, బీజేపీ, జనసేన నేతలు చేస్తున్న ప్రకటనలు సముచితంగా లేవని... ఇవి ప్రజల మధ్య విద్వేషాలను రగిలించే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ముఖ్యంగా, లోక్‌సభలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య రాష్ట్ర విభజనపై చేసిన వ్యాఖ్యలను పొన్నం ప్రభాకర్ తీవ్రంగా తప్పుబట్టారు. ఆ వ్యాఖ్యలను లోక్‌సభ రికార్డుల నుంచి తొలగించేలా చంద్రబాబు చొరవ తీసుకోవాలని, ఈ మేరకు స్పీకర్‌కు లేఖ రాయాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉన్న చంద్రబాబు, తన మిత్రపక్ష నేతలకు సర్దిచెప్పి ఇలాంటి సున్నితమైన అంశాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించేలా చూడాలని అన్నారు. రాష్ట్రం విడిపోయి దశాబ్ద కాలం గడిచినా, ఇంకా పాత గాయాలను రేపేలా మాట్లాడటం వల్ల ఎవరికీ ప్రయోజనం లేదని మంత్రి స్పష్టం చేశారు. "రెండు రాష్ట్రాలు పాత విభేదాలను పక్కనపెట్టి, పరస్పర సహకారంతో అభివృద్ధి పథంలో సాగడం తక్షణ అవసరం" అని ఆయన తన లేఖలో పేర్కొన్నారు. చంద్రబాబు తన వినతిని అర్థం చేసుకుని, సానుకూలంగా స్పందిస్తారని ఆశిస్తున్నట్లు పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## కేసీఆర్ ఆదేశాల మేరకే ఢిల్లీకి వెళ్లాను.. కానీ!: హరీశ్ రావు

హైదరాబాద్: తమ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు తాను ఢిల్లీకి వెళ్లానని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. ఆయన చెప్పిన పని కోసమే తాను, వినోద్ కుమార్ తదితరులం వెళ్లామని చెప్పారు. ముఖ్యమంత్రి పెట్టే అక్రమ కేసులను ఎదుర్కోవడానికి, కాళేశ్వరం కేసులపై ఢిల్లీకి వెళ్లి లాయర్లతో చర్చించినట్లు చెప్పారు. కానీ తన ఢిల్లీ పర్యటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎంవో నుంచి లీకులు ఇచ్చారని, మీడియా వాళ్లతో అర్థం లేని బ్రేకింగ్‌లు పెట్టించారని ఆరోపించారు. విషయం ఉన్న వారు ఎవరైనా ఇలాంటి పనులు చేయరని, విషయం లేనివారే ఇలా చేస్తారని విమర్శించారు.

నేడు ఓటుకు నోటు కేసు విచారణ

నేడు ఓటుకు నోటు కేసు కూడా సుప్రీంకోర్టులో విచారణకు రానుందని, ఆ కేసు గురించి న్యాయవాదులతో చర్చించామని అన్నారు. ఈ కేసులో నాటి ముఖ్యమంత్రి, హోంమంత్రి కూడా ఇంప్లీడ్ అయ్యారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ప్రభుత్వం తరఫున అనామక లాయర్‌ను పెట్టారని విమర్శించారు. నిందితుల తరఫున మాత్రం ప్రముఖ లాయర్ ముకుల్ రోహత్గీని పెట్టుకున్నారని చెప్పారు. రేపటి విచారణలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముద్దాయిగా ఉన్నారని గుర్తు చేశారు. గత నాలుగున్నరేళ్లుగా ఆయన స్టే మీద ఉన్నారని చెప్పారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో రాత్రి రాహుల్ గాంధీతో, ఉదయం బీజేపీ వారితో తిరిగారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ నిన్న బయటకు వచ్చినందనే రెండో విడత రైతు భరోసా నిధులు విడుదల చేశారని అన్నారు. పంట పెట్టుబడిగా ఇవ్వాల్సిన సొమ్మును పంట చేతికి వచ్చాక ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థాయి, తమ పార్టీ అధినేత కేసీఆర్ స్థాయి ఏమిటో తెలంగాణ ప్రజలకు నిన్నటి బహిరంగ సభలతో అర్థమైందని అన్నారు. కేసీఆర్ జగిత్యాల సభ ప్రసంగాన్ని 36 లక్షలమంది చూస్తే, రేవంత్ రెడ్డి ప్రసంగాన్ని కేవలం 4 లక్షలమంది మాత్రమే చూశారని అన్నారు. రేవంత్ రెడ్డి తెలిసి చేశారో లేక తెలియక చేశారో కానీ కేసీఆర్ సభ సమయంలోనే రేవంత్ రెడ్డి తన సభను ఏర్పాటు చేసుకోవడంతో ఎవరి రేటింగ్ ఏమిటో తెలిసిందని అన్నారు.

## తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త

హైదరాబాద్: తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు శుభవార్త చెప్పింది. ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలపై నిషేధం ఎత్తివేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో, ప్రభుత్వోద్యోగుల బదిలీలకు లైన్ క్లియర్ అయ్యింది. ఈ క్రమంలో మే ఒకటో తేదీ నుంచి 31 వరకు ఉద్యోగుల బదిలీకి అనుమతి ఇచ్చింది. ఒకేచోట మూడేళ్లు దాటిన వారు బదిలీ కావడానికి అనుమతిని మంజూరు చేసింది. కాగా, రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల సాధారణ బదిలీల ప్రక్రియపై సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. కొంతకాలంగా పెండింగ్‌లో ఉన్న ఈ ఫైల్‌పై సీఎం రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించడంతో బదిలీలపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేస్తూ ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు వెల్లడించింది. ఇక, 2024లో చివరిసారిగా ప్రభుత్వ ఉద్యోగుల బదిలీలు జరిగాయి.

## రేవంత్ రెడ్డి మొదటి నుంచి సీమాంధ్ర నేతల
## చేతుల్లో కీలుబొమ్మ - జీవన్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు

హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రా నాయకులకు తొత్తుగా మారిపోయారని నిన్న బీఆర్ఎస్ పార్టీలో చేరిన జగిత్యాల సీనియర్ నాయకుడు జీవన్ రెడ్డి విమర్శించారు. ఆయన మొదటి నుంచి సీమాంధ్ర నాయకుల చేతిలో కీలుబొమ్మగానే ఉంటున్నారని అన్నారు. 2015లో నాటి టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని అస్థిరపరచాలనే కుట్రతో, వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా చేయాలనే ఉద్దేశంతో ఓటుకు నోటు కేసులో రేవంత్ రెడ్డి దొరికిపోయారని పేర్కొన్నారు. ఆయనకు రాజ్యాంగం పట్ల గౌరవం లేదని విమర్శించారు. ఆయన ఆంధ్రా తొత్తులా మారి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకరిస్తున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి పాలన పోయి కేసీఆర్ పాలన రావాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. మేం పాలన మార్పు కోరుకున్నాం తప్ప, భౌతికంగా రేవంత్ రెడ్డి కీడును తాము కోరుకోలేదని అన్నారు. రేవంత్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి అయ్యారంటే అది కేసీఆర్ పుణ్యమే అన్నారు. కేసీఆర్ ఉద్యమించకుంటే తెలంగాణ వచ్చేదా అని ప్రశ్నించారు. అలాంటి ఉద్యమనాయకుడిని పట్టుకుని ఉరితీస్తానని అంటావా అని ప్రశ్నించారు. జగిత్యాలలో కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ సమయంలోనే రేవంత్ రెడ్డి కావాలని మేడిగడ్డ పర్యటనను పెట్టుకున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియదని, కానీ రేవంత్ రెడ్డి తానే ఎప్పటికీ ముఖ్యమంత్రిగా ఉంటానని చెబుతున్నాడని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం అన్నీ గమనిస్తోందని తెలిపారు. రేవంత్ రెడ్డి ఇప్పటికే బీజేపీలో చేరారని... ఎన్డీఏకు, రేవంత్ రెడ్డికి మధ్య చంద్రబాబు వారధిగా ఉన్నారని అన్నారు. తనను చంద్రబాబు కాపాడుతారని ఆయన భావిస్తున్నారని వ్యాఖ్యానించారు. ఇంత జరుగుతున్నా కాంగ్రెస్ అధిష్ఠానం ఎందుకు మౌనంగా ఉందో అర్థం కావడంలేదని అన్నారు. నాదెండ్ల భాస్కరరావు అంశం గురించి రేవంత్ రెడ్డి తెలియకుండా మాట్లాడుతున్నారని జీవన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆనాడు నాదెండ్ల భాస్కరరావుకు కాంగ్రెస్ పార్టీ మద్దతుగా నిలిచిందని గుర్తు చేశారు. ఆయనకు మద్దతుగా తాను మంత్రి పదవికి రాజీనామా చేశానని వెల్లడించారు. తనను ఎవరూ తొలగించలేదని, తనంతట తానే రాజీనామా చేశానని అన్నారు. తనతో పాటు ఇందిరాగాంధీ, కాంగ్రెస్ సహా అందరూ నాదెండ్లకు మద్దతుగా నిలిచారని వెల్లడించారు. ఈ విషయం రేవంత్ రెడ్డికి తెలియదేమో అని విమర్శించారు.

# 'ఊపిరి ఉన్నంత వరకు..' పహల్గామ్ బాధితుల వ్యథ

మొదటి పేజి తరువాయి



ఆనాటి ఉగ్రదాడికి ఏప్రిల్ 22తో ఏడాది పూర్తవుతున్న తరుణంలో బాధిత కుటుంబాలు కన్నీరుమున్నీరవుతున్నాయి. ఒకపక్క ఆత్మీయులను కోల్పోయిన ఆవేదన, మరోపక్క ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేరక పోవడం వారిని మరింత కుంగదీస్తున్నాయి.

ఆఖరి శ్వాస వరకు వెంటాడే పీడకల

పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన కౌస్తుభ్ గన్‌బోటే భార్య సంగీత మాట్లాడుతూ.. ఆ భయానక ఘటనను తన ఆఖరి శ్వాస వరకు మర్చిపోలేనని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులను చంపడం ద్వారా ఉగ్రవాదులు సాధించేదేమీ లేదని, ప్రభుత్వంతో పోరాటం ఉంటే నేరుగా వారితోనే తేల్చుకోవాలని ఆమె హితవు పలికారు. మరో బాధితురాలు ప్రియదర్శిని ఆచార్య (ప్రశాంత కుమార్ శత్పథి భార్య) తన భర్త లేని లోటును ప్రతీ రోజు తలచుకుంటున్నానని, ఇంటికి పెద్దదిక్కును కోల్పోయి, ప్రస్తుతం తాత్కాలిక ఉద్యోగంతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తున్నానని కన్నీటి పర్యంతమయ్యారు. ఆర్థిక సాయం అందినప్పటికీ, ప్రభుత్వం హామీ ఇచ్చిన ప్రభుత్వ ఉద్యోగం మాత్రం ఇంకా రాలేదని, ఆ మాట నిలబెట్టుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

'ఆపరేషన్ సిందూర్' పేరిట..

ఏప్రిల్ 22, 2025న పహల్గామ్‌లోకి ప్రవేశించిన ఉగ్రవాదులు బాధితుల మతం అడిగి మరీ దారుణ మారణకాండకు ఒడిగట్టారు. ఈ మారణహోమానికి ప్రతీకారంగా భారత సాయుధ బలగాలు మే 7, 2025న 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాక్ గడ్డపైకి చొచ్చుకెళ్లాయి. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని లష్కరే తొయిబా, జైషే మహమ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్‌కు చెందిన తొమ్మిది భారీ ఉగ్రవాద స్థావరాలను భారత సైన్యం ధ్వంసం చేసింది. ఈ ఆపరేషన్‌లో 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. తీవ్ర నష్టం వాటిల్లడంతో దిగివచ్చిన పాక్ ఆర్మీ.. భారత డీజీఎంఓను ఆశ్రయించి మే 10న కాల్పుల విరమణకు ఒప్పందం చేసుకుంది.

భయాలు వీడి.. మళ్లీ పర్యాటకుల రాక

కశ్మీర్ లోయలో ఇప్పుడు అనూహ్య మార్పు కనిపిస్తోంది. పహల్గామ్‌తో పాటు ఇతర ప్రాంతాలకు పర్యాటకుల రాక గణనీయంగా పెరిగింది. ఇది సందర్శకుల్లో తిరిగి చిగురించిన భద్రతా భావానికి అద్దం పడుతోంది. శ్రీనగర్‌ను సందర్శించిన విశాల్ అనే పర్యాటకుడు మాట్లాడుతూ.. గతంలో జరిగిన దురదృష్టకర ఘటనల ఆధారంగా ప్రస్తుత పరిస్థితిని అంచనా వేయలేమని, కశ్మీర్ ఇప్పుడు అత్యంత సురక్షితమైన ప్రాంతమని, ఇక్కడి ప్రజలు ఎంతో స్నేహపూర్వకంగా ఉన్నారని పేర్కొన్నారు.

# రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు

మొదటి పేజి తరువాయి




'కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధిలో భాగంగా అమృత్- 2 పథకంలో భాగంగా 3 చెరువుల పునరుజ్జీవం కోసం 5 కోట్ల 82 లక్షల రూపాయల నిధులను కేంద్రం మంజూరు చేసింది. అందులో భాగంగా 1 కోటి 98 లక్షల రూపాయలతో ఈరోజు రేకుర్తి చెరువు పునరుజ్జీవ పనులకు శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉంది. డ్రైనేజీ నీరు చెరువులోకి రాకుండా చర్యలు తీసుకోవడంతోపాటు రేకుర్తి చెరువును అందంగా తీర్చిదిద్ది కరీంనగర్ ప్రజలు కుటుంబాలతో కలిసి వచ్చి సేద తీరేలా మినీ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతా. దీంతోపాటు కరీంనగర్ గల్లీలోని రోడ్లను నిర్మించాలని నిర్ణయించాం. రాజకీయాలకు అతీతంగా కరీంనగర్ లో గుంతలు పడ్డ అన్ని గల్లీల్లో రోడ్లను నిర్మిస్తాం.

రేవంత్ రాహువు.. కేసీఆర్ కేతువు..

ప్రజల దృష్టిని మళ్లించేందుకు కేసీఆర్, రేవంత్ రెడ్డి ఒకరినొకరు తిట్టుకుంటున్నారు. నువ్వు చావాలని ఒకరు, నేను చావాలని కోరుకుంటావా? అని ఇంకొకరు చావుల గురించి మాట్లాడుకుంటున్నారు. నిజానికి వీళ్లిద్దరూ కలిసి తెలంగాణ ప్రజలను సంపుకొనితింటున్నారు. కాళేశ్వరం విషయంలో లక్ష కోట్ల రూపాయల స్కాం జరిగిందని గత ఎన్నికల్లో పదేపదే చెప్పిన రేవంత్ రెడ్డి.. సీఎం అయ్యాక అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీ అక్రమాలపైనే విచారణ జరపాలని సీబీఐకి లేఖ రాశారు. నిజానికి వాటి విలువ రూ.9 వేల కోట్లు మాత్రమే. డిజైన్ లోపాలవల్లే ఆయా బ్యారేజీలు డ్యామేజీ అయ్యాయని అందరికీ తెలుసు. అయినా లక్ష కోట్ల ధనం వృథాపైనా, అవినీతిపైన సీబీఐ విచారణ జరపాలని ఎందుకు కోరడం లేదు? కేసీఆర్ కుటుంబాన్ని కాపాడటానికే రేవంత్ రెడ్డి చాలా తెలివిగా 9 వేల కోట్లపైనే విచారణ జరపాలని సీబీఐ లేఖ రాస్తున్నారు. మోటార్ల కొనుగోలులోనే పెద్ద అవినీతి చేశారు. కేసీఆర్, రేవంత్ రెడ్డి వ్యవహారంపై కాళేశ్వరం విషయంలో వీళ్లు ఆడుతున్న డ్రామాలపై తెలంగాణ ప్రజలకు త్వరలోనే లేఖ రాస్తాం. జీవన్ రెడ్డి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వంద విధానాలను పాటిస్తోంది. జీవన్ రెడ్డిని పార్టీలో చేర్చుకోవడం ఇష్టం లేక అలిగి ఢిల్లీ పోయారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వాళ్లే బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు కోసం పోయారని అంటున్నారు. అన్నీ అబద్దాలే. బీఆర్ఎస్ తో బీజేపీ పొత్తే ఉండదు. బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకున్న చరిత్ర కాంగ్రెస్ దే. భవిష్యత్తులో జరిగేది కూడా అదే. బీజేపీ ఎన్నడూ బీఆర్ఎస్ తో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు. ఎంపీ, ఎమ్మెల్యే ఎన్నికలొస్తే బీజేపీ గెలుస్తుంది. తన సీటు ఖాళీ అవుతుందనే భయంతోనే రేవంత్ రెడ్డి ఏకంగా రాహుల్ గాంధీ సీటుకు ఎసరు పెట్టారు. తెలంగాణలో బీజేపీ గెలిచే అవకాశాల్లేవని జీవన్ రెడ్డి అన్నంత మాత్రాన నిజం కాబోదు. ఆ మాటకొస్తే నిజామాబాద్ లో ఎవరు గెలిచారు. తెలంగాణలో 8 ఎంపీ సీట్లు బీజేపీ గెలుచుకుంది.

తేజస్వీ సూర్య కామెంట్స్‌పై..

తేజస్వీ సూర్య వ్యాఖ్యలను కాంగ్రెస్, బీఆర్ఎస్ వక్రీకరించాయి. తెలంగాణ ఉద్యమకారులను దేశ భక్తులతో పోల్చారని తేజస్వీ నాతో చెప్పారు. దేశ విభజన సమయంలో కాంగ్రెస్, బ్రిటీషర్ల విధానాల వల్ల లక్షలాది మంది చనిపోయారు. తెలంగాణ విషయంలోనూ కాంగ్రెస్ చేసిన తప్పిదాల వల్ల 1400 మంది బలిదానమయ్యారని తేజస్వీ చెప్పారు. ఈ విషయాన్ని వక్రీకరించి అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. నిజానికి పార్లమెంట్ లో కాంగ్రెస్ ఎంపీలే తెలంగాణ బిల్లును వ్యతిరేకిస్తే.. అడ్డుకుని తెలంగాణ బిల్లును ఆమోదించి సుష్మాస్వరాజ్ ఆధ్వర్యంలో బీజేపీ ఎంపీలే కదా. ఆనాడు సోనియాగాంధీని బలిదేవత అని రేవంత్ రెడ్డే చెప్పారు కదా. అట్లాంటి వ్యక్తి కేబినెట్ లో మంత్రులుగా ఉన్న వాళ్లు బీజేపీని విమర్శించడం హాస్యాస్పదం అంటూ వ్యాఖ్యలు చేశారు.

# ఎన్డీయేతోనే తమిళనాడుకు పూర్వ వైభవం

మొదటి పేజి తరువాయి




దీనివల్ల దక్షిణాదికి ఎలాంటి నష్టం లేదు. ఈ ఫార్ములా కంటే మెరుగైనది మరొకటి ఉంటుందా? అయినా, కేవలం రాజకీయ కారణాలతో ఈ రెండు బిల్లులను అడ్డుకున్నారు. రాహుల్ గాంధీ, స్టాలిన్ దీని ద్వారా ఏం సాధించారు?" అని చంద్రబాబు ప్రశ్నించారు. "సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉన్న నేను దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగేలా ఎందుకు ఆలోచిస్తాను? నేను దక్షిణాది వైపే మాట్లాడుతున్నాను. 2001లో వాజ్‌పేయి హయాంలో జనాభా ప్రాతిపదికన డీలిమిటేషన్ ప్రతిపాదన వస్తే, అది దక్షిణాదికి నష్టమని చెప్పి నేనే ఆపించాను. ఈ విషయాన్ని ఇండియా కూటమి పార్టీలు గుర్తుంచుకోవాలి" అని ఆయన స్పష్టం చేశారు.

తమిళనాడుకు గత వైభవమేదీ?

ఒకప్పుడు దక్షిణ భారతదేశానికే కేంద్రంగా ఉన్న చెన్నై, ఇప్పుడు హైదరాబాద్, బెంగళూరు వంటి నగరాలతో పోటీ పడలేకపోతోందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. "తమిళనాడులో అభివృద్ధి ఆగిపోయింది. శాంతిభద్రతలు క్షీణించాయి. మహిళలపై నేరాలు, కస్టోడియల్ మరణాలు, డ్రగ్స్ వాడకం పెరిగిపోయాయి. గతంలో తమిళనాడుకు గొప్ప చరిత్ర ఉండేది. కానీ ఇప్పుడా పరిస్థితి ఉందా? జరిగిన కొద్దిపాటి అభివృద్ధి కూడా కేంద్ర నిధుల వల్లే. చెన్నై రైల్వే స్టేషన్ ఆధునికీకరణ, చెన్నై-బెంగళూరు-అమరావతి హైస్పీడ్ రైలు కారిడార్ వంటివి కేంద్రం చొరవే. డీఎంకే లాంటి పార్టీల వల్ల రాష్ట్రం వెనుకబడుతోంది" అని విమర్శించారు.

ఇప్పుడు ఏపీని చూడండి

కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ ఎలా అభివృద్ధి పథంలో పయనిస్తోందో చంద్రబాబు వివరించారు. "దేశానికి వచ్చిన పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకి వచ్చాయి. గూగుల్, ఆర్సెలార్ మిట్టల్ వంటి దిగ్గజ కంపెనీలు పెట్టుబడులు పెడుతున్నాయి. డబ్బులు లేకున్నా, ల్యాండ్ పూలింగ్ వంటి వినూత్న పద్ధతిలో రాజధాని నిర్మిస్తున్నాం. ఇదంతా కేంద్రం సహకారంతోనే సాధ్యమైంది. తమిళనాడులోనూ డబుల్ ఇంజన్ సర్కార్ వస్తే బుల్లెట్ స్పీడ్‌తో అభివృద్ధి జరుగుతుంది" అని ఆయన భరోసా ఇచ్చారు.

భాషా రాజకీయాలు వద్దు

ప్రధాని మోదీపై వ్యతిరేకతతో భాషాపరమైన బేధాలు సృష్టించడం సరికాదని చంద్రబాబు హితవు పలికారు. "మాతృభాషను గౌరవించాలి, కానీ ఇతర భాషలపై ద్వేషం వద్దు. హిందీని కేంద్రం జాతీయ భాషగా ప్రకటించలేదు. ప్రధాని మోదీ సైతం మాతృభాషలోనే విద్యాబోధన జరగాలని చెబుతున్నారు. భాష పేరుతో అభివృద్ధిని అడ్డుకోవడం సరికాదు" అని అన్నారు. నదుల అనుసంధానం ద్వారా తమిళనాడు నీటి కష్టాలు తీరతాయని, అది ఎన్డీఏతోనే సాధ్యమని తెలిపారు. తిరువళ్లువార్ నుంచి అబ్దుల్ కలాం వరకు ఎందరో మహనీయులు పుట్టిన ఈ గడ్డపై ప్రజలు పురోగామి ఆలోచనలతో ఎన్డీఏకు మద్దతివ్వాలని కోరారు.

## అంబటి రాంబాబుపై మరో కేసు నమోదు



అమరావతి: వైఎస్సీపీ సీనియర్ నేత అంబటి రాంబాబుకు కష్టాలు ఇప్పట్లో తీరేలా లేవు. సత్తెనపల్లి లక్కీడ్రా, ముఖ్యమంత్రి చంద్రబాబుపై వ్యాఖ్యల కేసుల నుంచి ఇప్పుడిప్పుడే కొంత రిలాక్స్ అవుతున్న ఆయనపై మరో కొత్త కేసు నమోదైంది. కేసు వివరాల్లోకి వెళితే... తన ఇంటిపై జరిగిన దాడికి నిరసనగా, దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన గుంటూరు కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరాహార దీక్షే ఇప్పుడు ఆయనపై మరో కేసు నమోదుకు దారితీసింది. ముందస్తు అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశంలో దీక్ష నిర్వహించడమే కాకుండా, తద్వారా ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించి ప్రజలను ఇబ్బందులకు గురిచేశారనే ఆరోపణలతో నగరంపాలెం పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. ఇప్పటికే సత్తెనపల్లి లక్కీడ్రా ఉదంతం, చంద్రబాబుపై చేసిన అనుచిత వ్యాఖ్యల కేసుల్లో అంబటి రాంబాబు 17 రోజుల పాటు రిమాండ్‌లో ఉండి, బెయిల్‌పై విడుదలయ్యారు. బయటకు వచ్చిన కొన్ని రోజులకే నిరసన దీక్ష పేరిట నిబంధనలు ఉల్లంఘించారంటూ ఆయనపై మళ్లీ కేసు నమోదు కావడం రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కొత్త కేసు నమోదు కావడంపై అంబటి ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

## ఏపీలో ఉద్యోగుల
## స్థానికతపై కొత్త రూల్స్..
## అమల్లోకి రాష్ట్రపతి ఉత్తర్వులు




అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ ఉద్యోగుల స్థానిక కేడర్లు, నియామకాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను అమలులోకి తెచ్చింది. 1975 నాటి పాత విధానాన్ని రద్దు చేస్తూ, "ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయ్‌మెంట్ ఆర్డర్, 2025" పేరుతో జారీ అయిన కొత్త రాష్ట్రపతి ఉత్తర్వులను ప్రభుత్వం అమల్లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు సాధారణ పరిపాలన శాఖ నిన్న ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటైన 26 జిల్లాలకు అనుగుణంగా ఉద్యోగ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించేందుకు ఈ మార్పులు చేసినట్లు ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త ఉత్తర్వుల ప్రకారం, ప్రభుత్వ ఉద్యోగాల డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌లో 95 శాతం పోస్టులను స్థానిక అభ్యర్థులకే రిజర్వ్ చేయనున్నారు. జిల్లా, జోనల్, మల్టీ-జోనల్ కేడర్ పోస్టులకు ఈ నిబంధన వర్తిస్తుంది. "స్థానిక అభ్యర్థి" నిర్వచనాన్ని కూడా ప్రభుత్వం స్పష్టం చేసింది. సంబంధిత అర్హత పరీక్షకు హాజరైన విద్యా సంవత్సరంతో ముగిసేలా, వరుసగా నాలుగు విద్యా సంవత్సరాలు స్థానిక ప్రాంతంలోని విద్యాసంస్థల్లో చదివిన వారిని లోకల్ అభ్యర్థిగా పరిగణిస్తారు. కొత్త విధానం ప్రకారం కేడర్లను మూడు స్థాయిలుగా వర్గీకరించారు. జూనియర్ అసిస్టెంట్, తత్సమాన స్థాయి పోస్టులను జిల్లా కేడర్‌గా, ఆపై సూపరింటెండెంట్, ఫస్ట్-లెవల్ గెజిటెడ్ స్థాయి పోస్టులను జోనల్ కేడర్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి వరకు ఉన్న పోస్టులను మల్టీ-జోనల్ కేడర్‌గా నిర్ధారించారు. ఈ కొత్త నిబంధనలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ సివిల్ పోస్టులను స్థానిక కేడర్లుగా విభజించే ప్రక్రియను 27 నెలల్లోగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ అయ్యాయి. రాజ్యాంగంలోని ఆర్టికల్ 371డి కింద ఈ కొత్త ఉత్తర్వులను అమలు చేస్తున్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని
## కూటమి సర్కార్ నిర్వీర్యం చేస్తోంది



అమరావతి: టీడీపీ కూటమి ప్రభుత్వంపై వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు జీవనాధారమైన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని (ఎంజీఎన్ఆర్ఈజీఏ) ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని ఆయన ఆరోపించారు. దీనివల్ల రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల కొనుగోలు శక్తి తగ్గిపోయి, ఆర్థిక వ్యవస్థ కుంటుపడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజల ఆదాయాన్ని పెంచడంలో ఉపాధి హామీ పథకం అత్యంత కీలకమని జగన్ పేర్కొన్నారు. చారిత్రకంగా ఈ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రస్థానంలో ఉండేదని, కానీ గత రెండేళ్ల టీడీపీ కూటమి పాలనలో రాష్ట్రం వెనుకబడిపోయిందని విమర్శించారు. ఆమోదించిన లేబర్ బడ్జెట్, పథకం కింద పనిచేసిన కుటుంబాల సంఖ్య, మొత్తం వ్యయం వంటి అన్ని కొలమానాల్లోనూ పనితీరు గణనీయంగా తగ్గిపోయిందని ఆయన వివరించారు. ఈ ప్రభావం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై స్పష్టంగా కనిపిస్తోందని జగన్ తెలిపారు. గత రెండేళ్లుగా జీఎస్టీ, అమ్మకం పన్ను వసూళ్లు మందగించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. "టీడీపీ కూటమి ప్రభుత్వం అవినీతి, సంపదపై ఉన్న యావతోనే నిమగ్నమై ఉంది. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టే సమయం వారికి లేదు" అని జగన్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వం తన ప్రాధాన్యతలను మార్చుకొని, ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని ఆయన డిమాండ్ చేశారు.

## నార్వే ప్రతినిధుల మంత్రి శ్రీధర్ బాబు భేటీ



హైదరాబాద్: లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆయా రంగాల్లో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేలా నార్వే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గురువారం ఆ దేశ రాయబారి మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. 'తెలంగాణ - నార్వే' దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలను, ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీలను, పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, అవకాశాలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, ఎలక్ట్రిక్ మొబిలిటీ, ఆఫ్‌షోర్ విండ్, క్లైమేట్ ఇన్నోవేషన్, గ్రీన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థలలో 'నార్వే' గ్లోబల్ లీడర్ గా కొనసాగుతోందని కొనియాడారు. ఏఐ, క్లైమేట్ టెక్, హెల్త్ టెక్, డీప్ టెక్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పబ్లిక్ సర్వీసెస్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఇండస్ట్రియల్ డీ కార్బనైజేషన్, గ్రీన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ హెల్త్, బయోటెక్, మెడికల్ డివైజెస్ తదితర అంశాల్లో కలిసే పని చేసేందుకు గల అవకాశాలపై 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేసుకుని ముందుకెళ్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'తెలంగాణ - నార్వే వర్కింగ్ గ్రూప్'ను ఏర్పాటు చేద్దామని మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించారు. 'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడేలా అడుగు ముందుకేస్తాం. వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం' అని నార్వే రాయబారి మే ఎలిన్ స్టెనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నార్వే ఇన్నోవేషన్ హెడ్ బ్యోర్న్ ఐవర్సన్, ఫస్ట్ సెక్రటరీ సిల్జే క్రిస్టీన్ ఆండర్సన్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సిరి వెసెత్ మెలింగ్ తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాట ఎన్నికల ప్రచారంలో తోగంటి

– ఎన్డీఏ కూటమి విజయం సాధిస్తుందని ధీమా



కోయంబత్తూర్/ఒంగోలు, నేటి శుభోదయ ::: కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించిన విధంగా పశ్చిమబెంగాల్, తమిళనాడు, కేరళ, అస్సాం, పుదుచ్చేరి (కేంద్రపాలిత ప్రాంతం) ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ముఖ్యంగా మన పొరుగు రాష్ట్రమైన తమిళనాడులో బిజెపి మరియు కూటమి పార్టీలు ఎన్నికలలో విజయం సాధించి దక్షిణాదిన బీజేపీ విజయభేరి మోగించడం ఖాయమని తోగంటి శ్రీనివాస చౌదరి తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర మరియు రాష్ట్ర పార్టీ ఆదేశానుసారం తమిళనాడు కోయంబత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో గత 20 రోజులకుపైగా ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. మంగళ వారంతో ఎన్నికల ప్రచారం ముగుస్తున్న సందర్భంగా ఫోన్లో మాట్లాడుతూ కోయంబత్తూరు నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాలలో ఎన్నికల ప్రచారంలో పాల్గొని ఎన్డీఏ అభ్యర్థి తమిళనాడు రాష్ట్ర మాజీ అధ్యక్షుడు మురుగన్ విజయం కోసం పాటుపడ్డామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర మంత్రులు, పార్టీ నాయకులతో ప్రచారం చేయడం జరిగినది తెలిపారు. తమిళనాడులో ఎన్డీఏ కూటమికి విజయ అవకాశాలు మెండుగా ఉన్నాయని, ఎక్కడికి వెళ్లినా బిజెపికి బ్రహ్మరథం పడుతున్నారని, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా రంజక పాలన, కేంద్ర ప్రభుత్వ పథకాలని, ప్రతి ఒక్కరూ రాష్ట్ర ప్రాంతీయ పార్టీలతో విసిగిపోయారని, డీఎంకే, టీవీకే లు తమ డిపాజిట్లు కోల్పోవడం, బీజేపీ కూటమి పార్టీలు విజయం సాధించడం ఖాయమని తోగంటి శ్రీనివాస చౌదరి తెలిపారు.

# సేవ, నాయకత్వానికి నాంది

– జేసీఐ జాతీయ అధ్యక్షులు భరత్ ఆచార్య ఉద్ఘాటన

– వాల్ ఆఫ్ కైండ్నెస్ ప్రారంభించిన భరత్ ఆచార్య




ఒంగోలు, నేటి శుభోదయ ::: జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా జాతీయ అధ్యక్షులైన భరత్ ఎన్ ఆచార్య ఒంగోలును సందర్శించి జేసీఐ సభ్యులతో సమావేశమయ్యారు.ఈ సందర్భంగా ఆయన సభ్యులతో చురుకుగా ముచ్చటించి, సమాజంలో మంచి సేవా కార్యక్రమాలు చేపట్టాలని, మరింత మంది నాయకులను తయారు చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జేసీఐ ఒంగోలు అధ్యక్షుడు శబరినాథ్ కార్యదర్శి వీరబ్రహ్మం, కోశాధికారి జనసేవ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు వంశీకృష్ణ , ఆఖిలతుల్లా భాషా మరియు కె. సుబ్రహ్మణ్యం కలిసి జేసీఐ ఫౌండేషన్‌కు రూ.70,000/- విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా నేషనల్ ప్రెసిడెంట్ వారి సేవా భావాన్ని అభినందించారు.అనంతరం ఆయన "వాల్ ఆఫ్ కైండ్నెస్" ను ప్రారంభించారు. ఈ కార్యక్రమం ద్వారా ఉపయోగంలో లేని వస్తువులను దానం చేసి, అవసరమైన వారు వాటిని సులభంగా పొందే విధంగా ఒక సేవా వేదికను ఏర్పాటు చేశారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ తగ్గించేందుకు అవగాహన కల్పిస్తూ ఆటో డ్రైవర్లకు రెండు వందల స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు.జేసీఐ జాతీయ అధ్యక్షులు భరత్ ఆచార్య పర్యటన జేసీఐ ఒంగోలు సేవా కార్యక్రమాలకు మరింత ఉత్సాహాన్ని కలిగించింది.

# నిరంతర సాధన తోనే ఉత్తమ ఫలితాలు




పులిచెర్ల, ఏప్రిల్ 21,(నేటి శుభోదయ) :నిరంతర విద్యాసాధనతోనే. ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ అన్నారు. చిత్తూరు జిల్లా, పులిచెర్ల మండలం కల్లూరు లో మంగళవారం. ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య ఆధ్వర్యంలో బడి పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా 9వ తరగతి విద్యార్థులకు, పదో తరగతి పాఠాలు కార్యక్రమంలో భాగంగా ప్రేరణ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా విద్యాశాఖ అధికారి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థి దశకు కీలకమైనదని ఇందుకు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలో భాగంగా ప్రేరణ కార్యక్రమం నిర్వహించి. వంద రోజులు రూపొందించారని ఇందువలన విద్యార్థులకు 10వ తరగతి పాఠాలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించే విధంగా అందరూ ముందుండాలని అన్నారు. ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య మాట్లాడుతూ పదో తరగతిలో అందరూ ఫస్ట్ క్లాస్ పాస్ అయ్యే విధంగా విద్యాశాఖ ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేస్తారని ఇందుకు



తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. పదో తరగతిలో విద్యార్థికి ప్రతిరోజు ఎంతో ముఖ్యమైనదని ఇంటి వద్ద తల్లిదండ్రులు తమ బిడ్డల చదువుపై శ్రద్ధ చూపాలన్నారు. అంతకుమునుపు కల్లూరు పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు... ఈ కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ చైర్మన్ అస్రూప్, హెచ్ఎంలు శ్రీవాణి, ఫజరుల్లా, లోకనాథ్ రెడ్డి, సి ఆర్ పి మునీర్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజల గుమ్మం వద్దకే కూటమిపాలన

–గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

–వి. ఓ. ఎ.లకు సెల్ ఫోన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గుడివాడ ఏప్రిల్ 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) "ప్రజల గుమ్మం వద్దకు కూటమి ప్రభుత్వ పాలన చేరాలన్నదే మా లక్ష్యమని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు.ఆ దిశగా గ్రామ స్థాయిలో పనిచేసే బుక్ కీపర్లకు స్మార్ట్ ఫోన్లను ప్రభుత్వం అందించిందన్నారు. గుడివాడ మండల పరిధిలోని విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (బుక్ కీపర్) లకు ప్రభుత్వం సమకూర్చిన స్మార్ట్ ఫోన్లను ప్రజా వేదిక కార్యాలయంలో ఎమ్మెల్యే రాము మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా బుక్ కి ఎమ్మెల్యే రాముకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలకు మంచి చేయడంలో అందరం కలిసి పని చేద్దామని బుక్ కిపర్లతో ఎమ్మెల్యే రాము అన్నారు. అనంతరం ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లు అందుకున్న బుక్ కీపర్ సోదరీమణులందరికీ అభినందనలు చెప్తున్నానన్నారు. మీరు గ్రామ స్థాయిలో ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా పని చేయాలన్నారు. మీ పని మరింత సులభతరం చేయడానికి, డిజిటల్ పాలన అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం అందించిన స్మార్ట్ ఫోన్లను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నేరుగా ఆన్‌లైన్‌లోనే లెక్కలు, రికార్డులు మెయింటైన్ చేయడం వల్ల పారదర్శకత పెరిగి, అవినీతికి తావు ఉండదని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు."ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేస్తున్నామని ,బుక్ కీపర్లకు టెక్నాలజీ అందించడం అందులో భాగమేనన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి బూరగడ్డ శ్రీకాంత్, ఎండిఓ విష్ణుప్రసాద్, గుడివాడ టిడిపి అధ్యక్షుడు పంద్రాజు సాంబయ్య, బిజెపి నాయకుడు ఎర్రపోతు అర్జున్,ఏపీఎం కేవీ వసంతరావు ,సీసీలు జ్యోతి , రత్న మరియం,ఎమ్మెస్ అధ్యక్షులు లక్ష్మి , మండలంలోని బుక్ కీపర్లు పాల్గొన్నారు.

# కోరుకొండ శీలధిలో వేడుకగా 'విక్టరీ కార్నివాల్'కార్యక్రమాలు




కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.); తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ శీలధి గ్లోబల్ స్కూల్లో మంగళవారం విక్టరీ కార్నివాల్ పేరుతో సెలబ్రేషన్స్ ఘనంగా నిర్వహించారు. డైరెక్టర్ లక్ష్మీ పద్మావతి ప్రోగ్రామ్ ను ప్రారంభించారు. డ్యాన్స్ మాస్టర్ రమణ చిన్నారులతో ప్రత్యేక డ్యాన్స్ ప్రోగ్రామ్స్ నిర్వహించారు. స్టూడెంట్స్, అధ్యాపకులు తో కలిపి నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పలు విభాగాల్లో మెరిట్ స్టూడెంట్స్ ను అభినందించారు.

# ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించేందుకు కఠోర శ్రమ, సాధన ముఖ్యం

–పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్



పెడన, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ )ప్రతి విద్యార్థి తమ లక్ష్యాన్ని సాధించేందుకు కఠోర శ్రమ,సాధన ముఖ్యమని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు.మంగళవారం బొడ్డు నాగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మణికంఠ కన్స్ట్రక్షన్ సీఈఓ నారగం వెంకటరత్నం అందించిన నూతన ఫర్నీచర్ ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ చేతుల మీదుగా కాలేజీ సిబ్బంది కి అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల పూర్వ వైభవం సాధించాలని,ఇక్కడ విద్యార్థులు ప్రతిభను అందుకు కారణమైన అధ్యాపక సిబ్బందిని కాగిత కృష్ణ ప్రసాద్ గారు ప్రత్యేకంగా అభినందించారు..బొడ్డు నాగయ్య ప్రభుత్వ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేస్తానని అలాగే కాలేజీ ఆవరణలో పచ్చదనంతో పాటు వాకింగ్ ట్రాక్ ఏర్పాటుకు అవసరమైన నిధులను సమకూరుస్తామని ఆయన హామీ ఇచ్చారు ప్రభుత్వ జూనియర్ కాలేజీలో క్వాలిఫైడ్ సిబ్బంది ఉండటం చేత మెరుగైన బోధనతో పాటు క్రమశిక్షణతో కూడిన జీవితం విద్యార్థులకు అందించబడుతుందన్నారు. కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రభుత్వ కాలేజీలో చదివేందుకు ఆసక్తి చూపేలా విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఇంటర్మీడియట్ పరీక్షల్లో విశేష ప్రతిభ చూపించిన విద్యార్థులకు,అలాగే సిబ్బందికి ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ సన్మానించారు.కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన అనిల్ చంద్ర పునేఠా



విజయవాడ, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) బందరు రోడ్డులో గల రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యాలయంలో మంగళవారం విశ్రాంత ఐఏఎస్ అధికారి అనిల్ చంద్ర పునేఠా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) బాధ్యతలు చేపట్టారని రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లికార్జున ఒక ప్రకటనలో తెలిపారు.రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం అనిల్ చంద్ర పునేఠా రాష్ట్ర ఎన్నికల కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన తేదీ నుంచి ఐదు సంవత్సరాల కాలానికి నియమితులైనట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ కార్యదర్శి డాక్టర్ ఏ. మల్లికార్జున ఆ ప్రకటనలో తెలిపారు.



# అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్లు

–రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత

–బీసీల అభ్యున్నతే సీఎం చంద్రబాబు లక్ష్యం

–చట్ట సభల్లో అన్ని బీసీ కులాలకు ప్రాతినిథ్యం కల్పించాలన్నదే చంద్రన్న ధ్యేయం

–త్వరలో ప్రారంభమయ్యే ఆదరణ 3.0లో విశ్వబ్రాహ్మణులకు ప్రాధాన్యం

–విశ్వబ్రాహ్మణుల కోసం మంగళగిరిలో శిక్షణ కేంద్రం ఏర్పాటు



అనంతపురం, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. చట్ట సభల్లో అన్ని కులాలకు ప్రాతినిథ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో విశ్వబ్రాహ్మణులకు ప్రాధాన్యమిస్తున్నట్లు వెల్లడించారు. అనంతపురం నగరంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ పాలక మండలి సభ్యుల అభినందన కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొని ప్రసంగించారు. బీసీల అభ్యున్నతి కోసమే అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబు వెనుకబడిన వర్గాలకు అన్ని విధాలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. బీసీల రాజకీయ, ఆర్థిక, సామాజిక గుర్తింపు కోసం వెన్నుదన్నుగా నిలుస్తున్నారన్నారు. చట్ట సభల్లో అన్నీ బీసీ కులాలకూ ప్రాతినిథ్యం కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అన్ని జిల్లా కేంద్రాల్లోనూ బీసీ భవన్ లు నిర్మించనున్నట్లు మంత్రి సవిత తెలిపారు. ఇందుకోసం గతంలో రూపొందించిన అంచనాలను సవరిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా విశ్వ బ్రాహ్మణులకు అన్ని విధాలా ప్రోత్సాహించాలని కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. త్వరలో అమలు చేయబోయే ఆదరణ 3.0 పథకంలో విశ్వ బ్రాహ్మణులకు ఆధునిక పరికరాలు అందించే ఆలోచన చేస్తున్నామన్నారు. మారుతున్న కాలంతో పాటు నేటి తరం అభిరుచులకు అనుగుణంగా విశ్వ బ్రాహ్మణులకు శిక్షణ ఇవ్వడానికి మంగళగిరిలో స్కిల్ డవలప్ మెంట్ ఆధ్వర్యంలో శిక్షణా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేశామన్నారు. విశ్వ బ్రాహ్మణుల ఆత్మగౌరవానికి ప్రాధాన్యమిస్తూ, విశ్వకర్మ జయంతిని అధికారికంగా నిర్వహించామన్నారు. గత ఎన్నికల ముందు బీసీలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామన్నారు. అనంతరం రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ పాలక మండలి సభ్యులను ఆ సామాజిక వర్గీయులు మంత్రి చేతుల మీదు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మ, కూటమి నాయకులు, కార్యకర్తలు, విశ్వబ్రాహ్మణ సామాజిక వర్గీయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమంతునికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేక పూజలు



ఏలూరు, నేటి శుభోదయ ::: హనుమాన్ జంక్షన్ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మంగళవారం ఉదయం ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ దర్శించుకున్నారు. ముసునూరు, నూజివీడి మండలాల్లో కార్యకర్తలు, నేతలను కలిసేందుకు వెళుతూ హనుమాన్ జంక్షన్ సెంటర్ లో ఉన్న అభయాంజనేయ స్వామి ఆలయం వద్ద ఆగిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు ఆలయ మర్యాదలతో ఎంపీకి స్వామివారి దర్శనం చేయించి ఆశీర్వచనం, స్వామివారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకోవాలని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి 101 కొబ్బరికాయాలు కొట్టిన శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి

– జనసేన పార్టీ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు, వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించిన శ్రీమతి వెంకటలక్ష్మి..



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ అనారోగ్యం నుండి త్వరగా కోలుకుని, పూర్తి ఆరోగ్యంతో మళ్ళీ ప్రజా సేవలో నిమగ్నం కావాలని కోరుకుంటూ మంగళవారం కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో జనసేన పార్టీ కోరుకొండ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. రాజానగరం నియోజకవర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ సతీమణి, జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కోఆర్డినేటర్ శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై స్వామివారికి 101 కొబ్బరికాయలు, కొట్టి ప్రత్యేక పూజలు వివిధ ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా, పవన్ కళ్యాణ్ ఆరోగ్య ప్రాప్తిని కాంక్షిస్తూ స్వామివారి సన్నిధిలో కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీమతి బత్తుల వెంకటలక్ష్మి మాట్లాడుతూ.. రాష్ట్ర సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న మన ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ త్వరగా కోలుకోవాలని ఆ నరసింహ స్వామిని ప్రార్థించామన్నారు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈ 101 కొబ్బరికాయల మొక్కును చెల్లించడం జరిగిందన్నారు. స్వామివారి ఆశీస్సులతో ఆయన త్వరలోనే ప్రజా క్షేత్రంలోకి వస్తారని నమ్ముతున్నాము అని శ్రీమతి వెంకటలక్ష్మి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కోరుకొండ మండల అధ్యక్షులు అడ్డాల శ్రీనివాస్, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బద్దిరెడ్డి దొర, లక్ష్మీ తులసి, కర్రీ లక్ష్మీ సరోజ, ముక్కా రాంబాబు, తాటికొండ బుజ్జి, కర్రీ గణేష్, తెలగంశెట్టి శివ, పసుపులేటి శివ, కూటమి నాయకులు మాతా సీతారాముడు, కామిశెట్టి దొరబాబు, పరస శ్రీనివాస్, మునగాల వీరరాఘవులు, పచారి నరసింహ మూర్తి, స్థానిక నాయకులు, జనసైనికులు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు, కూటమి నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

# ప్రజలకు త్రాగునీటి సమస్యలు రానివ్వద్దు

–గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

–గ్రామాల్లో త్రాగునీటి సమస్యలపై అధికారులతో ఎమ్మెల్యే రాము సమీక్ష

–పలు సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే రాము.



గుడివాడ ఏప్రిల్ 21( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గ్రామాల్లో త్రాగునీరు, పారిశుద్ధ్య సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. క్రమం తప్పకుండా త్రాగునీటి నాణ్యత పరీక్షలు కచ్చితంగా నిర్వహించాలని ఆయన స్పష్టం చేశారు. గుడివాడ ప్రజా వేదిక కార్యాలయంలో మండల పరిషత్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో త్రాగునీటి సమస్యలపై ఎమ్మెల్యే రాము మంగళవారం సమీక్షించారు. టిడ్కో కాలనీ వద్ద గల ఎన్టీఆర్ లేఅవుట్ లో స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణంపై దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.ప్రధానంగా గ్రామాల్లో ప్రజలకు అందించే త్రాగునీటి నాణ్యత పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, క్రమం తప్పకుండా ఏంటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలన్నారు.అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ గ్రామాల్లో నీటి సరఫరాకు సమస్యలు పరిష్కరించాలని చెప్పారు. ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడానికి ఎంతో కష్టపడి సమకూర్చిన వనరులను వినియోగించుకోకపోవడం ఏంటని అధికారులను ప్రశ్నించారు.స్థానికంగా సమస్యలు పరిష్కారం కాకుంటే, ఉన్నత స్థాయికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని అధికారులతో ఎమ్మెల్యే రాము అన్నారు.నియోజకవర్గంలో పలు గ్రామాల్లో ఆర్డబ్ల్యూఎస్ వర్కులు మందకోడిగా జరుగుతుండడాన్నీ గుర్తించిన ఎమ్మెల్యే రాము సకాలంలో పనులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.పలు గ్రామాల్లో హెడ్ వాటర్ వర్క్స్, పంపు హౌస్ ల వద్ద విద్యుత్ సమస్యలు ఉన్నాయని అధికారులు తెలపడంతో విద్యుత్ శాఖ అధికారులకు ఫోన్ చేసిన ఎమ్మెల్యే రాము యుద్ధ ప్రాతిపదికన సమస్యల పరిష్కరించాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యల పరిష్కారం పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ గ్రామాల్లో క్రమం తప్పకుండా నీటి నాణ్యత పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకున్నామని, ప్రతి గ్రామంలో 15 రోజులకు ఒక్కసారైనా క్లోరోస్కోప్‌తో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ప్రజలకు సురక్షిత నీటి సరఫరా పై నిరంతరం పర్యవేక్షణ ఉండేలా పనిచేస్తున్నామన్నారు.గ్రామాల్లో పారిశుద్ధ్య మెరుగుకు సానిటేషన్ కాంపాక్ట్ లు ఏర్పాటు చేశామన్నారు.త్రాగునీటి సరఫరా,పారిశుద్ధ్య మెరుగుకు అధికారులు బాధ్యతతో చెయ్యాలనీ ఎమ్మెల్యే రాము స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎండివోలు విష్ణు ప్రసాద్, మల్లీశ్వరి, ఇమ్రాన్,ఆర్. డబ్ల్యూ. ఎస్ డి ఇ సత్యనారాయణ, ఏ ఇ లు రూపేష్, కిస్మత్ రాణి, తదితరులు పాల్గొన్నారు.

# విద్యతో పాటు క్రీడలు సాంస్కృతి కార్యక్రమాలు విద్యార్థులను చైతన్య పరచాలి




గార్లదిన్నె , నేటి శుభోదయ ::: విద్యతో పాటు క్రీడలు సంస్కృత కార్యక్రమాలు విద్యార్థులు ను చైతన్య పరచాలని ఎంఈఓ లు తారక చంద్రనాయక్ వెంకటరమణ నాయక్ పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాల నందు మంగళవారం క్రీడలు సాంస్కృత కార్యక్రమాలు నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ నాగ సత్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఈఓ 1 తారక చంద్రనాయక్ వెంకటరమణ నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ లు.. మాట్లాడుతూ ఆటలు సంస్కృతి కార్యక్రమాలు పిల్లలు మానేసిక వికాసానికి తోడ్పడతాయన్నారు. ఇందుకోసమే ప్రభుత్వమే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం కస్తూర్బా ప్రిన్సిపాల్ నాగసత్య మాట్లాడుతూ.. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ముఖ్యమే అన్నారు. ఆరోగ్యవంతమైన జీవితం, మనిషి ఎప్పుడూ హుషారుగా ఉండే శక్తి కేవలం సాంస్కృతిక, క్రీడ లతో సాధ్యమవుతుందని తెలిపారు. రోజూ క్రీడలకు కొంత సమయాన్ని మా పాఠశాలలో కేటాయిస్తామని ఆమె తెలియజేశారు. అలాగే ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పిటి నందిని ఉపాధ్యాయ సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ స్థాయి ఫార్మసీ రంగ అసోసియేషన్ ప్రముఖులు, డా. టీ.వి. నారాయణకు ఆంధ్రా యూనివర్సిటీ విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారం

**– డాక్టర్ టీ.వీ నారాయణ కు ఫార్మసీ రంగ ప్రముఖుల అభినందనల వెల్లువ..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె.);ఆంధ్రా యూనివర్సిటీ నూరు సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా అంతర్జాతీయ స్థాయి ఫార్మసీ రంగ అసోసియేషన్ ప్రముఖులు, వికాస్ ఫార్మసీ కాలేజీ డైరెక్టర్, డా.టీ వీ నారాయణ ను విశిష్ట పూర్వ విద్యార్థి పురస్కారం తో సత్కరించారు. ఆంధ్రా యూనివర్సిటీ లో బి. ఫార్మ్ 79-83, ఎం ఫార్మ్ 85-87లలో విద్యను అభ్యసించారు. వీరు 35 సంవత్సరాలుగా ఫార్మసీ విద్య కు వృత్తి కి అనితర సేవలందించారు.ఎయిర్ పోర్టు వద్ద వికాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విజయ వంతంగా ఉన్నత విలువలతో నడుపుతున్నారు. ఈ నూరేళ్ళ ఉత్సవాలలో డా.జి.సుమలతను దీర్ఘకాల ప్రిన్సిపల్ అవార్డ్, కళాశాల అసోసియేట్ ప్రొఫెసర్ బి. రమ్య ను విశిష్ట ఉపాధ్యాయునిగా, కళాశాల పూర్వ విద్యార్థి కె. డానీ ని ఉత్తమ పూర్వ విద్యార్థి పురస్కారాలతో సత్కరించారు.వీరిని కళాశాల చైర్మన్ శ్రీ తన్నీరు చిన సుబ్బారావు, సెక్రటరీ డా.టీ.భర భరత్ వికాస్, వైస్ ప్రిన్సిపల్ డా. ఎస్.మురళీధర్, వైస్ ప్రిన్సిపల్ పి.వాసుబాబు, అధ్యాపకులు అభినందించారు.

## ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తోట చుట్టూ ఉన్న గట్లను పర్యవేక్షిస్తూ ఉండాలి

**: డాక్టర్ ఆర్ఎస్ఎస్**



అనంతపురం, నేటి శుభోదయ ::: ఈ వేసవికాలంలో రైతులు, జీవాలు మేపుకునేవారు తోట చుట్టూ ఉండే గట్ల కు నిప్పు పెడుతూ ఉంటారు. ఈ నిప్పు ప్రమాదవశాత్తు తోటలోని ప్రధాన పండ్ల మొక్కలకు అంటుకొని కాలిపోతూ ఉంటాయి. తోటలు సాగు చేస్తున్న రైతు సోదరులు ఈ ఎండాకాలంలో అగ్ని ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని తోట చుట్టూ ఉన్న గట్లను పర్యవేక్షిస్తూ ఉండాలి అన్ని డాక్టర్ ఆర్ఎస్ఎస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదవశాత్తు పండ్ల తోటలలో అగ్ని ప్రమాదం జరిగినప్పుడు తీసుకోవాల్సిన



జాగ్రత్తలు. మొదటిది: మొక్క ప్రధానకాండాన్ని కొద్దిగా గోకినపుడు అక్కడ ఇంకా ఆకుపచ్చ వర్ణంలో ఉంటే మొక్క తప్పకుండా కోలు కుంటుంది. అని నిర్ధారించుకోవాలి రెండవది: మొక్క గుబురులోని కొమ్మలను తుంచినప్పుడు పాట అని శబ్దం వస్తే అటువంటి కొమ్మలను పూర్తిగా తీసివేయాలి. మూడవది : మొక్క గుబురులో కాయ ఉంటే పూర్తిగా తీసివేయాలి. అనగా ఒత్తిడి తగ్గించాలి. నాలుగవది : మొక్కపాదులో పూర్తిగా కాలిన మట్టిని తీసివేసి,మొక్కలకు పాదులు చేసి నీరు సంతృప్తిగా ఇవ్వాలి. ఐదవది : మొక్కలు డీహైడ్రేషన్కు గురి అయి ఉంటాయి కాబట్టి మొక్కలపైన ఉత్తనీరు పిచికారి చేపించాలి. ఆరవది : మొక్క ప్రధానకాండానికి బోర్డు మిశ్రమం పట్టించాలి. ఏడవది: మొక్కపాదులో తక్షణ శక్తి కొరకు అమినోయాసిడ్స్, కార్బోహైడ్రేట్స్, హ్యూమిక్, సీవీడు ద్రావణము వంటి పోషకాలు అందించాలి. ఎనిమిదవది : కొత్తయి గురు వచ్చే క్రమంలో అమినోయాసిడ్స్ , హార్టికల్చర్ ఆయిల్స్ కలిపి పిచికారి చేపించాలి. గమనిక : వేసవికాలం రాకముందే తోట చుట్టూ ఉన్న గట్లు శుభ్రం చేసుకుని ఎండిన ఆకులు కొమ్మలు మొక్కల వ్యర్థాలు లేకుండా చూడాలి అన్ని డాక్టర్ ఆర్ఎస్ఎస్ తెలిపారు.



## నిర్వాసితులకు రేషన్ బియ్యం పునరావాస కాలనీల్లోనే ఇవ్వాలి

**ఐటీడీఏ పి వో కు విన్నవించిన ఆదివాసి గిరిజన సంఘం నాయకులు**



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:పోలవరం ప్రాజెక్టు లో ముంపుకు గురయ్యే నిర్వాసిత ప్రజలు వారికి నిర్మించిన పునరావాస కాలనీలలో కొన్ని కుటుంబాలు తరలివెళ్లి నివసిస్తున్నాయని, వారికి ఆ కాలనీలలోనే ఈకేవైసీ చేయించి రేషన్ బియ్యం ఇప్పించాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు మంగళవారం నాడు చింతూరు ఐటిడిఏ "ఐటీడీఏ పిఓ" ను కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వి ఆర్ పురం మండలం శ్రీరామగిరి గ్రామపంచాయతీలోని కల్తునూరు గ్రామ నిర్వాసితులకు ఎటపాక మండలం కన్నాయిగూడెం లో పునరావాస కాలనీ ఏర్పాటు చేయడం జరిగిందని, ఇంకా రోడ్లు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉన్నదని వరదల్లో ఇబ్బందులు పడలేక సుమారు 50 కుటుంబాల నిర్వాసితులు కన్నాయిగూడెం పునరావాస కాలనీకి వెళ్లి సంవత్సరం నుంచి నివసిస్తున్నారని వారు తెలిపారు. వారు రేషన్ బియ్యం తీసుకోవాలంటే నెలలో ఒకసారి ఈ కేవైసీ కోసం మరోసారి రేషన్ బియ్యం కోసం వచ్చి వెళ్లడానికి సుమారు 170 కిలోమీటర్లు ప్రయాణం చేయాల్సిన పరిస్థితి ఉన్నదని, వారు బియ్యం తీసుకోవడానికి ఒక్కొక్కరు 300 రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తుందని పిఓ కు తెలిపారు. ఈ సమస్య లేకుండా పునరావాస కాలనీలలోనే ఈ కేవైసీ చేయించి రేషన్ బియ్యం ఇప్పించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు "ఐటీడీఏ పి.ఓ" ను కోరారు. స్పందించిన "పి.ఓ" తక్షణమే ప్రత్యేక అధికారులను పునరావాస కాలనీలో నియమించి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని వారు తెలిపారు. కలిసిన వారిలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు సీసం సురేష్ నాయకులు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

## గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**-పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా**



పెదపారుపూడి, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) గ్రామదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ ఆరోగ్యంతో,, సుఖశాంతులతో, పాడిపంటలతో వర్ధిల్లాలని పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమారరాజా ఆకాంక్షించారు. మంగళవారం మండల పరిధిలోని యలమర్రు గ్రామంలోని శ్రీ బాలత్రిపుర సుందరి సామెత శ్రీ రామేశ్వరస్వామి ఆలయంలో దేవతామూర్తుల ప్రతిష్టాపన మహోత్సవంకుంభాభిషేకం లో పాల్గొని మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధి, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో ఐకమత్యాన్ని, శాంతిని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. యలమర్రు గ్రామంతో పాటు సమీప ప్రాంతాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగి భక్తి వాతావరణాన్ని పెంపొందించిందన్నారు. గ్రామం లో ఆధ్యాత్మిక వాతావరణం గ్రామ దేవస్థాన నిర్వహణ కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ మాట్లాడుతూ దేవాలయ పునర్నిర్మాణ పనులను దాదాపు రూ. 50 లక్షల వ్యయంతో విజయవంతంగా పూర్తి చేసినట్లు తెలిపారు. ఈ పునర్నిర్మాణానికి ప్రభుత్వం నుంచి సుమారు రూ. 13 లక్షల ఆర్థిక సహాయం అందిందని, అలాగే గ్రామ ప్రజలు, దాతల సహకారంతో ఈ కార్యక్రమం సాధ్యమైందని పేర్కొన్నారు. ఆలయ అభివృద్ధి పనులు సమగ్రంగా చేపట్టినట్లు, గర్భగుడి పునర్నిర్మాణం, ప్రాకార నిర్మాణం, అలంకరణలు, భక్తులకు సౌకర్యాల కల్పన వంటి అంశాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం, కుంభాభిషేక కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయని, ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగి భక్తుల్లో భక్తి పారవశ్యాన్ని నింపిందన్నారు.భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, ప్రసాదం, పార్కింగ్, భద్రత వంటి అన్ని ఏర్పాట్లు సమగ్రంగా చేపట్టినట్లు, భవిష్యత్తులో కూడా ఆలయ అభివృద్ధి కోసం మరిన్ని కార్యక్రమాలు చేపడతామని చైర్మన్ తెలిపారు. విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# "నిస్వార్థసేవే జనసేన లక్ష్యం: ఎమ్మెల్యే బొలిశెట్టి"




తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 (అవినాష్ మారంపూడి ,-,నేటి శుభోదయ)::: ఎలాంటి పదవులు, ప్రయోజనాలు ఆశించకుండా నిస్వార్థంగా ప్రజాసేవ చేయడమే జనసైనికుల లక్ష్యమని శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ లో మంగళవారం బొలిశెట్టి శ్రీనివాస్ సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవిలో ప్రజల దహార్తిని తీర్చేందుకు మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన సేవా సమితి సభ్యులను ఆయన అభినందించారు. ఈ వేసవిలో ఎండలు తీవ్రంగా ఉండే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు తెలియజేశారని అందుకు అనుగుణంగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు ముఖ్యమైన ప్రాంతాల్లో పురపాలక సంఘం ఆధ్వర్యంలో చలివేంద్రాలు ఏర్పాటు చేస్తారని తెలిపారు . తాడేపల్లిగూడెం నియోజకవర్గం లో జనసేన, టిడిపి, బిజెపి పార్టీలు కలిసిమెలసి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాయని, ఆదర్శవంతంగా ముందుకు వెళ్తామని తెలియజేశారు. బస్టాండ్ కోడలిలో చత్రపతి శివాజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మతో ప్రారంభోత్సవం చేస్తామని తెలిపారు ఈ రహదారికి శివాజీ మార్గ అనే నమ్మకం చేస్తామని తెలియజేశారు తాను ఏ పని అభివృద్ధి విషయంలో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన పురపాలక కమిషనర్ ఏసుబాబు తక్షణమే స్పందించి, సహకరిస్తున్నారని అన్నారు. రాజకీయంగా తాము ఎంత కృషిచేసినా అధికారుల సహకారం ఉంటేనే ముందుకెళ్లగలమని, ఆ విషయంలో పురపాలక, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు బాగా పనిచేస్తున్నారు అన్నారు. నేటి తరానికి దేశభక్తి గురించి అవగాహన కల్పించాలని అన్నారు. కేవలం మార్కులు, ఉద్యోగం, ధన సంపాదనల కే పరిమితం కాకుండా, దేశభక్తి, త్యాగమూర్తుల గురించి తెలియజేయాలన్నారు దేశాన్ని ఏకతాటిపై నడిపించి చత్రపతిగా కీర్తి పొందిన శివాజీ తదితర మహనీయుల దేశభక్తిని,సేవానిరతిని నేటితరం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో,మతి బాబ్జి, లింగం శ్రీనివాస్, మద్దాల నరసింహ, ఒప్పోపుల త్రినాధ్, రావూరి రమేష్, కేశవభట్ల విజయ్, పిడుగు రామ్మోహన్రావు బ్రదర్స్, వీరు, రౌతు సోమరాజు, పాలూరి వెంకటేశ్వరరావు, రామిశెట్టి సురేష్, మొద్దాల చిన్ని, అనిల్, సిద్ధ వీరన్న, దాగరపు శ్రీను, నల్లగంచి రాంబాబు, రామ లక్ష్మణ్, వాడపల్లి సుబ్బరాజు మద్దిపాటి ధర్మేంద్ర, మద్దిపాటి రవితేజ, ఎరుబండి సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు

## చంద్రబాబు విజన్ ను విశ్వవ్యాప్తం చేయవలసిన బాద్యత రచయుతలదే

**-రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు**

**-"అజేయుడు" పుస్తకాన్ని ఆవిష్కరించిన పార్ధసారధి**



విజయవాడ, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కొనసాగుతున్న ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో భాగస్వాములు కావడం మనందరి అదృష్టమని రాష్ట్ర గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి కొలుసు పార్ధసారధి అన్నారు. మంగళవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో చంద్రబాబు నాయుడు జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సీనియర్ జర్నలిస్ట్ టి. డి. ప్రసాద్ "అజేయుడు " పేరిట రచించిన పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ 76 ఏళ్ల వయస్సులోనూ రాష్ట్ర అభివృద్ధి కోసమే తపిస్తున్న చంద్రబాబుపై ఎంత సాహిత్యం వచ్చినా, ఎన్ని పుస్తకాలు రాసినా తక్కువే అన్నారు. చంద్రబాబు విజన్ ప్రపంచానికే ఆదర్శమని దానిని విశ్వవ్యాప్తం చెయ్యవలసిన బాధ్యత పాత్రికేయులు, రచయితలపై ఉందన్నారు. వెటరన్ జర్నలిస్టుగా ప్రసాద్ ముఖ్యమంత్రి పై మంచి రచనలు చేయడం ముదావహమన్నారు. సహ రచయితగా వ్యవహరించిన సీనియర్ ఫ్రీలన్స్ జర్నలిస్ట్ డాక్టర్ బొప్పన రవి కుమార్ ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర మానవ వనరులు, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వ పటిమపై మంచి వ్యాసాలను రచించి ఈ పుస్తకం లో ప్రచురింప చేశారని మంత్రి కితాబు ఇచ్చారు. కార్యక్రమంలో కనదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మాజీ సభ్యుడు సతీష్, కృష్ణ జిల్లా పరిషత్ సీఈఓ డాక్టర్ జే అరుణ, సీనియర్ తెలుగు దేశం నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.


## పేగ సెక్టార్ లో ఘనంగా పోషణ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమం



చింతూరు డివిజన్ నేటి శుభోదయ:చింతూరు మండలం పేగ లో పోషణ పక్వాడ పక్షోత్సవ కార్యక్రమంలో అంగన్వాడీ పేగ సెక్టార్ సూపర్వైజర్ సత్యవతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమాంలో మండల సీ డీ పీ వో జయలక్ష్మి పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ముఖ్య ఉద్దేశాలు థీమ్ మొదటి 1000 రోజులు (గర్భం నుండి 2 సంవత్సరాలు) సమూహ సమావేశం"సుపోషిత జనని స్వస్థ శిశువు" కార్యక్రమం గర్భిణీ మహిళలు, తల్లులు పాల్గొనాలి. తల్లి & శిశు పోషణపై అవగాహన కల్పించాలి."సూపర్ డాడ్" పోటీ.తండ్రులు పాల్గొనేలా చేయాలి.పిల్లలకు సరైన ఆహారం (పాయసం / ఖిచిడీ) తయారు చేయాలి.స్థానిక పదార్థాలు ఉపయోగించాలి.పురుషుల భాగస్వామ్యం భర్తలకు అవగాహన కల్పించాలి.తల్లి పాల ప్రాముఖ్యత ఏఎన్ సి /పి ఎన్ సి చెకప్లకు తీసుకెళ్లడం. జంక్ ఫుడ్ రహిత గ్రామం నుక్కడ్ నాటకం గ్రామంలో చిన్న నాటకం నిర్వహించాలి. ప్యాకెట్ ఫుడ్ నష్టాలు చూపించాలి సంప్రదాయ ఆహార ప్రయోజనాలు చెప్పాలి."స్నాక్ మార్చుకుందాం" ప్రదర్శన కుటుంబాలు తమ ఇంటి ఆహారం తీసుకురావాలి. జంక్ ఫుడ్ బదులు ఆరోగ్యకరమైన ఆహారం చూపించాలి ఉదాహరణ: బిస్కెట్ బదులు లడ్డూ కిరాణా షాపింగ్ అవగాహన.పురుషులకు శిక్షణ ఇవ్వాలి ఫుడ్ లేబుల్ చదవడం ఎంపిక చేయడం 36 సంవత్సరాల పిల్లల అభివృద్ధి ఆటల ద్వారా నేర్పడం "ఖేల్ సే సీఖ్" కార్యక్రమం ఆటల ద్వారా నేర్పించాలి. పిల్లలతో సరదాగా కార్యక్రమాలు టాయ టోన్ , టాయ్ తయారీ పోటీ తల్లిదండ్రులు & పిల్లలు కలిసి పాత వస్తువులతో ఆట వస్తువులు తయారు "నాన్నతో కథ" కార్యక్రమం తండ్రులు కథలు చెప్పాలి పిల్లలలో చదువు అలవాటు పెంచాలి ఇతర ముఖ్యమైన కార్యక్రమాలు. చిత్రలేఖన పోటీ 2535 మంది పాల్గొనేలా పోషణ & మెదడు అభివృద్ధి పై డ్రాయింగ్ సోషల్ మీడియా ప్రచారం ఫోటోలు తీసి షేర్ చేయాలి హాష్ట్యాగ్లతో పోస్టులు పెట్టాలి ఫోటో డాక్యుమెంటేషన్ అన్ని కార్యక్రమాల ఫోటోలు తీయాలి మంచి క్వాలిటీతో అప్లోడ్ చేయాలి ఈ కార్యక్రమం 9.4.2026 నుండి 23.04.2026 వరకు జరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమం లో అంగన్వాడీ టీచర్స్, గర్భిణీ స్త్రీలు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## "మజ్జిగ చలివేంద్రాన్ని ప్రారంభించిన మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు"

**తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 (అవినాష్**




మారంపూడి నేటి- శుభోదయ): తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయం వద్ద, 10వ వార్డులో వేసవి తీవ్రత దృష్ట్యా ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ శ్రీ ఎం. యేసుబాబు గారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.10వ వార్డు కమిటీ సభ్యులు మరియు దలాయి తిరుమలరావు మిత్రుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని కమిషనర్ గారు ప్రారంభించి, స్వయంగా పలువురికి మజ్జిగ అందించారు. దాట్ల జగన్నాథ రాజు గారు ఈరోజు మజ్జిగను ప్రజలందరికీ దాత గా అందించినందుకు అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ యేసుబాబు గారు మాట్లాడుతూ, ఎండల తీవ్రత పెరిగిన నేపథ్యంలో ప్రజల దాహార్తి తీర్చేందుకు ఇలాంటి చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి చలివేంద్రం ఏర్పాటు చేసిన 10వ వార్డు కమిటీ సభ్యులను, నిర్వాహకులను ఆయన అభినందించారు. పట్టణంలోని దాతలు, స్వచ్ఛంద సంస్థలు మరిన్ని చోట్ల చలివేంద్రాలు, మంచినీటి కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 10వ వార్డు కమిటీ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఇంద్రకీలాద్రిపై ఘనంగా శంకరాచార్య జయంతి ఉత్సవాలు



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో మంగళవారం వైశాఖ శుద్ధ పంచమిని పురస్కరించుకుని జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8:30 గంటలకు కొండపైనున్న క్షేత్రపాలక ఆంజనేయ స్వామి వారి ఆలయ ప్రాంగణానికి ఎదురుగా ఉన్న పల్లకీ సేవ ప్రాంతంలో శంకరాచార్య స్వామి వారి విగ్రహానికి శాస్త్రోక్తంగా అభిషేకం నిర్వహించారు. ఆలయ వైదిక కమిటీ సభ్యులు, అర్చక స్వాముల పర్యవేక్షణలో వేద మంత్రోచ్ఛారణల మధ్య ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది. అనంతరం ఉత్సవ ఏఈఓ సుధా రాణి భక్తులకు స్వామి వారి ప్రసాదాలను పంపిణీ చేశారు.శంకరాచార్య జయంతి ఉత్సవాల్లో భాగంగా సాయంత్రం 5:00 గంటలకు ఇంద్రకీలాద్రిపై స్వామి వారి 'నగరోత్సవం' (శోభాయాత్ర) అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఊరేగింపులో భక్తులు, పీఠాధిపతులు, వేద పండితులు, భక్తులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆరోగ్యం మెరుగుపడాలని కోరుకుంటూ ఇంద్రకీలాద్రిపై జనసేన నాయకులు 'మోకాళ్ల మొక్కు'



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు గౌరవనీయులు పవన్ కళ్యాణ్ సంపూర్ణ ఆరోగ్యంతో త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ విజయవాడ ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారికి జనసేన నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.కృష్ణా-పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ శ్రీమతి రావి సౌజన్య ఆధ్వర్యంలో జనసేన నాయకులు, వీర మహిళలు కొండ దిగువ భాగం నుండి పైవరకు మోకాళ్లపై నడుస్తూ మెట్ల పూజ చేసుకుంటూ అమ్మవారి సన్నిధికి చేరుకున్నారు. తమ అభిమాన నాయకుడు పవన్ కళ్యాణ్ అస్వస్థత నుండి త్వరగా బయటపడి, ప్రజా సేవలో మరింత ఉత్సాహంగా పాల్గొనాలనే సంకల్పంతో ఈ కఠినమైన మొక్కును వారు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా కొండపైకి చేరుకున్న జనసేన నాయకులను, వీర మహిళలను శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ సాదరంగా ఆహ్వానించారు. వారికి అమ్మవారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మాట్లాడుతూ "రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న పవన్ కళ్యాణ్ దుర్గమ్మ తల్లి ఆశీస్సులతో త్వరగా కోలుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఆయన మళ్ళీ పూర్తి ఆరోగ్యంతో తన విధుల్లో పాల్గొని, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని ఆ అమ్మవారిని ప్రార్థిస్తున్నాను" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ముఖ్య నాయకులు, అధిక సంఖ్యలో వీర మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఆదిశంకరాచార్యుల జయంతి అలరించిన గుంటుపల్లి మోహనకృష్ణ ఆధ్యాత్మిక ప్రవచనం




విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- జగద్గురు ఆదిశంకరాచార్యుల జయంతిని పురస్కరించుకుని ఇంద్రకీలాద్రిపై ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సందర్భంగా మంగళవారం సాయంత్రం దేవస్థాన కళా వేదికపై ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కృష్ణా జిల్లా పోరంకికి చెందిన ఆధ్యాత్మిక ప్రవచనకర్త గుంటుపల్లి మోహనకృష్ణ "ఆదిశంకరుల వైభవం" అనే అంశంపై భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేశారు.ఆదిశంకరాచార్యులు కేవలం 32 ఏళ్ళ స్వల్ప కాలంలోనే సనాతన ధర్మాన్ని ఏ విధంగా ఉద్ధరించారో, వారు రచించిన స్తోత్రాలు, భాష్యాల ప్రాముఖ్యతను మోహనకృష్ణ వివరించారు. భారతీయ తత్వశాస్త్రంలో శంకరులు ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతం యొక్క గొప్పతనాన్ని, నేటి సమాజానికి దాని ఆవశ్యకతను సులభ శైలిలో భక్తులకు వివరించారు.హైందవ ధర్మ పరిరక్షణకు దేశం నలుమూలల నాలుగు పీఠాలను స్థాపించి, సాంస్కృతిక సమైక్యతకు వారు చేసిన కృషిని కొనియాడారు. ప్రవచనకర్తను ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ (గాంధీ ), బోర్డు సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు సత్కరించారు.ఈ ఆధ్యాత్మిక ప్రవచనాన్ని వినడానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఆదిశంకరుల వారు అమ్మవారిపై రచించిన సౌందర్య లహరి, కనకధారా స్తోత్రాల విశిష్టతను వివరిస్తున్న సమయంలో కళావేదిక ఆధ్యాత్మిక చైతన్యంతో నిండిపోయింది."ఆదిశంకరాచార్యులు చూపిన ధర్మ మార్గం మానవాళికి దిక్సూచి. వారి బోధనలను స్మరించుకోవడం మనందరి బాధ్యత." అని చైర్మన్ శ్రీ బొర్రా రాధాకృష్ణ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రవచనాన్ని ఆస్వాదించారు.

## శంకరాచార్య జయంతి వేడుకల్లో వైభవంగా సాగిన 'నగరోత్సవం'



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గమ్మ సన్నిధిలో జగద్గురు ఆదిశంకరాచార్యుల వారి జయంతి ఉత్సవాలు మంగళవారం అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం జరిగిన అభిషేక కార్యక్రమాల అనంతరం, సాయంత్రం వేళ నిర్వహించిన 'నగరోత్సవం' (శోభాయాత్ర) భక్తుల కోలాహలం మధ్య కన్నుల పండువగా సాగింది.ఈ ఊరేగింపు కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు (ఛైర్మన్) బొర్రా రాధాకృష్ణ (గాంధీ) పాలకమండలి సభ్యులు, ఆలయ ఏఈఓ బి.వి. రెడ్డి పాల్గొన్నారు. వారు స్వామి వారి పల్లకీని అనుసరిస్తూ భక్తులకు మార్గనిర్దేశం చేశారు. ఈ నగరోత్సవంలో చిన్నారులు ఆదిశంకరాచార్యుల వారి వేషధారణలో (గెటప్) కనిపించడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. వారి రూపం భక్తులను మంత్రముగ్ధులను చేస్తూ, జగద్గురువుల




బాల్య స్మృతులను గుర్తుకు తెచ్చింది. ఊరేగింపు పొడవునా భక్తులు నిర్వహించిన కోలాటాలు, సంప్రదాయ నృత్య ప్రదర్శనలు ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపాయి. డప్పు వాయిద్యాలు, భజన కీర్తనలతో ఇంద్రకీలాద్రి పురవీధులు మారుమోగాయి. వేద పండితులు మంత్రోచ్ఛారణలు చేస్తూ సాగుతుండగా, వేలాది మంది భక్తులు ఈ శోభాయాత్రలో పాల్గొని ఆదిశంకరాచార్యుల వారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ, అద్వైత సిద్ధాంత కర్త అయిన శంకరాచార్యుల వారి జయంతిని ఇంద్రకీలాద్రిపై నిర్వహించడం మనందరి భాగ్యమని, ఈ వేడుకల ద్వారా సనాతన ధర్మ ప్రచారం మరింతగా జరుగుతుందని ఆకాంక్షించారు.

## 3లక్షల ఎల్.ఓ.సిని అందజేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు ఆపద్బాంధవునిగా నిలుస్తున్నారు. తక్షణమే సీఎంఆర్ఎఫ్ నుంచి ఆర్థిక సాయం చేస్తున్నారు. పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా పేదలకు వెన్నంటి ఉంటున్నారు.మండల కేంద్రమైన జి.కొండూరు గ్రామానికి చెందిన దొండపాటి కాంతారావు ఇటీవల బ్రెయిన్ స్ట్రోక్ కు గురై తీవ్ర అస్వస్థత పాలయ్యాడు. వీరిది పూర్తిగా నిరుపేద కుటుంబం. రెక్కాడితే గాని డొక్కాడదు. విజయవాడలోని భాను హాస్పిటల్స్ అనే ప్రైవేట్ వైద్యశాలకు అతన్ని కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తరలించారు. మెదడుకు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆయనకు వైద్యం చేయాలంటే లక్షలతో కూడుకున్న వ్యవహారం. దొండపాటి కాంతారావు కుటుంబ సభ్యులు స్థానిక కూటమి నేతలతో కలిసి మైలవరం ఎమ్మెల్యే వెంకట కృష్ణప్రసాదు కార్యాలయంలో దీనికి సంబంధించిన దస్త్రాన్ని సమర్పించారు. వెంటనే ముఖ్యమంత్రి సహాయనిధికి సిఫార్సు చేసిన ఎమ్మెల్యే రూ.3లక్షలను లెటర్ ఆఫ్ క్రెడిట్ రూపంలో మంజూరు చేయించారు. ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మంగళవారం గొల్లపూడిలోని శాసనసభ్యుని కార్యాలయంలో స్వయంగా దొండపాటి కాంతారావు కుటుంబ సభ్యులకు ఎల్.ఓ.సిని అందజేశారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి వాకబు చేశారు. ఆయన తగు వైద్య చికిత్సలు పొంది కోలుకోవాలని ఆకాంక్షించారు. స్థానిక కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### 'జీరో పావర్టీ - 4 - మార్గదర్శి - బంగారు కుటుంబం'

### ద్వారా కటారి శివకుమారి కుటుంబానికి 45,000 వేల తో స్థిరమైన ఉపాధి



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- పాయకాపురం రైతు మార్కెట్ వద్ద మంగళవారం ఒక నిరుపేద కుటుంబానికి ఆశాకిరణంగా నిలిచే కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ా4 పథకం స్ఫూర్తితో, సెంట్రల్ నియోజకవర్గంలోని 30వ డివిజన్ మధ్యకట్ట ప్రాంతానికి చెందిన కటారి శివకుమారి కుటుంబానికి జీవనోపాధి కల్పించబడింది.రోజువారీ కూలి పనులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న ఈ కుటుంబం, ఇటీవల పనుల లేమి కారణంగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది, కుటుంబ పోషణ సవాలుగా మారిన సమయంలో, చెరుకు రసం యంత్రం ఏర్పాటు చేస్తే స్వయం ఉపాధి ద్వారా ఆదాయం పొందగలమని భావించి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వర రావును ఆశ్రయించారు.ఈ విషయాన్ని గమనించిన తెలుగుదేశం పార్టీ యువ నాయకులు బొండా సిద్ధార్థ వెంటనే స్పందించి, నిజమైన మార్గదర్శిగా నిలిచారు. ఇప్పటికే -4 పథకం ద్వారా అనేక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఆయన, ఈ కుటుంబ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని కేవలం వారం రోజుల్లోనే తన స్వంత ఖర్చులతో సుమారు 35,000 విలువైన చెరుకు రసం యంత్రాన్ని ఏర్పాటు చేయించారు. అంతేకాకుండా వ్యాపారం సాగించేందుకు మరొక 10,000 వేల రూపాయలు స్థలాన్ని కూడా కేటాయించి, లబ్ధిదారుల చేతుల మీదుగా ప్రారంభించడం ద్వారా వారికి ఆత్మవిశ్వాసాన్ని నూరిపోశారు.అనంతరం బొండా సిద్ధార్థ కుటుంబ సభ్యులతో ఆత్మీయంగా ముచ్చటించి, వారి జీవన పరిస్థితులను తెలుసుకున్నారు, చిన్నారులతో స్నేహపూర్వకంగా గడిపి, స్వయంగా చెరుకు రసం తీసి వారికి అందజేయడం ద్వారా తన మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సహాయం ద్వారా కేవలం ఒక యంత్రాన్ని అందించడం మాత్రమే కాకుండా, ఒక కుటుంబానికి స్థిరమైన ఆదాయ వనరును, ఆత్మగౌరవంతో జీవించే అవకాశాన్ని కల్పించడం విశేషం, 'జీరో పావర్టీ - బంగారు కుటుంబం' లక్ష్యానికి అనుగుణంగా ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సానుకూల మార్పుకు దారి తీస్తున్నాయి.

## ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు పెద్దపీట పాఠశాలను అభివృద్ధిచేస్తే సమాజాభివృద్ధి చేసినట్లే: ఎమ్మెల్యే గద్దె



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాల కల్పనకు విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ అధిక ప్రాధాన్యత ఇచ్చి సమకూరుస్తున్నారని తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ పేర్కొన్నారు. పాఠశాలలో సౌకర్యాల కల్పనతో పాటుగా సన్నబియ్యంతో నాణ్యమైన ఆహారాన్ని మధ్యాహ్న భోజనం పథకం ద్వారా విద్యార్థులకు అందిస్తున్నామని చెప్పారు. మంగళవారం ఉదయం తూర్పులోని 8వ డివిజన్ జమ్మిచెట్టు సెంటర్‌లో ఉన్న బోయపాటి శివరామకృష్ణయ్య మున్సిపల్ హైస్కూల్ స్పోర్ట్స్-డే వేడుకలు పాఠశాల ఆవరణలో జరిగాయి. తూర్పు ఎమ్మెల్యే గద్దె రామమోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గద్దె మాట్లాడుతూ నియోజకవర్గంలో బీఎస్ఆర్‌కే పాఠశాల ప్రసిద్ధి చెందిందన్నారు. 201419వ సంవత్సరంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన పిలుపునకు స్పందించి ఆంధ్రా మోటార్ మర్చంట్స్ అసోసియేషన్(అమ్మ) వారు ఈ పాఠశాలను దత్తత తీసుకున్నారని గుర్తుచేశారు. ఈ అసోసియేషన్ వారు దత్తత తీసుకోడానికి ముందు 500 మంది లోపు విద్యార్థులు ఉండే వారిని, ప్రస్తుతం వెయ్యి మందికి పైగా విద్యార్థులు చదువుతున్నారని వెల్లడించారు. ఉపాధ్యాయులకు జీతాలతో పాటుగా కంప్యూటర్ కోర్సుల్లో సైతం అమ్మ సంస్థవారు విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పాఠశాలకు అవసరమైన అన్ని సౌకర్యాల కల్పనతో పాటుగా అదనపు తరగతి గదులను కూడా నిర్మించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పాఠశాలలో చదువుతున్న చిన్నారులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని స్పోర్ట్స్-డేను కన్నులపండుగగా నిర్వహించారని చెప్పారు. ఈ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు ఎన్నో అవార్డులు పొందిన వారు ఉన్నారన్నారు. మధ్యాహ్నభోజన పథకంలో భాగంగా విద్యార్థులకు సన్నబియ్యంతో అన్నం పెడుతున్నామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు నిండాయి, సీట్లు ఖాళీలేవు అనే బోర్డులు పెట్టాలనే లక్ష్యంతో విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారన్నారు. పుట్టిన ప్రతి ఒక్కరూ పదో తరగతి చదువుకునేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారన్నారు. వంద శాతం ఫలితాలు రావాలనే ఉద్దేశ్యంతో ఉపాధ్యాయులు పనిచేయాలని చెప్పారు. విద్యా సంస్థలను అభివృద్ధి చేస్తే సమాజాభివృద్ధి చేసినట్లేనని ఎమ్మెల్యే గద్దె రామమోహన్ అన్నారు. అమ్మ ప్రెసిడెంట్ గారపాటి సతీష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గద్దె ప్రోద్బలంతోనే తమ అసోసియేషన్ ఈ స్కూల్‌ను దత్తత తీసుకున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా పాఠశాలకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడానికి తమ వంతు సహకారాన్ని అందిస్తామన్నారు. మాజీ కార్పోరేటర్ చెన్నుపాటి ఉషారాణి మాట్లాడుతూ బీఎస్ఆర్‌కే స్కూల్‌ను అమ్మ వారు సుమారు కోటి రూపాయాలకు పైగానే వెచ్చించి సౌకర్యాలు కల్పించారన్నారు. ఎమ్మెల్యే గద్దె మన్సిపల్ కమీషనర్ తో మాట్లాడి ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయించి అభివృద్ధి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో యార్లగడ్డ సుబ్బారావు, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు చలసాని రమణ, దయాల శిరీషా గాంధీ, మల్లెల రామకృష్ణ, రేపాకుల శ్రీను, అమ్మ కార్యాలయ సిబ్బంది, మాచవరం పోలీస్ స్టేషన్ సీఐ డి.వి.రమణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్‌తో పాటుగా పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జనగణనకు సన్నద్ధం ఎన్యుమరేటర్లకు మూడో విడత శిక్షణ ప్రారంభం

### వీఎంసి కమిషనర్ ధ్యానచంద్ర



విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో మే 1 నుండి 30 వరకు నిర్వహించనున్న జనాభా లెక్కల కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టేందుకు ఎన్యుమరేటర్లకు మూడో విడత శిక్షణ అందిస్తున్నామని చీఫ్ సెన్సెస్ ఆఫీసర్ కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జనగణన ప్రక్రియ సక్రమంగా జరిగేలా నగరంలోని మూడు సర్కిళ్లలో జోనల్ కమిషనర్ల ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ఎన్యుమరేటర్లు ప్రజల వద్దకు వెళ్లినప్పుడు అవసరమైన సమాచారం అందించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. అలాగే ఏప్రిల్ 16 నుంచి స్వీయ గణన (ావశ్రీట జుఅబఎవతీఫ్అశీఅ) ప్రారంభమైన నేపథ్యంలో, ప్రజలు ఎన్యుమరేటర్ కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా తమ వివరాలను స్వయంగా నమోదు చేసుకునే సౌకర్యం కల్పించామని తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా ప్రతి ఒక్కరూ తమ వివరాలను నమోదు చేసుకోవచ్చని, తాను కూడా స్వీయగణన పాల్గొన్నారని, చాలా సులువుగా అయిపోయిందని, ప్రతి పౌరుడు స్వీయ గణనలో పాల్గొని, ఎన్యుమరేటర్లు వచ్చినప్పుడు పూర్తి సహకారం అందించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ ఎ. రవీంద్రరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో ప్రాణరక్షణపై శిక్షణ



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ ఫైర్ విభాగం ఆధ్వర్యంలో ఫైర్ సేఫ్టీ వీక్ సందర్భంగా అత్యవసర సమయంలో ప్రాణరక్షణపై అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఉదయం లబ్బీపేటలోని జిఆర్టి హోటల్‌లో సిబ్బందికి మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ మాక్ డ్రిల్ ద్వారా అగ్ని ప్రమాదం సంభవించిన సమయంలో హోటల్‌లో ఉన్న సిబ్బంది, అతిథులు సురక్షితంగా బయటకు ఎలా వెళ్లాలి, అత్యవసర పరిస్థితుల్లో ప్రజలను ఎలా రక్షించాలి వంటి అంశాలపై వివరణ ఇచ్చారు. హోటల్ ఆవరణలో ఉన్న అగ్నిమాపక పరికరాలను ఎలా వినియోగించాలి, వాటి ఉపయోగం, వాడే సమయం, జాగ్రత్తలు వంటి విషయాలను స్పష్టంగా వివరించారు. అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ఎంత ముఖ్యమో తెలియజేస్తూ, అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తత, సమయస్ఫూర్తి ప్రాణాలను కాపాడగలవని అధికారులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో డి.ఎఫ్.ఓలు మాల్యాద్రి, శంకర్రావు, ఎస్.ఎఫ్.ఓలు నరేష్, రామారావు, హోటల్ జనరల్ మేనేజర్ హరి ప్రసాద్, సేఫ్టీ ఆఫీసర్ సురేష్ రెడ్డి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జోనల్ కమిషనర్ రమ్య కీర్తనకు చిరుసత్కారం



విజయవాడ, ఏప్రిల్ 21 (నేటి శుభోదయ):- విజయవాడ నగరపాలక సంస్థ సర్కిల్ 1 పరిధిలో జోనల్ కమిషనర్ గా సేవలందిచిన రమ్య కీర్తన నరసరావుపేటలోని మున్సిపల్ కమిషనర్ గా ప్రభుత్వం చే నియమితులై నందున, సర్కిల్ 1 పరిధి లో రమ్యకీర్తన అందించిన సేవలకు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర మంగళవారం సాయంత్రం ప్రధాన కార్యాలయంలోని తమ చాంబర్లో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్) డాక్టర్ డి. చంద్రశేఖర్, చీఫ్ ఇంజనీర్ ఇంచార్జ్ పి.సత్యకుమారి, ఎస్టేట్ ఆఫీసర్ ఏ. శ్రీధర్ పాల్గొన్నారు.

## మద్దిపాటి రవితేజ దాతృత్వం

### వీధిలైట్లకు రూ.15వేలు ఆర్థిక సాయం "



తాడేపల్లిగూడెం ఏప్రిల్ 22 ,,(అవినాష్ మారంపూడి- నేటి శుభోదయ)తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు మద్దిపాటి రవితేజ తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామంలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో ఆయన తన సొంత నిధులు 15 వేల రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు. ఈ మేరకు ఆయన గ్రామ కార్యదర్శికి స్థానిక ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ చేతుల మీదుగా వీధిలైటులను రవితేజ అందజేశారు. రామన్నగూడెం గ్రామంలో నిరుపేదలు నివసించే ప్రాంతంలో వీధి రేట్లు నిమిత్తం ఈ సాయం అందజేశారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పుట్టినరోజు సందర్భంగా ఈ ఆర్థిక సహాయం అందించారు. మద్దిపాటి రవితేజ తన సొంత నిధులు పి4లో భాగంగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ మద్దిపాటి రవితేజ గ్రామానికి చేస్తున్న కృషిని అభినందించారు. యువకులు స్వచ్ఛందంగా తమ గ్రామాల్ని అభివృద్ధి చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్రజలకు సేవ చేసే విధంగా రాజకీయాలు చేయాలని తెలిపారు. చంద్రబాబు ఆయురారోగ్యాలతో రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలోకి తీసుకెళ్లాలని ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మద్దిపాటి ధర్మేంద్ర, బేతిన గిరిధర్, పసల కొండ, ఎరుబండి సతీష్, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంతా ఆయన ఇష్టానుసారమే కలెక్టర్ ఆదేశాలు బే ఖాతర్

### చట్టం చుట్టం అయింది

పులిచెర్ల, ఏప్రిల్ 21,(నేటి శుభోదయ) : చిత్తూరు జిల్లా పులిచెర్ల మండలంలో పది నెలల క్రితం జరిగిన ఉద్యోగుల సాధారణ బదిలీల్లో పంచాయతీ అభివృద్ధి అధికారు లు (వీరినే పంచాయతీ కార్యదర్శి అంటారు) బదిలీ అయ్యారు. ఎల్లంకివారిపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారి శ్రీ బాబు మంగళంపేట గ్రామపంచాయతీకి బదిలీ అయ్యారు.మంగళంపేట గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి నాగరాజు 106 రామిరెడ్డి గారి పల్లి గ్రామపంచాయతీకి బదిలీ అయ్యారు. అయినా ఎంపీడీవో రాజశేఖర్ బాబు చెప్పారంటూ నాగరాజు మంగళంపేట గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారిగా కొనసాగుతున్నారు. 106 రామిరెడ్డి గారి పల్లి పంచాయతీ అభివృద్ధి అధికారిగా శ్రీ బాబు. విధులు నిర్వహిస్తున్నారు. సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు, జిల్లా పంచాయతీ అధికారి బదిలీ ఉత్తర్వులు జారీచేసిన ఆ ఉత్తర్వులను బే ఖాతర్ చేస్తూ ఒకరి యధావిధిగా మరొకరు వద్దు అన్న బలవంతంగా విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొల్పారు. పట్టించుకోవలసిన డిప్యూటీ ఎంపీడీవో నాకేం సంబంధం లేదంటూ మౌనం వహించడం విశేషం. చట్టం ఇక్కడ చుట్టం అయింది. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి, వారి వారి పంచాయతీలలో విధులు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్న అవసరం ఎంతైనా ఉంది.


## గంగూరులో గ్రీన్ షాపును ప్రారంభించిన ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్



పెనమలూరు, ఏప్రిల్ 21 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ) నియోజకవర్గం లోని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుటకు అనేకమైన నూతన కార్యక్రమాల చేపడుతున్నారని పెనమలూరు ఎమ్మెల్యే బోడె ప్రసాద్, కృష్ణాజిల్లా జాయింట్ కలెక్టర్ నవీన్ లు అన్నారు. మంగళవారం గంగూరు లో స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణంధ్ర కార్యక్రమంలోభాగంగా స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రీన్ షాప్ ను ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ వ్యర్థాలు నుంచి ప్లాస్టిక్, కాళీ సీసాలు, ఇళ్లల్లో ఉపయోగించని వస్తువులను తీసుకొని దానికి అనుగుణంగా నిత్యవసర సరుకులు అందించే షాపులను ఏర్పాటు చేయటం ద్వారా ప్రజలకు ఉపయోగ తో పాటు, పర్యావరణాన్ని కూడా రక్షించవచ్చని ఉద్దేశ్యముతో ఇటువంటి నూతన కార్యక్రమాన్ని కూటమి ప్రభుత్వం చేపట్టిందన్నారు. గ్రామాలలో యువత గ్రీన్ ఫీల్డ్ సోల్జర్స్ గా మారి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని సూచించారు. జాయింట్ కలెక్టర్ నవీన్ మాట్లాడుతూ అభివృద్ధి చెందిన దేశాలలో ఉపయోగించే ఈ పద్ధతిని రాష్ట్రంలో అవలంబిస్తున్నట్లు తెలిపారు. గ్రీన్ షాపుని రాష్ట్రంలో మొట్టమొదటిసారిగా కృష్ణా జిల్లా, పెనమలూరు నియోజకవర్గం, గంగూరు గ్రామంలో ఎమ్మెల్యే బోడె ప్రసాద్ ఆధ్వర్యంలో ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్పీ సి. ఇ. ఓ. అరుణ,పెనమలూరు మండల పార్టీ అధ్యక్షులు కోయ ఆనంద ప్రసాద్ బిసి సెల్ అధ్యక్షులు సంగేపు రంగారావు నేరుసురాజలక్ష్మి జంపాని వెంకటేశ్వరరావు తుమ్మలపల్లి హరికృష్ణ అక్బర్ బాషా ప్యారి లతీఫ్ అబ్దుల్ సలాం అబ్దుల్ గౌస్ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి ఉత్సవాలు

### - అద్వైత సిద్ధాంత ప్రవర్తకుని స్మరణలో భక్తి శ్రద్ధల వెల్లువ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరం బోనకల్ రోడ్డులోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో మంగళవారం జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విశ్వబ్రాహ్మణ సమాజం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తిశ్రద్ధలతో సాగింది. ఆలయ ప్రధాన అర్చకులు నర్సింగోజు సతీష్ ఆచారి ఆదిశంకరాచార్యుల కాంస్య పటానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దంపతులు పీటలపై కూర్చుని ఆది శంకరాచార్యునికి విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ చైర్మన్ నేలకొండ వీరాచారి పర్యవేక్షణలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా పండితులు మాట్లాడుతూ ఆదిశంకరాచార్యులు భారత ఆధ్యాత్మిక చరిత్రలో అజరామరమైన స్థానాన్ని సంపాదించారని పేర్కొన్నారు. చిన్న వయసులోనే దేశవ్యాప్తంగా పర్యటించి, హిందూ ధర్మాన్ని పునరుద్ధరించిన మహనీయుడు అని తెలిపారు. ఆయన ప్రతిపాదించిన అద్వైత సిద్ధాంతం బ్రహ్మ సత్యం, జగత్ మిథ్యా అనే భావనతో జీవన సత్యాన్ని సులభంగా వివరించిందని చెప్పారు. భారతీయ ఆధ్యాత్మిక చరిత్రలో అజరామరమైన స్థానం సంపాదించిన జగద్గురు ఆదిశంకరాచార్యులు 8వ శతాబ్దం అద్వైత వేదాంత సిద్ధాంతానికి ప్రప్రథమ ప్రవర్తకులు. సాక్షాత్తు శంకర భగవానుని అవతారంగా భావించబడే ఈ మహనీయుడు భారతీయ తత్వశాస్త్రానికి నూతన దిశానిర్దేశం చేసిన మహా ఋషి. కేరళ రాష్ట్రంలోని కాలడిలో వేదవిశ్వబ్రాహ్మణ కుటుంబంలో జన్మించిన ఆదిశంకరులు, అతి చిన్న వయసులోనే అసాధారణ మేధస్సును ప్రదర్శించారు. కేవలం 32 ఏళ్ల ఆయుష్షులోనే దేశమంతటా పర్యటిస్తూ సనాతన ధర్మాన్ని స్థాపించి, ఆధ్యాత్మిక జ్యోతిని ప్రజల్లో వ్యాప్తి చేసిన మహోన్నతుడు. ప్రస్థానత్రయం అయిన బ్రహ్మసూత్రాలు, భగవద్గీత, ఉపనిషత్తులు పై గంభీరమైన భాష్యాలు రచించి, అద్వైత వేదాంతాన్ని సుస్పష్టంగా ప్రజలకు అందించిన అఖండ ప్రజ్ఞాశాలి. భజగోవిందం, సౌందర్యలహరి, వివేకచూడామణి, కనకధారాస్తోత్రం వంటి అద్భుత కృతులను రచించి సాహిత్య రంగానికీ అపూర్వమైన సేవలందించారు. దేశంలోని నాలుగు దిక్కులలో నాలుగు పీఠాలను చతురామ్నాయ పీఠాలు స్థాపించి భారత ఆధ్యాత్మిక ఐక్యతను బలపరిచారు. హిందూ ధర్మంలోని వివిధ ఆరాధనా మార్గాలను ఏకీకరించే ఉద్దేశంతో షణ్మత సిద్ధాంతాన్ని ప్రవేశపెట్టి శివ, విష్ణు, శక్తి, సూర్య, గణపతి, స్కంద ఆరాధనలను సమన్వయం చేశారు.వైశాఖ శుద్ధ పంచమి నాడు అవతరించిన ఆదిశంకరులు, తన 32వ ఏట కేదారనాథ్ లో జ్ఞానబోధ చేసి అనంతలోకాలకు అంతర్ధానమయ్యారు. అద్వైత వేదాంతాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన ఆదిశంకరాచార్యులు సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణకు కృషి చేశారని తెలిపారు. ఈ పూజ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. భక్తుల గానం, వేదమంత్రోచ్చారణల మధ్య కార్యక్రమం భక్తిరసభరితంగా ముగిసింది...


## మూడు రోజులు...జగన్ మూడు ట్వీట్లు వైరల్



వరుసగా మూడు రోజులు వైసీపీ అధినేత చేసిన మూడు ట్వీట్లూ వైరల్ అయ్యాయి. నిజం చెప్పాలీ అంటే మామూలుగా అయితే అవి పెద్ద ఆసక్తిని పెంచేవి కావు. కానీ ఏపీ రాజకీయాలు కేంద్ర రాజకీయాలు జగన్ ఆలోచనలు వైసీపీ విధానాలు ఇవన్నీ చూసినపుడు జగన్ వేసిన ట్వీట్లు సోషల్ మీడియాలో తెగ జోరు చేశాయనే చెప్పాలి. ఇంతకీ జగన్ చేసిన మూడు ట్వీట్లు కథా కమామీషూ ఏంటి అంటే వెరీ ఇంట్రెస్టింగ్ మ్యాటరే మరి. మోడీకి మద్దతుగా : ఇక ఈ నెల 17న కేంద్ర ప్రభుత్వం లోక్ సభలో ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు వీగిపోయింది. ఈ బిల్లుకి వైసీపీ మద్దతు ఇచ్చింది. ఎలా ఇచ్చింది ఎందుకు అంటే అదో సెపరేట్ స్టోరీ. న్యూట్రల్ పార్టీగా వైసీపీ తన స్టాండ్ తీసుకోవాలి కదా అన్నది చర్చ ఉండనే ఉంది. కానీ జగన్ మాత్రం అవన్నీ పక్కన పెట్టి మహిళా బిల్లు డీలిమిటేషన్ కోసం మద్దతు ఇచ్చారు అని వైసీపీ వర్గాలు అంటున్నాయి. ఇక ప్రతిపక్షంలో ఉంటూ అధికారం పక్షానికి మద్దతు ఏమిటి అని జగన్ సొంత చెల్లెలు పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల విమర్శించారు. ఇవన్నీ ఇలా ఉంటే మరింత బాహాటంగా వైసీపీ అధినేత బిల్లు వీగినందుకు ట్వీట్ చేస్తూ అందులో విపక్షాలను విమర్శించారు. దాంతో ఎన్డీయేకు అవుట్ రేట్ గా వైసీపీ మద్దతు ఇచ్చిన వైనం పూర్తి స్థాయిలో చర్చకు వచ్చింది. ఆ ట్వీట్ మీద పెద్ద రచ్చ కూడా జరిగింది. మోడీ బెంగాల్ సీఎం గానా-మమత చూపు పీఎం సీటు పైనా రెండవ ట్వీట్ మరింతగా : ఆ తరువాత జగన్ వేసిన రెండవ ట్వీట్ అయితే రాజకీయంగా ఏపీ తెలంగాణాల్లో చర్చకు తావిచ్చింది. ఏపీ డిప్యూటీ సీఎం జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సర్జరీ చేయించుకున్నారు. దాంతో ఆయన ఆరోగ్యం బాగుండాలని తిరిగి వేగంగా కోలుకుని ప్రజా సేవకు అంకితం కావాలని జగన్ చేసిన ట్వీట్ అయితే పూర్తి ఇంట్రెస్టింగ్ గా సాగింది. సోషల్ మీడియాని సూదంటు రాయిలా ఆ ట్వీట్ ఇట్టే ఆకట్టుకుంది. నిజానికి పవన్ హెల్త్ బాగుండాలని ఎంతో మంది ట్వీట్ చేశారు కానీ జగన్ చేసిన ట్వీటే ఇంతలా వైరల్ కావడం వెనక రాజకీయంగా ఈ ఇద్దరు ఉప్పు నిప్పుగా ఉండడమే అని అంటున్నారు. అయితే అవన్నీ రాజకీయాలు అని వ్యక్తిగతంగా జగన్ కి పవన్ కి మధ్య ఏమీ లేదని అందుకే ఒక సహ రాజకీయ నేతగా జగన్ అలా రెస్పాండ్ అయ్యారని అంటున్నారు. కానీ ఏపీ రాజకీయాల్లో ప్రత్యర్థులు పోయి చాలా కాలం అయింది అందుకే ఈ ట్వీట్ కి ఇంతటి ప్రాధాన్యత వచ్చింది అని అంటున్నారు. - స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు వైరల్ కా బాప్ : ఇక ముచ్చటగా మూడవ ట్వీట్ జగన్ వేసింది అయితే వైరల్ కా బాప్ అన్నట్లుగా సోషల్ మీడియాని తెగ ఊపేస్తోంది. అది కూడా రాజకీయంగా రచ్చ చేస్తోంది. ఇంతకీ జగన్ వేసిన ఆ ట్వీట్ ఏంటి అంటే ముఖ్యమంత్రి చంద్రబాబుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేయడం. ఆయన ఆరోగ్యంగా ఉండాలని జగన్ కోరుకుంటూ ఈ ట్వీట్ వేశారు. దీంతో దీని మీద కూడా పెద్ద ఎత్తున నెటిజన్లు రియాక్ట్ అవుతున్నారు. ఇక టీడీపీ వర్గాలు అయితే అన్ని ట్వీట్లూ ఒక ఎత్తు జగన్ ట్వీట్ మరో ఎత్తు అన్నట్లుగానే చూస్తున్నారు. కొందరు అయితే జగన్ ట్వీట్ కింద రీట్వీట్ చేస్తూ థాంక్యూ అని పెడుతున్నారు. మొత్తానికి వరుసగా మూడు రోజులు జగన్ వేసిన మూడు ట్వీట్లు మాత్రం తెగ వైరల్ కావడమే కాదు ఏపీలో అధికారంలో ఉన్న మూడు పార్టీలకు అనుకూలంగా ఉండడమే అసలైన విశేషంగా అంతా చెప్పుకుంటున్నారు.

## బాబుపై.. ఒక్కొక్కరిది ఒక్కోరకం అభిమానం!

**ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఆయన పట్ల అభిమానం చాటుకున్నారు.**



ఏపీ సీఎం, టీడీపీ అధినేత చంద్రబాబు పుట్టినరోజును పురస్కరించుకుని రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది ఆయన పట్ల అభిమానం చాటుకున్నారు. వాస్తవానికి పార్టీ పరంగా కార్యక్రమాలు నిర్వహించడం పెద్ద విశేషమే అయినా.. దానికి మించి.. చంద్రబాబు విషయంలో వివిధ వర్గాలకు చెందిన ప్రజలు అభిమానం చాటడం విశేషం. కాకినాడకు చెందిన సైకత శిల్పి.. శ్రీనివాస్.. తన అభిమానాన్ని విభిన్నంగా చాటుకున్నారు. మనం నిత్యం వినియోగించే సబ్బుపై.. చంద్రబాబు ముఖచిత్రాన్ని యాజ్ ఇటీజ్ అన్నట్టుగా దింపేశారు. దీనికిగాను.. ఆయన 13 గంటల పాటు శ్రమించారట. మోడీ బెంగాల్ సీఎం గానా-మమత చూపు పీఎం సీటు పైనా ! ఇక, తూర్పుగోదావరి జిల్లా కడియం మండలంలో రైతులు.. తమ అభిమానాన్ని మరో రూపంలో చాటుకున్నారు. ధాన్యంతో చంద్రబాబు చిత్తరువును.. అద్భుతంగా తీర్చిదిద్దారు. ఆయన కుర్చీలో కాలుపై కాలు వేసుకునిఉన్న భంగిమలో ఈ చిత్రాన్ని తీర్చిదిద్దడం విశేషం. అంతేకాదు.. ఆయన చుట్టూ.. పలు పథకాలకు సంబంధించి బొమ్మలను రంగురంగుల్లో తీర్చిదిద్దారు. వీటిలో హార్టీ కల్చలర్ హబ్ నుంచి ఐటీ పరిశ్రమల వరకు పలు పథకాలు ఉన్నాయి. సీఎం చంద్రబాబుకు 76వ జన్మదిన శుభాకాంక్షలు అనికూడా ధాన్యంతోనే రాయడం విశేషం. ఈ చిత్రం అత్యంత ఆకర్షణీయంగా ఉండడం గమనార్హం. - స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు ఇక, రాష్ట్ర వ్యాప్తంగా.. కూడా చంద్రబాబు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అభిమానులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. చంద్రబాబు పాలన సుభిక్షంగా ఉందని ఆయా కార్యక్రమాల్లో నాయకులు పేర్కొన్నారు. ఇక, సాధారణ కార్యకర్త నుంచి మండల స్థాయి నాయకుడి వరకు కూడా అందరూ రక్తదానం చేశారు. పలు చోట్ల అన్నదానాలు, వస్త్రదానాలు నిర్వహించారు. ఇలా.. ఎవరికి వారు ఒక్కొక్క రీతిలో చంద్రబాబు పట్ల తమ అభిమానం చాటుకున్నారు.

## లీకులపై లీకులు: ఆమంచి వారి దారెటు..

**చీరాల మాజీ ఎమ్మెల్యే కాపు సామాజిక వర్గానికి చెందిన ఆమంచి కృష్ణమోహన్‌పై అనేక వార్తలు హల్చల్ చేస్తున్నాయి.**



చీరాల మాజీ ఎమ్మెల్యే కాపు సామాజిక వర్గానికి చెందిన ఆమంచి కృష్ణమోహన్‌పై అనేక వార్తలు హల్చల్ చేస్తున్నాయి. వీటిలో నిజం ఎంతనేది మాత్రం అధికారికంగా ఎవరికీ తెలియడం లేదు. గత ఎన్నికలకు ముందు వరకు వైసీపీలో ఉన్న ఆమంచి.. తనకు చీరాల టికెట్ ఇవ్వకపోవడంతో అలిగి కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. తన పుట్టింటికి వచ్చినట్టు ఉందని అప్పట్లో ఆయన కామెంట్లు చేశారు. కానీ, ఓటమి తర్వాత.. పార్టీని ఆయన వదిలేశారు. - మోడీ బెంగాల్ సీఎం గానా-మమత చూపు పీఎం సీటు పైనా వాస్తవానికి ఆయనే పార్టీని వదిలేశారో.. లేక షర్మిలే ఆయనను పట్టించుకోవడంలేదో తెలియాల్సి ఉంది. కానీ.. ఏడాది కిందట చీరాలలో జరిగిన కార్యక్రమంలో షర్మిల పక్కన మెరిసిన ఆమంచి తర్వాత.. పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇక, ఇటీవల కాలంలో ఆయన జనసేన వైపు చూస్తున్నారని ఒక ప్రచారం ఊపందుకుంది. అదేసమయంలో టీడీపీ వైపు ఆయన అడుగులు పడుతున్నాయని మరికొందరు ప్రచారం చేస్తున్నారు. ఈ రెండు కూడా లీకులేనని అంటున్నారు. ప్రస్తుతం ప్రజల మధ్య అయితే.. ఉంటున్నారన్నది వాస్తవం. తరచుగా పర్యటనలు చేస్తున్నారు. కానీ, ఎలాంటి జెండా లేకుండానే.. ఒంటరిగానే.. తన అనుచరులతో నియోజకవర్గంలో పర్యటిస్తున్నారు. ఇదే సమయంలో ఏ పార్టీపైనా.. ఏ నాయకుడిపైనా ఆమంచి కామెం ట్లు చేయడం లేదు. దీంతో అటు వైసీపీలోకి వెళ్తారా లేక .. టీడీపీలోకి వస్తారా అనేది ఆసక్తిగా మారింది. దీనిలో వైసీపీ వైపు వెళ్లే అవకాశం ఉందని తెలుస్తోంది. - స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు టీడీపీలో ఇప్పుడు పరిస్థితి మారింది. చంద్రబాబు మాదిరిగా చూసీ చూడనట్టు పోవాలని మంత్రి లోకేష్ భావించడం లేదు. పార్టీకి అన్యాయం చేశారని.. లేదా.. పార్టీని విమర్శించారని ఆయన భావిస్తున్న నాయకులను పక్కన పెడుతున్నారు. యూత్‌ను పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారు. దీంతో ఆమంచి వంటి వారికి అవకాశం ఇచ్చే విషయంలో లోకేష్ ఎట్టి పరిస్థితిలోనూ గ్రీన్ ఫ్లాగ్ చూపించే అవకాశం లేదు. పైగా.. ఇక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కొండయ్య యాక్టివ్‌గా ఉన్నారు. ఈ పరిణామాలతో ఆమంచి ప్రయాణం ఎటు ? అన్నది ఆసక్తిగా మారింది.

# వైసీపీకి లోలోపల ఖుషి...అయినా డౌట్స్

**డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు.**



డీలిమిటేషన్ దెబ్బ నుంచి తృటిలో వైసీపీ తప్పించుకుంది. పార్లమెంట్ లో ఈ నెల 17న ప్రవేశపెట్టిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి పాలు కావడం వైసీపీకి లోలోపల ఆనందాన్ని ఇచ్చింది అని అంటున్నారు. ఎందుకంటే ఈ బిల్లు కనుక సవ్యంగా పాస్ అయి ఉంటే ఏపీలో తొలి దెబ్బ వైసీపీకే పడేది అని అంటున్నారు. అధికారంలో కూటమి ప్రభుత్వం ఉంది. చంద్రబాబు సీఎం గా ఉన్నారు. ఆయన అపర చాణక్యంతో డీలిమిటేషన్ ప్రక్రియ జరిగింది అంటే వైసీపీ బలమంతా దూది పింజె మాదిరిగా ఎగిరిపోయేదని విశ్లేషణలు ఉన్నాయి. - మోడీ బెంగాల్ సీఎం గానా-మమత చూపు పీఎం సీటు పైనా

### ! బలమున్న చోట వీక్

: వైసీపీ బలం ఉన్న చోట్ వీక్ చేస్తూ ఆ పార్టీ పుట్టె ముంచగలిగే విధంగా ఈ డీలిమిటేషన్ అధికార కూటమికి ఒక బ్రహ్మాస్త్రంగా పనిచేసేది అని అంటున్నారు. ముఖ్యంగా రాయలసీమ వైసీపీకి హార్డ్ కోర్ రీజియన్. ఇక్కడ ఫ్యాన్ పార్టీ కకావికలు అయ్యే విధంగా కూటమి భారీ స్కెచ్ రూపొందించింది అన్న వార్తలు కూడా ఆ మధ్య వినిపించాయి. ఆఖరికి వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల సైతం రెండు ముక్కలు అయ్యేదని వైసీపీ కుటుంబానికి యాభై ఏళ్ళుగా కంచుకోటగా ఉన్న ప్రాంతం పూర్తిగా కొత్త రూపు సంతరించుకుంటే జగన్ కి పోటీ చేసేందుకు సైతం వేరే నియోజకవర్గం ఎంపిక చేసుకునే పరిస్థితి ఉండేదని కూడా చర్చ సాగింది. అంతే కాదు వైసీపీకి చెందిన దిగ్గజ నేతల స్థావరాలు సైతం డీలిమిటేషన్ ప్రక్రియలో కొట్టుకుని పోయేవని కూడా ప్రచారం సాగింది. అయితే డీలిటేషన్ ప్రక్రియ అన్నదే లేకుండా చివరిలో ఇండియా కూటమి యాంటీ చేసి గండి కొట్టింది.

### స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు జగన్ విమర్శించినా

మహిళా బిల్లుని ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని డీలిమిటేషన్ కాకుండా చేశారు అని జగన్ భారీ ట్వీట్ చేసి మరీ జాతీయ స్థాయిలో విపక్షాలను విమర్శించినా లోగుట్టు అయితే వైసీపీకి ఈ పరిణామం మహదానందం కలిగించింది అని అంటున్నారు. విపక్షం అంతా ఒక్కటిగా నిలిచి బిల్లుని ఓడించకపోతే ఈపాటికి దేశంలో విపక్షాల భయాలు సందేహాలు ఎలా ఉన్నా ఏపీలో మాత్రం వైసీపీకి అసలుకే ఎసరు వచ్చేసి ఉండేదని అంటున్నారు. దీంతో వైసీపీ నేతలు అంతా ఒక్కసారిగా ఊపిరి పీల్చుకున్నారు అని అంటున్నారు.

- నా చావు కోరుతున్నారు...కేసీఆర్ హాట్ కామెంట్స్

### ఆ బెంగ ఉందిగా :

అయితే కేంద్రంలో మోడీ ప్రభుత్వానికి ఇంకా చేతిలో మూడేళ్ళ పాటు అధికారం ఉంది. దాంతో పాటుగా పట్టుదలకు మారు పేరు అయిన ఆయన మరో రూపంలో కనుక ఈ డీలిమిటేషన్ బిల్లు తీసుకుని వస్తే ఎలా అన్నదే చర్చగా ఉంది. అంతే కాకుండా ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వంలో బీజేపీ ఉంది. కేంద్రంలో టీడీపీ మంత్రులు ఉన్నారు. కాబట్టి డీలిమిటేషన్ ప్రక్రియ జాతీయ స్థాయిలో నిలిచిపోయినా ఏపీ తెలంగాణా రాష్ట్రాల మేరకు అసెంబ్లీ సీట్ల పెంపుదలకు గట్టిగా పట్టుబట్టి ఒప్పించినట్లు అయితే ఆ రూపంలో అయినా సీట్లు పెరుగుతాయని అంటున్నారు. అదే జరిగితే పులి మీద పుట్ర అన్నట్లు మరో కొత్త ముప్పు వైసీపీకి పొంచి ఉన్నట్లే అని అంటున్నారు. ఏది ఏమైనా ప్రస్తుతానికి మాత్రం వైసీపీకి భారీ రిలాక్స్ అయితే వచ్చిందని అంటున్నారు. మరి ఇంతా చేసి ఎందుకు డీలిమిటేషన్ బిల్లుకు వైసీపీ మద్దతు ఇచ్చింది అంటే అక్కడే ఉంది రాజకీయ మతలబు అని అంటున్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కి చెడ్డ కాకుండా అక్కడ ఓటేసినా మనసంతా డీలిమిటేషన్ బెంగతోనే నిండిపోయిందని అంటున్నారు. అలా వైసీపీ బెంగ పడిన వేళ కాగల కార్యాన్ని ఇండియా కూటమి తీర్చేసింది అని అంటున్నారు. మొత్తం మీద అయితే రాహుల్ గాంధీకి వైసీపీ థాంక్స్ చెప్పుకోవాలని సోషల్ మీడియా వేదికగా కామెంట్స్ పడుతున్నాయి.

# నా చావు కోరుతున్నారు...కేసీఆర్ హాట్ కామెంట్స్

**అలాంటి కేసీఆర్ చాలా కాలం తర్వాత జనంలోకి వచ్చారు. జగిత్యాలలో జరిగిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ తన మునుపటి జోరూ హుషారూ చూపించారు.**



కేసీఆర్ అంటేనే పంచ్ డైలాగ్స్ ఉంటాయి. సెటైర్లు ఉంటాయి. ఆయన మాటలలో పదును ఎక్కువ. నాలిక దాటి వచ్చే ప్రతీ మాటా నిప్పులే కురిపిస్తాయి. అలాంటి కేసీఆర్ చాలా కాలం తర్వాత జనంలోకి వచ్చారు. జగిత్యాలలో జరిగిన భారీ బహిరంగ సభలో కేసీఆర్ తన మునుపటి జోరూ హుషారూ చూపించారు. కారు సారు స్పీడ్ కి బ్రేకులే ఉండవని కూడా అనిపించారు. చావమంటే చస్తానా : తన చావుని కోరుకుంటున్నారు అంటూ సీఎం రేవంత్ రెడ్డి మీద హాట్ కామెంట్స్ చేశారు. తెల్లారి లేస్తే తన చావు గురించే మాట్లాడే వారికి ఇదే తన మాట అన్నారు కేసీఆర్. తాను ఇప్పట్లో చావను అన్నారు. ప్రజలలో ఉంటాను అని ప్రజల కోసం పనిచేస్తాను అని చివరి శ్వాస వరకూ ప్రజల కోసమే తన జీవితం అన్నారు. పిల్లి శాపాలకు ఉట్టి తెగుతుందా అని సామెత కూడా చెప్పిన కేసీఆర్ తాను పోరాటం చేస్తూనే ఉంటాను అన్నారు.

### మోడీ బెంగాల్ సీఎం గానా -మమత చూపు పీఎం సీటు పైనా

ఏడు పదుల వయసులోనూ : పార్టీలో చేరిన జీవన్ రెడ్డి తన వయసు 76 అంటున్నారు అని కేసీఆర్ సరదాగా కామెంట్స్ చేశారు. అయితే తనకు కూడా 72 ఏళ్ళ వయసు వచ్చిందని ఆయన వెనకాలే తానూ అన్నారు. తామిద్దరం తగ్గేది ఉండకూడదని అన్నారు. జీవన్ రెడ్డి తాను కలసి పనిచేస్తామని చెప్పారు. జీవన్ రెడ్డి తనకు గత 45 ఏళ్ళుగా మంచి మిత్రుడని రాజకీయ సిద్ధాంత విభేధాలు తప్పించి తమ మధ్య మంచి అనుబంధం ఉందని కేసీఆర్ చెప్పారు. అంతే కాదు జీవన్ రెడ్డికి పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి ఇస్తున్నామని ఆయన కేవలం జగిత్యాల మాత్రమే కాదు అన్ని జిల్లాలలో పార్టీని చూసుకోవాలని కేసీఆర్ చెప్పారు.

### స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు చంద్రబాబు గురించి కూడా

టీడీపీ అధినేత ఏపీ సీఎం చంద్రబాబు గురించి కూడా కేసీఆర్ ఇదే సభలో ప్రస్తావించడం విశేషం. తాను తెలంగాణా ఉద్యమంలోకి రావడానికి కారణం బాబు అని అన్నారు. ఆనాడు చంద్రబాబు ఉమ్మడి ఏపీకి సీఎం గా ఉన్నారని గుర్తు చేశారు. కరెంట్ చార్జీలు విపరీతంగా పెంచేశారు అని ఈ విషయం మీద తగ్గించమని తాను లేఖ రాశాను అన్నారు. చార్జీలు తగ్గించకుంటే సమైక్య రాష్ట్రం నుంచి విడిపోతామని కూడా చెప్పాను అని కేసీఆర్ ఆనాటి విషయాలను గుర్తు చేసుకున్నారు. అయినా బాబు మాట వినలేదని పైగా రైతులు కరెంట్ చార్జీల తగ్గింపు కోరుతూ బషీర్ భాగ్ వద్ద ఉద్యమం చేస్తే ముగ్గురు రైతులను పట్టపగలు ఆనాటి టీడీపీ ప్రభుత్వం కాల్చి చంపించింది అని కేసీఆర్ ఫ్లాష్ బ్యాక్ విషయాలను చెప్పారు.

**- ఫస్ట్ డే.. తమిళనాట చంద్రబాబు ప్రచారం ఇలా..!**

### మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం :

దాంతో ఇక లాభం లేదని తాను జెండా ఎత్తాల్సి వచ్చిందని అన్నారు. ఆనాడు సమైక్య రాష్ట్రంలో ఎవరూ గొంతెత్తేవారు కారని కట్టు బానిసలుగా వ్యవహరించేవారని ఆయన అన్నారు. పైగా ఎదిరించిన వారి మీద కాల్పులు జరగపడంతోనే తాను రంగంలోకి దిగాల్సి వచ్చిందని చెప్పారు. తెలంగాణా ఉద్యమం అంటేనే అన్నీ గుర్తుకు రావాలని కేసీఅర్ చెప్పారు. మళ్ళీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు...

# రేవంత్ మాట.. 'పార్లమెంటులో ఏ బిల్లు మీద ఓటింగ్ జరిగినా తలుపులు మూస్తారు'

**ఈ విషయంలో మరింత తెలివితో వ్యవహరిస్తూ.. తప్పును ఒప్పును చేసే ప్రయాస పడుతుంటారు.**



విషయాన్ని తమకు తోచినట్లుగా చెప్పటం చాలామంది చేసేదే. కాస్తంత తెలివైనోళ్లు అయితే.. ఈ విషయంలో మరింత తెలివితో వ్యవహరిస్తూ.. తప్పును ఒప్పును చేసే ప్రయాస పడుతుంటారు.అయితే.. నిజం అనేది ఒకటి ఉంటుందన్న విషయాన్ని వారు మర్చిపోతారు. నిజాన్ని నిజంలా ఒప్పుకోవటానికి ఇబ్బంది ఎందుకు? నిజాన్ని చెప్పుకున్నా ఫర్లేదు.. జరిగిన తప్పును నిజంగా చిత్రీకరిస్తూ.. వాస్తవాన్ని మరుగన పడేయటం చాలా పెద్ద తప్పే అవుతుంది. తాజాగా తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ అలాంటి తీరునే ప్రదర్శించారని చెప్పాలి. - మోడీ బెంగాల్ సీఎం గానా-మమత చూపు పీఎం సీటు పైనా ! మహిళా బిల్లుతో పాటు.. రాజ్యాంగలోని 131వ సవరణ బిల్లును లోక్ సభలో ప్రవేశ పెట్టిన సందర్భంగా చోటు చేసుకున్న పరిణామాలు.. కర్ణాటకకు చెందిన బీజేపీ ఎంపీ తేజస్వి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ నేతలు తీవ్రంగా స్పందిస్తున్నారు. ఎంపీ తేజస్వి చేసిన వ్యాఖ్యలు నిజమా అబద్ధమా అన్నది మరో చర్చ. ఆ విషయాన్ని పక్కన పెడితే.. తేజస్వి మాటల్ని ప్రస్తావిస్తూ.. ఒక ఆసక్తికర వ్యాఖ్య చేశారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి. పార్లమెంటులో ఏ బిల్లు మీద ఓటింగ్ జరిగినా తలుపులు మూస్తారని.. ఆ విషయం తేజస్వీకి తెలియదేమో అంటూ ఒకపెద్ద పాయింట్ చెప్పినట్లుగా రేవంత్ చేసిన వ్యాఖ్యల మీద మాత్రం చర్చ జరగాల్సిందే. ఎందుకంటే.. నిజాన్ని అబద్ధంతో కప్పేయాలని చూడటం తప్పే అవుతుంది. ఈ తీరును ప్రదర్శించిన వారు ఎవరైనా సరే..వారి తప్పుల్ని ఎత్తి చూపించాల్సిన అవసరం ఉంది.- స్టాలిన్ కి ఇచ్చి పడేసిన బాబు నిజమే..సీఎం రేవంత్ చెప్పినట్లు లోక్ సభలో ఏదైనా బిల్లుపై చర్చ జరిగి.. ఓటింగ్ జరిగే సమయంలో తలుపులు మూస్తారు. అలా అని తలుపులు మూసే తీరును తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లు (ఏపీ పునర్విభజన బిల్లు)వేళ జరిగిన ఘటనలతో మాత్రం పోల్చటం చరిత్రను తప్పుగా చెప్పటమే కాదు.. వాస్తవాల్ని వక్రీకరించటమే అవుతుంది. రాష్ట్ర విభజన జరిగి దగ్గర దగ్గర 12 ఏళ్లు అవుతున్న నేపథ్యంలో.. ఇప్పటితరానికి అప్పట్లో ఏం జరిగిందన్న దానిపై అవగాహన తక్కువ అవుతుంది. అదే సమయంలో మెమరీ తక్కువగా ఉండేవారు.. సీఎం రేవంత్ చెప్పిన మాటలు అక్షర సత్యాలుగా భావిస్తే తప్పులో కాలేసినట్లే అవుతుంది. - నా చావు కోరుతున్నారు...కేసీఆర్ హాట్ కామెంట్స్ ! ముందుగా లోక్ సభలో ఏదైనా బిల్లు ప్రవేశ పెట్టినప్పుడు.. ఓటింగ్ వేళలో తలుపులు మూస్తారు? అన్న సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు నూటికి నూరుపాళు నిజం. ప్రొసీజర్ ప్రకారం చూస్తే.. - సాధారణంగా బిల్లులను 'మౌఖిక ఓటింగ్' ద్వారా ఆమోదిస్తారు. కానీ, ఎవరైనా సభ్యులు ఈ పద్ధతిని వ్యతిరేకించి ఓట్లను రికార్డ్ చేయాలని కోరినప్పుడు (డివిజన్ అడిగినప్పుడు) మాత్రం స్పీకర్ పార్లమెంటు అంతటా డివిజన్ బెల్లును మూడున్నర నిమిషాల పాటు మోగేలా చేస్తారు.- ఫస్ట్ డే.. తమిళనాట చంద్రబాబు ప్రచారం ఇలా..! - ఆ సమయంలో ఎంపీలు ఎక్కడ ఉన్నా సభా ఛాంబర్ లోకి చేరుకోవాల్సి ఉంటుంది. బెల్ మోగడం ఆగిపోయిన వెంటనే, సభలోని అన్ని తలుపులను మూసివేస్తారు. ఆ తర్వాత ఎవరూ లోపలికి రావడానికి కానీ, బయటకు వెళ్లడానికి కానీ అనుమతి ఉండదు. - తలుపులు మూసిన తర్వాతే ఎంపీలు తమ సీట్లలో ఉన్న 'ఆటోమేటిక్ ఓట్ రికార్డింగ్' పరికరం ద్వారా అనుకూలంగా, వ్యతిరేకంగా, ఈ రెండింటికి సంబంధం లేకుండా తటస్థంగా ఓటు వేసే వీలుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రవేశ పెట్టిన ఏపీ పునర్విభజన బిల్లుపై ఓటింగ్ జరిగే వేళలో.. నాటి లోక్ సభలో ఏం జరిగింది అన్నది చూస్తే.. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు వాస్తవానికి ఎంత దూరంగా ఉన్నాయో అర్థమవుతుంది. ఇంతకూ ఆ బిల్లుపై ఓటింగ్ జరిగినప్పుడు ఏం జరిగిందన్నది చూస్తే.. - 2014 ఫిబ్రవరి 18న లోక్ సభలో ఏపీ పునర్విభజన బిల్లు ఆమోదం పొందే వేళలో చోటు చేసుకున్న పరిస్థితులు సాధారణం.. అత్యంత అరుదైనవిగా చెప్పాలి. సాధారణంగా తలుపులు మూసి వేయటం అనేది ఓటింగ్ నమోదు కోసం చేసే ప్రక్రియ. కానీ.. ఆ రోజు ప్రజాస్వామ్యానికి చీకటి రోజుగా పేర్కొనే విధంగా.. టీవీలో లైవ్ చర్చను నిలిపేసి.. ఓటింగ్ జరుగుతున్న సమయంలో లోక్ సభలో టీవీ ప్రత్యక్ష ప్రసారాన్ని నిలిపివేయటం లాంటి పరిణామాలుచోటు చేసుకున్నాయి. - ఒక విధంగా చెప్పాలంటే భారత పార్లమెంట్ చరిత్రలో అత్యంత వివాదాస్పద నిర్ణయాల్లో ఒకటిగా చెప్పాల్సిందే. ఆ తర్వాత అధికారులు సాంకేతిక లోపంగా చెప్పినా..విపక్షాలు మాత్రం నాటి అధికారపక్షం పక్కా వ్యూహంతో చేసిన బ్లాక్ అవుట్ అన్నది తెలిసిందే. ఆ సమయంలో గ్యాలరీలో ఉన్న ప్రేక్షకులను.. మీడియాను సైతం నియంత్రించటాన్ని మర్చిపోలేం. అంతేకాదు.. మైకులు విరగ్గొట్టం.. దాడులకు ప్రయత్నాలు జరగటం లాంటివి జరిగాయి. తీవ్ర ఉద్రిక్తతల మధ్య విడివిడిగా రికార్డు చేసే డివిజన్ పద్ధతిని పాటించకకుండా..కేవలం మౌఖిక ఓటింగ్ ద్వారానేబిల్లును ఆమోదించిన వైనాన్ని మర్చిపోకూడదు. వాస్తవం ఇలా ఉంటే.. అందుకు భిన్నంగా సీఎం రేవంత్ మాటలు ఉన్నాయని చెప్పాలి. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సరైనదా కాదా అన్నది ఇక్కడ చర్చ కానే కాదు. సీఎం రేవంత్ చెప్పినట్లుగా ప్రతి బిల్లు ఓటింగ్ వేళ లోక్ సభ లో అనుసరించే విధానాన్నే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు బిల్లుపై ఓటింగ జరిగినప్పుడుకూడా పాటించారన్నది అస్సలు నిజం కాదన్నది మర్చిపోకూడదు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలపై ఇప్పటివరకు ఏపీకి చెందిన ఏ ఒక్క రాజకీయ నేత కూడా మాట్లాడకపోవటం.. పెదవి విప్పకపోవటం చూస్తే.. ఏపీ రాజకీయ నేతలు.. ప్రజాప్రతినిధుల వ్యవహార శైలే భిన్నమన్న విషయం ఇట్టే అర్థమవుతుంది.

## అక్రమ తవ్వకాల నియంత్రణలో మధ్యప్రదేశ్ వైఫల్యంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ : రక్షిత జాతీయ అభయారణ్యం చంబల్ లో అక్రమంగా జరుగుతున్న ఇసుకతవ్వకాలను అడ్డుకోవడంలో విఫలమైన మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు శుక్రవారం ఆగ్రహం వ్యక్తం చేసింది. నిందితులపై విచారణ చేపట్టడంలో విఫలం కావడంతో, పారామిలటరీ బలగాలను మోహరించనున్నట్లు కోర్టుకు వెల్లడించడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడింది. మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల ఘోర వైఫల్యం కారణంగానే పర్యావరణ పరంగా సున్నితమైన ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు జరుగుతున్నాయని మండిపడింది. చంబల్ ఘరియల్ అభయారణ్యం ఈ మూడు రాష్ట్రాల పరిధిలోకి వస్తుంది. ఈ కేసును సుప్రీంకోర్టు సుమోటోగా స్వీకరించిన సంగతి తెలిసిందే. ఆ ప్రాంతంలో ఇసుక తవ్వకాలపై తరుచుగా వినియోగించే మార్గాల వెంబడి వాహనాలక కదలికలను పర్యవేక్షించేందుకు జిపిఎస్ వ్యవస్థను ఏర్పాటు చేయాలని జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది. అలాగే పైలెట్ ప్రాజెక్టుగా అభయారణ్యంలోని కీలక ప్రాంతాల్లో సిసిటివి కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ఈ ఫుటేజీలను నేరుగా జిల్లా మెజిస్ట్రేట్, పోలీస్ స్టేషన్లకు వెళ్లేలా చూడాలని తెలిపింది. ఏవిధమైన ఉల్లంఘన జరిగినా ఇసుక తరలింపు వాహనాలను జప్తు చేస్తామని, తిరిగి సుప్రీంకోర్టు అనుమతితోనే వాటిని విడుదల చేయడం సాధ్యమవుతుందని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ కేసు తదుపరి విచారణను మే 11కి వాయిదా వేసింది. ఏప్రిల్ 13న, జరిగిన పరిణామాల తీరు, గనుల తవ్వకం దారులపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం, నేరపూరిత కార్యకలాపాల్లో మధ్యప్రదేశ్ ప్రభుత్వ వైఫల్యాన్ని, సహకారాన్ని వెల్లడిస్తుందని పేర్కొంది.

## సమాఖ్య వ్యవస్థపై అతిపెద్ద దాడి : కనిమొళి



న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ ముసుగులో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులు సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న అతిపెద్ద దాడిగా డిఎంకె ఎంపి కనిమొళి విమర్శించారు. ఈ బిల్లుపై నిరసన వ్యక్తం చేస్తూ ప్రతిపక్షాలు శుక్రవారం నల్లరంగు దుస్తులను ధరించి లోక్ సభకు హాజరయ్యారు. పార్లమెంటులో మహిళా రిజర్వేజన్ బిల్లుపై చర్చ సందర్భంగా కనిమొళి మాట్లాడారు. నారీ శక్తి వందన అధినియమ్, 2023ని గురువారం రాత్రి గెజిట్ లో నోటిఫై చేయాలన్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శించారు. తాను కేవలం డిఎంకె ప్రతినిధిగానే కాకుండా, ఎన్నికల్లో తమ ఓట్లకు విలువ ఉండదని, పార్లమెంటులో తమ గొంతు నొక్కబడుతుందని వెల్లడించిన ఎనిమిది కోట్ల మంది ప్రజల ప్రతినిధిగా నిలబడతానని అన్నారు. కేంద్రం చర్య దిగ్భ్రాంతికరమని, పార్లమెంటులో ఈ బిల్లుపై చర్చ చేపడుతుండగా, నిన్న దీనిపై నోటిఫై చేయాల్సిన అవసరం ఏమిటని అన్నారు. ఈ సభ పట్ల కేంద్రానికి గౌరవం లేదా అని ప్రశ్నించారు. మహిళా రిజర్వేషన్ ముసుగులో ప్రవేశపెట్టిన మూడు కీలక బిల్లులు సమాఖ్య వ్యవస్థపై జరుగుతున్న అతిపెద్ద దాడి అని మండిపడ్డారు. జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడులో సంతానోత్పత్తి రేటు 1.6కి తగ్గిందని, తమ రాష్ట్రం జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిందని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది ప్రధానంగా దక్షిణాది రాష్ట్రాలకు ఇచ్చిన వాగ్దానమని అన్నారు. బిజెపి దాడిని ఎదిరించి, అభివృద్ధిలో ఈ ఐదు రాష్ట్రాలు ఆదర్శంగా నిలిచాయని అన్నారు. జనాభాను నియంత్రించాలన్న కేంద్ర ప్రభుత్వ పిలుపుకు కట్టుబడి ఉన్నామని అన్నారు. సంతానోత్పత్తి రేటు తగ్గిందని అన్నారు. 2001లో దక్షిణాది రాష్ట్రాల ప్రజల గొంతు విన్న ప్రభుత్వం అధికారంలో ఉందని, అన్యాయాన్ని పరిష్కరించాల్సిన అవసరం ఉందని అప్పటి పార్లమెంటు గ్రహించినందువలన మరో 24 ఏళ్ల గడువు ఇచ్చిందని అన్నారు. ఇప్పుడు సీట్లను 850కి ఎందుకు పెంచాలని ప్రశ్నించారు. జనాభా స్వరూపం మారిందని, పునర్విభజనకు 15 ఏళ్ల నాటి 2011 జనాభా లెక్కల డేటాను ఎందుకు వినియోగిస్తున్నారు. మాటలకు, చేతలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు.

## తల్లి, చెల్లిని గుర్తుచేసుకుని ఓటేయండి : మోడీ



న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ చట్ట సవరణలపై కీలకమైన ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ శుక్రవారం లోక్‌సభ ఎంపీలందరికీ ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దయచేసి మీ కుటుంబాల్లోని మహిళలను గుర్తుచేసుకుంటూ.. మీ మనస్సాక్షిగా ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయండి. శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ఈ చట్టం, మన దేశంలోని మహిళలకు న్యాయం చేయడానికి లభించిన ఒక గొప్ప అవకాశం. దయచేసి మన నారీశక్తికి కొత్త అవకాశాలను దూరం చేయవద్దు. ఈ సవరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందితే, అది మన దేశ మహిళలకు మరింత సాధికారతను కల్పించి, మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. చరిత్ర సృష్టించడానికి ఈ రోజు మనమందరం ఏకమవుదాం. దేశ జనాభాలో సగంగా ఉన్న భారతదేశ మహిళలు తమకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను పొందేలా చూద్దాం. ఇంట్లో ఉన్న మీ తల్లి, సోదరి, కుమార్తె, లేదా భార్యను దృష్టిలో ఉంచుకుని మీ మనస్సాక్షి చెప్పిన మాట విని మహిళా కోటా బిల్లుకు ఓటు వేయండి అని మోడీ ఎక్స్ పోస్టులు లోక్‌సభ ఎంపీలకు విజ్ఞప్తి చేశారు.

## సొంత పార్టీ నేతలపై రాఘవ్ చద్దా సెటైర్లు




ఢిల్లీ: పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల్లో మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌పై చర్చ కొనసాగుతోంది.అయితే, ఈ కీలక బిల్లలుపై చర్చ జరిగే సమయంలో సొంత పార్టీ నేతల గైర్హాజరుపై ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ సభ్యుడు రాఘవ్ చద్దా సెటైర్లు వేశారు. రాజ్యసభ ఉపనాయకుడి పదవి నుంచి నన్ను తొలగించారు. అయినా సరే మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్‌పై చర్చ జరుగుతుంటే సభకు నేను హాజరయ్యాను. మరి వాళ్లద్దరేరి అంటూ ఆప్ పార్టీ ప్రతినిధి, పార్టీ నూతన రాజ్య సభ ఉపనాయకుడిని ఉద్దేశిస్తూ వ్యాఖ్యానించారు. నా పార్టీకి చెందిన నాయకుడు, నా స్థానంలో కొత్త నియమితులైన ఉప నాయకుడు కూడా సభలో లేరు. ఆప్ ఇటీవల తొలగించబడిన ఉప నాయకుడిని నేను. నేను సభలోనే ఉన్నాను. నాకు మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు' అని అన్నారు. రాజ్యసభలో ఆప్ ఉప నాయకుడి పదవి నుంచి చద్దాను ఇటీవల తొలగించడంతో పాటు, సభలో ఆయన మాట్లాడే సమయాన్ని కూడా పార్టీ తగ్గించిందని ఆరోపణలు వచ్చాయి. ఈ నిర్ణయంపై పార్టీలో విభేదాలు ఉన్నాయన్న ఊహాగానాలకు ఈ పరిణామం ఆజ్యం పోసింది.

# రుతుపవనాల దగా?




ఒక్కోసారి కష్టాలు కూడబలుక్కుని వస్తాయంటారు. అసలే అమెరికా, ఇజ్రాయెల్ దురాక్రమణ యుద్ధాలతో ఏటికి ఎదురీదుతున్న ప్రపంచంపై ఈసారి ప్రకృతి కూడా పగబట్టినట్టు కనబడుతోంది. రాగల కాలంలో వాతావరణ పరిస్థితుల గురించి భారత వాతావరణ విభాగం(ఐఎండీ), ప్రపంచ వాతావరణ శాస్త్రవేత్తలు ప్రకటించిన అంచనాలు భయపెడుతున్నాయి. భూమధ్యరేఖ వద్ద పసిఫిక్ మహాసముద్ర జలాల్లో అత్యంత తీవ్రమైన ఎల్ నినో ఏర్పడే అవకాశం ఉన్నందువల్ల ఉష్ణోగ్రతలు భారీగా పెరగటంతోపాటు అనూహ్యమైన వాతావరణ పరిస్థితులు ఏర్పడతాయని ప్రపంచ వాతావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించగా, మన దేశంలో రుతుపవనాలు బలహీనపడి సాధారణంకన్నా తక్కువ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ ప్రకటించింది. ప్రైవేటు వాతావరణ సంస్థ స్కైమెట్ సైతం ఇదేవిధంగా చెబుతోంది. వైద్య పరిభాష మాదిరే వాతావరణానికి సంబంధించిన పరిభాష కూడా సామాన్యులకు కొరుకుడు పడదు. 'సాధారణంకన్నా తక్కువ' వర్షపాతం ఉంటుందంటే-- తీవ్ర కరవు పరిస్థితులు ఏర్పడతాయని. మన దేశంలో 60 శాతంమంది రైతులు ఖరీఫ్ సీజన్‌లో పూర్తిగా రుతుపవనాల వర్షాలపైనే ఆధారపడతారు. శాస్త్రవేత్తల అంచనా నిజమైతే ఇప్పటికే అనేకచోట్ల వడగళ్లుపడి, వర్షాలు కురిసి నష్టపోయిన రైతులకు ఇది సహజంగానే గోరుచుట్టుపై రోకటి పోటువంటి దవుతుంది. ఒకప్పుడు 'వాన రాకడ... ప్రాణం పోకడ' ఎవరికీ తెలియదనేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. కనీసం మూడురోజులముందే వాన ఎక్కడెక్కడ పడే అవకాశం ఉన్నదో, దాని తీవ్రత ఎలావుంటుందో అంచనా వేస్తున్నారు. తుపాన్లు, ఉప్పెనలు, సునామీలు వంటివి ముందస్తుగా పసిగట్టి వాటివల్ల కలిగే నష్టాన్ని కనిష్ఠ స్థాయికి ఉంచగలుగుతున్నారు. అలాగని అన్నీ కచ్చితంగా చెప్పటం ఇంకా సాధ్యపడటం లేదు. ప్రకృతిని అంచనా వేయటం జూదంలాంటిది. అది అర్థమైనట్టే కనబడుతుంది. తీరా కొన్ని సందర్భాల్లో అందుకు విరుద్ధంగా ప్రవర్తిస్తుంది. అలాగని ఏమరుపాటుతో ఉంటే ముంచేస్తుంది. అందుకే సమస్యలొస్తాయన్న అంచనాలతో ముందస్తు చర్యలు ఎప్పుడూ తప్పనిసరవుతాయి. అయితే ప్రస్తుత అంచనాలు ప్రాథమికమైనవి. వచ్చే నెలాఖరు నాటికి మరికొంత స్పష్టత వస్తుంది. ఎల్ నినో ఏర్పడటానికీ, రుతుపవనాలు బలహీనపడటానికీ మధ్య బలమైన సంబంధం ఉంది. గత 70 ఏళ్లలో 17 సార్లు ఎల్ నినో ఏర్పడితే అయిదుసార్లు సాధారణం లేదా అంతకన్నా ఎక్కువ వర్షాలు కురిశాయి. మిగిలిన సంవత్సరాల్లో తక్కువ వర్షపాతమే నమోదైంది. గ్రామీణ భారతంలో మెజారిటీ ప్రజానీకం వ్యవసా యంపై ఆధారపడతారు. అందువల్లే వర్షాలుపడక కరువుకాటకాలు ఏర్పడితే దాని ప్రభావం తీవ్రంగా ఉంటుంది. ఆంధ్రప్రదేశ్‌వంటి ఒకటి రెండు రాష్ట్రాల్లో వానలు లేకపోవడం లేదా అకాల వర్షాలు పడటం కారణంగా పంటలు దెబ్బతిన్నాయిగానీ... దేశవ్యాప్తంగా గత రెండేళ్లుగా వర్షపాతం బాగానే ఉంది. సాగు దిగుబడి పెరిగింది. ఆహార ధరలు అదుపులో ఉన్నాయి. అందువల్లే రిజర్వ్‌బ్యాంకు వడ్డీరేట్లు తగ్గించింది. కానీ ఇదంతా తారుమారైతే ఆహార ద్రవ్యోల్బణం పెరిగి, వడ్డీరేట్లు మళ్లీ పైపైకి పోతాయి. నిజానికి ఇరాన్ యుద్ధంవల్ల ఇప్పటికే ఆ పరిస్థితి ఉంది. మన దేశానికి సంబంధించి కేవలం ఎల్ నినో ఒక్కటే నిర్ణాయక శక్తి కాదు. హిందూమహాసముద్రంలో పశ్చిమ(ఆఫ్రికా వైపు), తూర్పు(ఇండొనేసియా వైపు) ప్రాంతాలమధ్య ఉండే ఉష్ణోగ్రతల వ్యత్యాసం వల్ల అనుకూల, ప్రతికూల, తటస్థ ద్విధ్రువ (డైపోల్) స్థితులు ఏర్పడవచ్చు. అనుకూల స్థితి ఎల్ నినోవల్ల ముందుకు కదల్లేని రుతుపవనాలకు బలం చేకూర్చి భారత్ వైపు వచ్చేలా చేస్తుంది. మిగిలిన రెండూ అందుకు భిన్నమైన ఫలితాలనిస్తాయి. దానికితోడు యురేసియా ప్రాంతంలో ఈసారి మంచుకవచం తక్కువుందంటున్నారు. దాన్ని పరిగణనలోకి తీసుకుంటే రుతుపవనాలు మెరుగ్గానే ఉంటాయనుకోవచ్చు. ఏదేమైనా ఈసారి రుతుపవనాలపై ఏ ప్రభావాలు బలంగా పనిచేస్తాయో, వాటి ఫలితాలెలా ఉంటాయో పెద్ద సస్పెన్స్. అంతా సవ్యంగా ఉండాలని కోరుకోవటం మినహా ఎవరైనా చేయగలిగిందేమీ లేదు.

# డీ-లిమిటేషన్.. హైబ్రిడ్ పరిష్కారం!

దేశ రాజకీయ దిశను, రాష్ట్రాల మధ్య అధికార సమతుల్యతను శాసించే పెనుమార్పు కానున్నది. జనాభా ప్రాతిపదికన ప్రాతినిధ్యం కల్పించాలనే రాజ్యాంగ సూత్రానికి, అభివృద్ధి చెందిన రాష్ట్రాల రాజకీయ ఉనికికి మధ్య జరుగుతున్న ఈ పోరాటంలో 'మధ్యేమార్గం' వెతకాల్సిన బాధ్యత నేటి నాయకత్వంపై ఉంది. కేంద్రం లెక్కల ప్రకారం ఇప్పుడున్న పార్లమెంట్ సీట్లు 543ను 50 శాతం పెంచుతూ 850కి తేబోతున్నది. అందులో కేంద్రపాలిత ప్రాంతాలకు 35 సీట్లు కేటాయించింది. ఇక రాష్ట్రాలకు 815 సీట్లు దక్కనున్నాయి. అయితే, ఏ ప్రాతిపదికన ఈ సీట్లను పెంచుతున్నారనే విషయం స్పష్టంగా చెప్పడం లేదు. ఒక పక్క ఎంపీ సీట్లను 1971లో జరిగిన జనాభా లెక్కన ప్రకారం డీలిమిటేషన్ చేశారు. ఆ తర్వాత ఎలాంటి మార్పులు చేయలేదు. 2011లో జనాభా లెక్కలు జరిగినా.. ఆ తర్వాత జనాభా ఎన్యూమరేషన్ జరగనేలేదు. 2026లో జనాభా లెక్కించే ప్రక్రియ మొదలుకానున్న సమయంలోనే ఈ డీలిమిటేషన్ తీసుకురావడమే అందరినీ ఆశ్చర్యానికి గురిచేస్తోంది. అందులోనే మహిళా బిల్లును తెస్తా మనడం వల్ల గందరగోళంగా మారింది. కేంద్రం నియోజక వర్గాల సంఖ్య పెంచాలన్న ఉద్దేశం సరైనదే.. కానీ, అవలంబిస్తున్న విధానంపైనే దక్షిణాది రాష్ట్రాల్లో వ్యతిరేకత వస్తున్నది.

### డీలిమిటేషన్ అవసరమే.. కానీ,

1950లో ఒక ఎంపీ దాదాపు 5 లక్షల నుంచి 7.5 లక్షల మందికి ప్రాతినిధ్యం వహించేవారు. ఇప్పుడు అది ఏకంగా కొన్ని నియోజకవర్గాల్లో 30 లక్షలకు మించి పోయింది. దీనివల్ల ఓటరు ప్రయోజనాలకు గండిపడుతున్నది. ఒకవేళ జనాభా ప్రాతిపదికను మాత్రమే కొలమానంగా తీసుకుంటే అభివృద్ధి చెందుతున్న లేదా జీడీపీ ఎక్కువగా ఉన్న రాష్ట్రాల ప్రయోజనాలకు ఇప్పుడు కాకున్నా.. భవిష్యత్తులో నష్టం వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. అందుకే దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా ఖండిస్తున్నారు. తమిళనాడు, కర్ణాటక సీఎంలు ఫెడరల్ స్ఫూర్తికి పూర్తిగా విఘాతమని ప్రకటించారు. కానీ, విధానంలో మార్పులను సూచించలేదు. ఏపీ సీఎం చంద్రబాబు దక్షిణాదిలో వృద్ధుల జనాభా పెరుగుతున్నదని.. డివిడెండ్‌లా కేంద్రం గ్రాంట్ ఇవ్వాలని మాత్రం సూచించా రు. అయితే, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం




హైబ్రిడ్ విధానాన్ని ప్రొ-రేటా పద్ధతిలో విభజన చేయవచ్చని విశ్లేషించారు.. కేంద్రం డీలిమిటేషన్ ప్రకారం ఉదాహరణకు 100సీట్లు పెంచాలని అనుకుంటే అందులో 50 శాతం 50 సీట్లు జనాభా ఆధారంగా పెంచాలి. మిగతా 50సీట్లు ఆదాయం వస్తున్న రాష్ట్రాలకు మాత్రమే పెంచాలి. దీనివల్ల ఆదాయం వస్తున్న రాష్ట్రాలకు చట్టసభల్లో తగిన గౌరవం కల్పించినట్టు అవుతుంది. లేదంటే ఉత్తరాదిలోని నాలుగైదు రాష్ట్రాల మద్దతు ఉంటే చాలు.. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి వస్తే, దక్షిణాది రాష్ట్రాల గొంతు పార్లమెంట్‌లో అరణ్య రోదనగానే మిగిలే ప్రమాదం ఉన్నది.

### ఫెడరల్ స్ఫూర్తికి 'విప్' విఘాతం

కేంద్రం చేస్తున్న వాదన ప్రకారం.. ఉత్తరాది అయినా, దక్షిణాది అయినా ఆయా రాష్ట్రాల్లో ఉన్న సంఖ్యలో 50 శాతం పెరుగుతుంది.. దానివల్ల నష్టమేంటన్న ప్రశ్నలు వస్తున్నాయి. కానీ, చట్టసభల్లో ప్రాతినిధ్యం ఒక్కటే కాదు.. నియోజకవర్గాల నిధులు సహా ఎన్నో విషయాల్లో భారీ మార్పులు జరుగుతాయి. అందులో దక్షిణాదికి తీవ్ర నష్టం జరిగే ప్రమాదం ఉన్నది. ముఖ్యంగా ఏదైనా బిల్లు విషయంలో అధికార పార్టీ చెప్పిందే ఎంపీలు చేయాల్సి వస్తుంది. సభ్యులు ఎక్కువ ఉన్న ఉత్తరాదికే ఏ పార్టీ అయినా ప్రాధాన్యం ఇవ్వక తప్పదు.. అది అధికారంలో ఉన్నదైనా, ప్రతిపక్షంలో ఉన్నదైనా 'ఓట్ పోలరైజేషన్' రాజకీయాలకే మక్కువ చూపిస్తారు. దానివల్ల అనివార్యంగా దక్షిణాది ప్రయోజనాలకు తూట్లు పడక తప్పదు. రాష్ట్ర ప్రయోజనాలకు మరో ముఖ్యమైన అడ్డంకి 'విప్'.. మనదేశంలో దక్షిణాది ప్రజల సంశయాలు పోగొట్టాలంటే ప్రతి బిల్లుకు విప్ జారీ చేసే సంస్కృతిని కేంద్ర ప్రభుత్వమే పక్కనబెట్టాలి. ముఖ్యమైన బిల్లులకు మాత్రమే విప్ జారీ చేయాలి. ఫలితంగా ప్రాంతీయ అసమానతలకు కారణమయ్యే బిల్లుల విషయంలో ఎంపీలు స్వతంత్రంగా నిర్ణయం తీసుకుంటారు. వాళ్లు దొంగ ఓటు వేయాల్సిన అవసరం లేదు.. ప్రాంతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటున్నామని బహిరంగంగా ఓటు వేయాలి. దీనివల్ల దక్షిణాది ప్రయోజనాలకు భవిష్యత్తులోనూ నష్టం జరగకుండా ఉంటుంది.

### 'హైబ్రిడ్' ఫార్ములా.. 50:25:25

ఈ సంక్షోభాన్ని పరిష్కరించడానికి కేవలం జనాభాను మాత్రమే ప్రాతిపదికగా తీసుకోకుండా శాస్త్రీయమైన వెయిటేజీ విధానం అమలు చేయాలి.. అంటే జనాభా ప్రాతిపదికన పెంచే సీట్లను 50 శాతానికి పరిమితం చేయాలి. దేశాభి వృద్ధికి నిధులు సమకూరుస్తున్న రాష్ట్రాలను ప్రోత్సహించడానికి 25 శాతం సీట్లు కేటాయించాలి. సామాజిక అభివృద్ధిని కూడా దృష్టిలో పెట్టుకుని విద్య, ఆరోగ్యం, జనాభా నియంత్రణలో రాణించిన రాష్ట్రాలకు గుర్తింపుగా మిగిలిన 25 శాతం సీట్లు కేటాయించాలి. ఈ పద్ధతి వల్ల ఉత్తర-దక్షిణ రాష్ట్రాల మధ్య సీట్ల పంపిణీలో సమతుల్యత ఏర్పడుతుంది. అంతే కాకుండా మిగితా రాష్ట్రాలు కూడా అభివృద్ధి చెందుతున్న రాష్ట్రాలను స్ఫూర్తిగా తీసుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది. డీ-లిమిటేషన్ అనేది ఉత్తర-దక్షిణ విద్వేషాలకు దారితీయకుండా, అందరినీ కలుపుకుపోయే 'టీమ్ ఇండియా' స్ఫూర్తితో జరగాలి. అంకెలు పెరగడం ముఖ్యం కాదు, ఆ అంకెల వెనుక ఉన్న ప్రజల ఆశయాలకు న్యాయం జరగడం అన్నింటికంటే ముఖ్యమని నాయకులు గుర్తించాలి. రాజకీయ ప్రయోజనాల కంటే దేశ సమగ్రతే మిన్న అని భావించినప్పుడే ఈ క్లిష్టమైన సమస్యకు పరిష్కారం లభిస్తుంది.

# ఎంపీ సీట్ల మధ్య అసమతుల్యత.. దేశ ఐక్యతకు భంగం!


కేంద్రంలో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బీజేపీ అనుసరిస్తున్న పలు విధానాల వలన దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య దూరం రోజురోజుకూ పెరిగిపోతున్నది. ప్రధానంగా వస్తువులపై పన్ను సేకరణ మొత్తాలను ఒకే గొడుగుకిందికి తీసుకొచ్చిన జీఎస్‌టీ విధానం 101 రాజ్యాంగ సవరణ ద్వారా 2016 సంవత్సరం నుండి అమలులోకి వచ్చినది. ఇప్పటికే ఈ పన్ను సేకరణ మొత్తాలను వివిధ రాష్ట్రాలకు చేస్తున్న పంపిణీలో వ్యత్యాసాలు ఉన్నాయి.. దీంతో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రమైన అసంతృప్తికి గురి అవుతున్నాయి. మరోవైపు నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజనను 2011 జనాభా ప్రాతిపదికగా చేయడంతో పుండు మీద కారం చల్లినట్టు దేశ ఉత్తర, దక్షిణ రాష్ట్రాల మధ్య అగాథం ఏర్పడ డానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించినట్టు అయింది.

### తాజా డీలిమిటేషన్ మూలం..

రాజ్యాంగంలోని 82 (170) ఆర్టికల్ చట్టం ద్వారా దేశంలో నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ మొదటిసారి 1951 జనాభా గణాంకాల ఆధారంగా చేపట్టారు.. 1952లో 489 లోకసభ స్థానాలను ప్రకటించారు. రెండోసారి 1963లో 489 నుండి 522కు పెంచుతూ విభజన జరిగింది. ఇక మూడవ పర్యాయం 1973లో 522 నుండి 545 పార్లమెంటు సభ్యుల స్థానాలుగా పెరిగాయి. అధిక జనాభా కలిగిన రాష్ట్రాలు అధిక ప్రయోజనం పొందనున్నాయని, అలా పొందకుండా నిరోధించడానికి చట్ట సవరణ ద్వారా డీలిమి టేషన్ ప్రక్రియను నిలిపివేశారు.. తిరిగి 1986 ఆర్టికల్ 84 సవరణ ద్వారా నియోజకవర్గాల డీలిమిటేషన్ పునర్విభజన ప్రక్రియను 2026 వరకు వాయిదా వేశారు. కాబట్టి ఈ సంవత్సరం జనాభాను అనుసరించి నియోజకవర్గాల డీలి మిటేషన్ జరగబోతున్నది.

### రాజుకోనున్న అసంతృప్తి..

ఈ నేపథ్యంలో దేశ ఉత్తర దక్షిణ రాష్ట్రాల మధ్య జనాభా ఉత్పత్తి వృద్ధి రేటులో గణనీయంగా హెచ్చు తగ్గులు చోటు చేసుకున్నాయి. ఈ కారణంగా ఏ క్షణంలోనైనా అసంతృప్తి భగ్గున మండడానికి సిద్ధంగా వుంది. 2026లో వివిధ రాష్ట్రాల జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగితే అగ్నికి ఆజ్యం పోసినట్టు అవుతుంది. ఈ వెలుగులో ప్రధాన కార్యకారణాలను పరిశీలించాల్సి ఉంది. అందులో ప్రధానమైనది రాష్ట్రాల మధ్య ౧ఖీ=




(౧శ్మీశ్రీ టవతీఅశ్రీ్‌ఱఎ ౯్‌వ) సంతాన ఉత్పత్తి వృద్ధి నిష్పత్తి క్రమాన్ని అవగతం చేసుకోవాలి.

### దక్షిణాది రాష్ట్రాలకు శాపం

అక్షరాస్యత ఉన్నత చదువులు, కుటుంబ సంక్షేమం అభివృద్ధి తద్వారా సమాజ వృద్ధి పెంపొందడం వలన దక్ష ణాదిలో జనాభా తగ్గిపోయినది. ప్రజలు వస్తు సేవలను వినియోగించుకోవడం ద్వారా అధిక వస్తు సేవల పన్నులు చెల్లిస్తున్నారు. ఇదే కాలంలో అటు ఉత్తర భారత రాష్ట్రాలలో నిర క్షరాస్యత, వెనుకబాటు మూలంగా అధిక జనాభా ఉంది. జనాభా నిష్పత్తి ఆధారంగా జీఎస్టీ సంపద పంపిణీలో అధిక నిధులను దేశ ఉత్తర రాష్ట్రాలు పొందుతున్నవి. జనాభా తక్కువ ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ నిధుల పంపిణీ జరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం నిధుల పంపిణీలోనూ, నియోజకవర్గాల పునర్విభజనలోనూ వివక్ష కొనసాగడం తద్వారా రానున్న కాలంలో దక్షిణాది రాష్ట్రాలకు శాపంగా పరిణమించనున్నది. దక్షిణాదికి చెందిన ఆయా రాష్ట్రాలలోని అధికార, విపక్ష పార్టీలన్నీ తాత్కాలిక ప్రయోజనాలను పక్కనపెట్టి ఏకం కావలసిన తరుణం ఆసన్నమైనది.

### దక్షిణాది పిల్లిమెడలో గంట..

ఉత్తర భారతంలో విస్తరించిన బీజేపీ, దక్షిణాదిలో ఎలాగైనే సరే.. జండా ఎగరవేయాలని తహతహలాడుతున్నది. అందులో భాగంగానే ఎన్నికల సంఘం ద్వారా రాష్ట్రాలలో "సర్" అమలు పరుస్తున్నది. దీని ద్వారా ఎన్నికల సంఘం దేశంలో ముందు ఎప్పుడూ లేనంత తీవ్ర విమర్శలను వివిధ రాజకీయ పార్టీల నుంచి ఎదుర్కొంటున్నది. ప్రస్తుత రాజకీయ వాతావరణంలో దక్షిణాది రాష్ట్ర ప్రభుత్వాల పిల్లి మెడలో గంట ఎవరు కడతారో..? ఎదిరి చూడవలసి ఉన్నది.

### దూరం పెరిగితే ఐక్యతకు ప్రమాదం!

ఇప్పటికే ఆయా రాష్ట్రాల లోకసభ స్థానాలు మొత్తం 850 వరకు పెరగనున్నాయని తెలుస్తున్నది. అంటే రాష్ట్రాలలో గణనీయంగా లోకసభ స్థానాలు పెరగనున్నాయి. దక్షిణాది రాష్ట్రాలలో కొద్దో గొప్పో పెరగనున్నాయి.. ఈ పరిస్థితులను రాజకీయ పార్టీలు రానున్న ఎన్నికలలో తమ ప్రధాన అస్త్రంగా ఉపయోగించుకోవడానికి, ఇప్పటినుండే కారాలు, మిరియాలు నూరుతున్నాయి. ఒకవైపు 2011 జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజన లోకసభ సమావేశాలలో ప్రవేశ పెట్టే బిల్లును లోకసభ సభ్యులకు చేర వేశారు. మరోవైపు 2026 జనాభా ఆధారంగా 33 శాతం మహిళా రిజర్వేషన్లు కల్పిస్తామని సదరు బిల్లులో చేర్చారు. రానున్న కాలంలో దేశంలో ఉత్తర దక్షిణాది రాష్ట్రాల మధ్య దూరం పెరగడమే కాకుండా, దేశ ఐక్యతకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉన్నది.

# సమంత కెరీర్ గ్రాఫ్..గ్యాప్!





ఏ మాయ చేసావే అంటూ అడుగుపెట్టిన సమంత అనతి కాలంలోనే అగ్ర హీరోయిన్‌గా ఎదిగారు. కెరీర్ ఆరంభంలో అమ్మడి ప్రయాణం ఒక ప్రభంజనంలా సాగింది. మహేష్ , పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ వంటి అగ్ర హీరోలందరి సరసన నటించి గోల్డెన్ లెగ్ గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుతో పాటు తమిళంలోనూ వరుస విజయాలు సాధిస్తూ సౌత్ ఇండియాలోనే అత్యధిక పారితోషికం తీసుకునే కథానాయికలలో ఒకరిగా సత్తా చాటారు. ఆ సమయంలో ఆమె కెరీర్ గ్రాఫ్ నిరంతరం ఎదుగుతూనే ఉంది. అయితే వ్యక్తిగత జీవితంలో చోటుచేసుకున్న పరిణామాలు సమంత వృత్తిపరమైన వేగాన్ని ప్రభావితం చేసాయి అన్నది కాదనలేని నిజం. వివాహం తర్వాత కూడా ఆమె-రంగస్థలం-, మజిలీ, ఓ బేబీ వంటి చిత్రాలతో నటనలోని వైవిధ్యాన్ని నిరూపించు కున్నారు. కానీ వైవాహిక జీవితంలో విడిపోవడం , ఆ తర్వాతి కాలంలో ఎదురైన ఆరోగ్య సమస్యలు ఆమెను సినిమాలకు కొంతకాలం దూరం చేశాయి. మయోసైటిస్ వ్యాధి వల్ల శారీరకంగా, మానసిక సిద్ధంగా బలపడటానికి ఆమె కావాలనే సినిమాలకు సుదీర్ఘ విరామం ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే సెకెండ్ ఇన్నింగ్స్ ప్రారంభించిన తర్వాత సమంత కేవలం వెండితెరకే పరిమితం కాకుండా డిజిటల్ మాధ్యమంపై దృష్టి సారించారు. ది ఫ్యామిలీ మ్యాన్ 2 సిరీస్‌తో జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్న అమ్మడు అటుపై తన కెరీర్ పంథాను మార్చుకున్నారు. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథా బలమున్న లేడీ ఓరియెంటెడ్ చిత్రాలను ఎంచుకోవడం మొదలుపెట్టారు. యశోద, శాకుంతలం వంటి ప్రయత్నాలు ఆ కోవలోకి చెందినవే అయినా అవి ఆశించిన స్థాయిలో బాక్సాఫీస్ వద్ద విజయం సాధించలేకపోయాయి. గత మూడేళ్ల కాలంలో సమంత కెరీర్ గ్రాఫ్‌లో స్పష్టమైన గ్యాప్ కనిపిస్తోంది. ఆమె తన సొంత నిర్మాణ సంస్థ ట్రాలాల మూవింగ్ పిక్చర్స్ ప్రారంభించి 'మా ఇంటి బంగారం' వంటి సినిమా ఇంకా షూటింగ్ దశలోనే ఉంది. ప్రస్తుతం సమంత ఎంపిక చేసిన ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. సమంత తన వ్యక్తిగత జీవితానికి , వృత్తికి మధ్య సమతుల్యత సాధించే క్రమంలోనే ఈ స్థాయిలో గ్యాప్ తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. రాజ్ నిడిమోరుతో వివాహం తర్వాత ఆమె వ్యక్తిగత జీవితం మళ్లీ స్థిరపడినట్లు కనిపిస్తున్నా? సినీ కెరీర్ విషయంలో మాత్రం ఆమె ఇంకా పాత వైభవం కోసం వేచి చూడాల్సి వస్తోంది. ఒకప్పుడు ఏడాదికి మూడు నాలుగు సినిమాలు చేసే స్థాయి నుండి ఇప్పుడు ఒక్క సినిమా విడుదల కోసం అభిమానులు ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం సమంత సెకండ్ ఇన్నింగ్స్‌లో క్వాంటిటీ కంటే క్వాలిటీ కే ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఆమె నిర్ణయాలు చెబుతున్నాయి. సామ్ ఆరంభంలో కమర్షియల్ స్టార్‌గా వెలిగిపోయారు. కానీ నేడు ఒక పరిణతి చెందిన నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక మార్గాన్ని నిర్మించుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ గ్యాప్ తర్వాత ఆమె చేసే సినిమాలు పూర్వ వైభవాన్ని తెచ్చిపెడతాయా ? లేదా? అన్నది ఆసక్తికరంగా మారింది. కెరీర్ సెకండ్ హాఫ్‌లో ఆమె తీసుకోబోయే నిర్ణయాలే భవిష్యత్తులో ఆమె స్థానాన్ని డిసైడ్ చేస్తాయన్నది కాదనలేని నిజం.

# నెట్‌ఫ్లిక్స్‌తో నిఖిల్ 'స్వయంభు' డీల్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్!






టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ కార్తికేయ 2 తో పాన్ ఇండియా హీరోగా మారిపోయారు. ఇప్పుడు 'స్వయంభు' అనే భారీ పీరియాడిక్ డ్రామాతో మన ముందుకు వస్తున్నాడు. ఈ సినిమా డిజిటల్ రైట్స్ విషయంలో నెట్‌ఫ్లిక్స్ ఒక మైండ్ బ్లోయింగ్ ఆఫర్ ఇచ్చింది. థియేటర్ కలెక్షన్లను బట్టి ఓటీటీ రేటును నిర్ణయించే ఈ సరికొత్త ఒప్పందం ఇప్పుడు టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఈ డీల్ వల్ల నిర్మాతలకు లాభమా లేక నష్టమా? అసలు ఈ కొత్త ట్రెండ్ వెనుక ఉన్న మర్మమేంటో ఇప్పుడు చూద్దాం. బాక్సాఫీస్ వసూళ్లే ఓటీటీ ధర:

నిఖిల్ హీరోగా భరత్ కృష్ణమాచారి తెరకెక్కిస్తున్న 'స్వయంభు' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. సాధారణంగా ఒక సినిమా రిలీజ్‌కు ముందే ఓటీటీ హక్కులు భారీ ధరలకు అమ్ముడవుతుంటాయి. కానీ, ఈ సినిమా కోసం నెట్‌ఫ్లిక్స్ ఒక వినూత్నమైన ఆఫర్‌ను నిర్మాతలకు ఇచ్చిందట. ఇక ఈ చిత్రం థియేటర్లలో ఎంత 'నెట్ కలెక్షన్' సాధిస్తుందో, అందులో సరిగ్గా 50 శాతం మొత్తాన్ని డిజిటల్ రైట్స్ కింద చెల్లిస్తారట. అంటే బాక్సాఫీస్ వద్ద సినిమా ఎంత పెద్ద హిట్ అయితే, ఓటీటీ సంస్థ నుండి అంత ఎక్కువ సొమ్ము నిర్మాతలకు అందుతుందన్నమాట ఓటీటీల రూటు మార్చిన నష్టాలు: గతంలో హీరో క్రేజ్‌ను బట్టి కళ్లు మూసుకుని కోట్ల రూపాయలు కుమ్మరించిన ఓటీటీ సంస్థలు, ఇప్పుడు రూటు మార్చాయి. భారీ రేట్లకు కొన్న సినిమాలు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఆశించిన స్థాయిలో వ్యూస్‌ను రాబట్టలేకపోవడంతో ఓటీటీ దిగ్గజాలు నష్టాల్లో కూరుకుపోయాయి. అందుకే ఇప్పుడు 'పర్ఫార్మెన్స్ క్లాజ్' అనే పద్ధతిని తీసుకొచ్చాయి. ఇక థియేటర్లలో ఏ సినిమాకైతే జనం బ్రహ్మరథం పడతారో, అదే సినిమాకు ఓటీటీలోనూ మంచి ఆదరణ ఉంటుందని నెట్‌ఫ్లిక్స్ గట్టిగా నమ్ముతోంది. అందుకే ఈ 'సగం కలెక్షన్ల' ఆఫర్ తెరపైకి వచ్చింది. చాశ్రీంశీ =ముఃు - నిజమే అయితే అది ప్రభంజనమే! టాలీవుడ్‌లో కొత్త మార్పుకు శ్రీకారం: ఈ సరికొత్త ఒప్పందం టాలీవుడ్‌లో ఒక కొత్త ట్రెండ్‌కు దారితీసేలా కనిపిస్తోంది. ఇది నిర్మాతలకు ఒక రకమైన రిస్క్ అయినప్పటికీ, సినిమా కంటెంట్‌పై గట్టి నమ్మకం ఉంటే మాత్రం జాక్‌పాట్ కొట్టినట్లే. ఒకవేళ బాక్సాఫీస్ వద్ద సినిమా 100 కోట్లు వసూలు చేస్తే, ఓటీటీ నుండి అదనంగా మరో 50 కోట్లు వచ్చే అవకాశం ఉంటుంది. ఇక ఈ మోడల్ సక్సెస్ అయితే భవిష్యత్తులో చిన్న, పెద్ద అనే తేడా లేకుండా ప్రతి సినిమాకు 'థియేట్రికల్ హిట్' అనేది ఓటీటీ బిజినెస్‌ను శాసించే ప్రధాన అంశంగా మారుతుంది.

'స్వయంభు' పై పెరుగుతున్న అంచనాలు: సంయుక్త మీనన్, నభా నటేష్ వంటి ముద్దుగుమ్మలు నటిస్తున్న ఈ చిత్రానికి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. త్వరలోనే చిత్ర యూనిట్ రిలీజ్ డేట్‌ను ప్రకటించే అవకాశం ఉంది. కంటెంట్ బాగుంటే ఆడియన్స్ ఎలాగూ ఆదరిస్తారు, తద్వారా ఓటీటీ రేటు కూడా పెరుగుతుందనే ధీమాతో చిత్ర యూనిట్ ఉన్నట్లు తెలుస్తోంది. మరి నిఖిల్ తన 'స్వయంభు'తో బాక్సాఫీస్ వద్ద ఎలాంటి మ్యాజిక్ చేస్తాడో, నెట్‌ఫ్లిక్స్‌ను ఎంత మేరకు లాభాల్లోకి నెడతాడో వేచి చూడాలి. ఇక మొత్తానికి ఈ డీల్ మాత్రం ఇండస్ట్రీలో ఒక పెద్ద సెన్సేషన్!



# రాకా: బన్నీ ప్లానే వేరు.. అప్పుడే ట్రెండ్ సెట్టర్ గా..






ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ మరోసారి తన లుక్ తోనే సంచలనం సృష్టిస్తున్నారు. పుష్ప 2 వంటి భారీ విజయానంతరం ఆయన నుంచి వస్తున్న కొత్త ప్రాజెక్ట్ రాకా ఇప్పటికే హాట్ టాపిక్ గా మారింది. టైటిల్ పోస్టర్ విడుదలతో సినిమాపై అంచనాలు ఒక్కసారిగా పెరిగాయి. రాకా ఫస్ట్ లుక్ ను సాధారణంగా విడుదల చేయకుండా, ప్రత్యేకంగా ప్లాన్ చేయడం విశేషం. పోస్టర్ లో డార్క్ అండ్ ఇంటెన్స్ కలర్ టోన్‌తో మేకర్స్ కొత్త ప్రపంచాన్ని చూపించే ప్రయత్నం చేశారు. హీరో లుక్ ను పూర్తిగా రివీల్ చేయకపోయినా, బ్యాక్ డ్రాప్ లో కనిపించే ఎలిమెంట్స్.. సినిమా భారీ యాక్షన్ డ్రామాగా ఉండబోతుందని క్లారిటీ ఇస్తున్నాయి. రాకా అనే టైటిల్ కూడా మాస్ ఫీల్ ను కలిగిస్తూ, సినిమాలో ఉన్న రగ్డ్ ఎమోషన్ ను హైలైట్ చేస్తోంది. ఇక ప్రాజెక్ట్ లో అత్యంత చర్చనీయాంశంగా మారింది అల్లు అర్జున్ లుక్. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం.. సినిమాలో ఆయన సగం మనిషి సగం తోడేలు తరహా గెటప్ లో కనిపించబోతున్నారని టాక్ వినిపిస్తోంది. ఇది కేవలం మేకోవర్ మాత్రమే కాకుండా, కథలో కీలకమైన అంశంగా ఉండబోతుందని టాక్. ఆ కాన్సెప్ట్ ద్వారా దర్శకుడు అట్లీ కుమార్ మరోసారి కొత్త ప్రయోగానికి సిద్ధమయ్యారని తెలుస్తోంది. ఆ లుక్ కోసం అల్లు అర్జున్ పడుతున్న కష్టం కూడా ప్రత్యేకంగా నిలుస్తోంది. రోజూ 3 నుంచి 4 గంటల పాటు మేకప్, స్టైలింగ్, డిటైలింగ్ కోసం సమయం కేటాయిస్తున్నారని సమాచారం. ఒక భారీ హిట్ తర్వాత సాధారణంగా నటులు కంఫర్ట్ జోన్ లోకి వెళ్లే అవకాశం ఉన్నప్పటికీ, అల్లు అర్జున్ మాత్రం తనను తాను కొత్తగా మలుచుకునే ప్రయత్నం చేస్తుండటం అభిమానులను ఆకట్టుకుంటోంది. ఇదే కారణంగా రాకాపై ఎక్స్పెక్టేషన్స్ మరింత పెరుగుతున్నాయి. ప్రతి సినిమాతో కొత్తగా కనిపించాలనే ఆయన ప్రయత్నం క్లియర్ గా కనిపిస్తోంది. ఇప్పటికే బన్నీ లుక్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ముఖ్యంగా టీమిండియా క్రికెటర్ హార్దిక్ పాండ్య.. సినిమాలోని సిగ్నేచర్ హ్యాండ్ జెశ్చర్ ను రీక్రియేట్ చేయడం మరింత హైలైట్ గా మారింది. దీంతో ఫ్యాన్స్‌లో సినిమాపై క్రేజ్ మరింత పెరిగింది. ఇక నిర్మాణ పరంగా కూడా రాకా భారీ ప్రాజెక్ట్ గా రూపుదిద్దుకుంటోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ సన్ పిక్చర్స్.. దాదాపు రూ.800 కోట్ల బడ్జెట్ తో తెరకెక్కిస్తున్న ఆ సినిమా, భారతీయ సినీ చరిత్రలో అత్యంత కాస్ట్లీ చిత్రాల్లో ఒకటిగా నిలిచే అవకాశం ఉంది.. మొత్తానికి, టైటిల్ పోస్టర్ తోనే భారీ బజ్ సృష్టించిన రాకా, విడుదలకు ముందే ట్రెండ్ సెట్టర్ గా మారే సూచనలు కనిపిస్తున్నాయి. బన్నీ కొత్త లుక్, అట్లీ డైరెక్షన్, భారీ బడ్జెట్ అన్నీ కలిసి సినిమాను మోస్ట్ ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్ గా మార్చుతున్నాయి.

# స్టన్నింగ్ లుక్‌లో మెరిసిన నోరా ఫతేహి





బాలీవుడ్ డ్యాన్సింగ్ సెన్సేషన్ నోరా ఫతేహి తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు నెట్టింట హల్చల్ చేస్తున్నాయి. తన అద్భుతమైన డ్యాన్స్ మూవ్స్‌తోనే కాకుండా, బోల్డ్ అండ్ గ్లామరస్ ఫ్యాషన్ సెన్స్‌తో కూడా నోరా ఎప్పుడూ వార్తల్లో నిలుస్తుంటుంది. ఈసారి బ్లాక్ కలర్ షార్ట్ డ్రెస్సులో ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజులు అభిమానులను ఫిదా చేస్తున్నాయి. అందానికే అందం అనేంతగా ఆమె ఈ ఫోటోల్లో మెరిసిపోతోంది. నోరా ఫతేహి తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు చూస్తుంటే, ఆమె అందం మునుపటి కంటే రెట్టింపు అయినట్లు అనిపిస్తోంది. బ్లాక్ కలర్ డారెన్ షార్ట్ డ్రెస్సులో ఆమె అత్యంత ఆకర్షణీయంగా కనిపించింది. ఆ డ్రెస్సుపై ఉన్న స్టైలిష్ జాకెట్, దానికి తగ్గట్టుగా వేసుకున్న చైన్ నెక్లెస్ ఆమె లుక్‌ను మరింత ఎలివేట్ చేశాయి. కుర్చీపై కూర్చుని ఆమె ఇచ్చిన బోల్డ్ అండ్ గ్లామరస్ పోజులు కుర్రకారును కట్టిపడేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ ఇప్పుడు ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్‌గా మారింది. నోరా ఫతేహి అనగానే అందరికీ ముందుగా గుర్తొచ్చేది ఆమె అదిరే డ్యాన్స్ మూవ్స్. కానీ, కేవలం డ్యాన్స్ మాత్రమే కాదు, ఫ్యాషన్ ప్రపంచంలోనూ ఆమె తనదైన ముద్ర వేసింది. తరచుగా ట్రెండీ అవుట్‌ఫిట్స్, టైట్ ఫిట్టింగ్ దుస్తులలో, ముఖ్యంగా బోల్డ్ బ్లాక్ డ్రెస్సులలో ఫోటోలను పంచుకుంటూ వైరల్ అవుతుంటారు. ఇక ఆమె ఫ్యాషన్ సెన్స్ ఎప్పుడూ కొత్తగా, స్టైలిష్‌గా ఉంటుంది. అందుకే ఫ్యాషన్ ప్రియులు కూడా ఆమెను ఫాలో అవుతుంటారు. నోరా ఫతేహి తెలుగు ప్రేక్షకులకు కూడా బాగా పరిచయం. 'బాహుబలి' చిత్రంలోని 'మనోహరి' పాటతో ఆమె తెలుగులో భారీ పాపులారిటీ సంపాదించుకున్నారు. ఆ పాటలో ఆమె చూపిన అందచందాలు, డ్యాన్స్ మూవ్స్ ఇప్పటికీ ప్రేక్షకుల మనస్సుల్లో నిలిచిపోయాయి. అలాగే 'టెంపర్' వంటి చిత్రాలలో కూడా ఐటెం సాంగ్స్‌తో అలరించారు. ఇక తెలుగులో ఆమెకు ఉన్న క్రేజ్ కారణంగా, ఆమె పెట్టే ప్రతి పోస్ట్ కూడా ఇక్కడా వైరల్ అవుతూ ఉంటుంది. నోరా పర్ఫెక్ట్ ఫిగర్ మరియు మెరిసే చర్మం ఎప్పుడూ చర్చనీయాంశమవుతుంటాయి. దీని వెనుక ఆమె చాలా జాగ్రత్తలు తీసుకుంటారు. సమాచారం ప్రకారం, నోరా తన చర్మ సంరక్షణలో మొరాకన్ ఉత్పత్తులను, ముఖ్యంగా



'×ఓఅశ్రీ' బ్రాండ్ ను ఇష్టపడతారు. అలాగే, స్కిన్ టైటనింగ్ కోసం లేజర్ పరికరాలను కూడా ఉపయోగిస్తారని అంటుంటారు. ఇక ఆమె ఫిట్‌నెస్ ఫ్రీక్ అని, రోజూ కఠినమైన వ్యాయామాలు చేస్తారని తెలుస్తోంది. ఈ క్రమశిక్షణే ఆమెను ఇంత గ్లామరస్‌గా ఉంచుతోంది. మొత్తానికి, నోరా ఫతేహి తాజా ఫోటోషూట్‌తో మరోసారి తన గ్లామర్ పవర్ చూపించారు. డ్యాన్స్, ఫ్యాషన్ రెండింటిలోనూ అదరగొడుతూ, ఆమె కుర్రకారుకు నిద్ర లేకుండా చేస్తోంది. ఆమె రాబోయే ప్రాజెక్టుల కోసం అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# ఒకే సినిమాతో యూనివర్స్ బిల్డ్.. మిరాయ్2 పై భారీ ప్లాన్!





టాలీవుడ్‌లో రీసెంట్ గా వచ్చిన పాన్ ఇండియా హిట్స్‌లో మిరాయ్ ప్రత్యేక స్థానం సంపాదించుకుంది. బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించిన ఈ సినిమా, ఇప్పుడు అవార్డ్స్ సర్క్యూట్‌లో కూడా అదే జోరు కొనసాగిస్తూ వార్తల్లో నిలుస్తోంది. ముఖ్యంగా గద్దర్ తెలంగాణ అవార్డ్స్, ×ఙీజూూ అవార్డ్స్2026లో సాధించిన విజయాలు, ఈ సినిమాకు ఉన్న టెక్నికల్ స్ట్రెంగ్త్‌ను మరోసారి రుజువు చేశాయి. గ్రాండ్ విజువల్స్, హై ఎండ్ ఎఫ్రీశ, కచ్చితమైన ఎగ్జిక్యూషన్ ఇవన్నీ కలిపి ఈ సినిమాను కేవలం కమర్షియల్ హిట్‌గా కాకుండా క్రిటికల్‌గా కూడా నిలబెట్టాయి. ఈ సక్సెస్ కు మెయిన్ రీజన్ డైరెక్టర్ కార్తీక్ ఘట్టమనేని విజన్. విజువల్ నెరేషన్‌లో కొత్తదనం తీసుకురావడం, కథను గ్రాండ్ స్కేల్‌లో ప్రెజెంట్ చేయడం ద్వారా ఆయన టెక్నికల్ బ్రిలియన్స్‌ను చూపించారు. సినిమాటోగ్రఫీ నుండి వీఎఫ్ఎక్స్ వరకు ప్రతి అంశంలో ఉన్న క్వాలిటీ, మిరాయ్‌ను టెక్నికల్‌గా స్టాండౌట్ ఫిల్మ్‌గా మార్చింది. అదే సమయంలో, రూటెడ్ స్టోరీ టెల్లింగ్‌తో కమర్షియల్ ఎలిమెంట్స్‌ను బ్యాలెన్స్ చేయడం ఈ సినిమాను విస్తృత ఆడియెన్స్‌కు చేరువ చేసింది. పాన్ ఇండియా స్థాయిలో మిరాయ్ సాధించిన సక్సెస్ కూడా ప్రత్యేకంగా చెప్పుకోవాలి. తెలుగు మాత్రమే కాకుండా ఇతర భాషల్లో విడుదలైన డబ్బింగ్ వెర్షన్స్ మంచి రెస్పాన్స్ తెచ్చుకోవడం, ఈ సినిమాకు ఉన్న యూనివర్సల్ అప్పీల్‌ను చూపిస్తోంది. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో పెరుగుతున్న టాలీవుడ్ సినిమాల ప్రభావంలో మిరాయ్ కూడా కీలక పాత్ర పోషించింది. ఈ క్రమంలో హీరో తేజ సజ్జ బ్యాక్ టు బ్యాక్ సక్సెస్‌లతో తనకంటూ ప్రత్యేక గుర్తింపును ఏర్పరుచుకుంటున్నారు. యంగ్ హీరోగా పాన్ ఇండియా బ్రాండ్‌ను నిర్మించుకుంటూ, నార్త్ మార్కెట్‌లో కూడా స్ట్రాంగ్ ప్రెజెన్స్ సాధించడం ఆయన కెరీర్‌లో కీలక మలుపుగా మారింది. ఇండస్ట్రీ ట్రెండ్ పరంగా చూస్తే, మిరాయ్ విజయం సౌత్ డామినేషన్ నెరేటివ్ ను మరింత బలపరుస్తోంది. క్వాలిటీ కంటెంట్, హై ప్రొడక్షన్ వాల్యూస్ ఉంటే భాషా అడ్డంకులు ఉండవన్న విషయాన్ని ఈ సినిమా వ ౦ ం ో న ా రి నిరూపించింది. అంతేకాకుండా, మల్టీ లాంగ్వేజ్ రిలీజ్ ద్వారా ఇండియన్ సినిమాలు గ్లోబల్ మార్కెట్ వైపు వేగంగా అడుగులు వేస్తున్న దిశలో కూడా మిరాయ్ ఒక ఉదాహరణగా నిలిచింది. ఈ అన్ని విజయాల మధ్య ఇప్పుడు ప్రధానంగా దృష్టి ఆకర్షిస్తున్నది ఫ్రాంచైజ్ బిల్డింగ్. మిరాయ్ ను కేవలం ఒక సినిమాగా కాకుండా, లాంగ్ టర్మ్ ఫ్రాంచైజ్‌గా డెవలప్ చేయడానికి మేకర్స్ ప్లాన్ చేస్తున్నట్టు ఇండస్ట్రీలో బలమైన టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే మిరాయ్ పార్ట్2 ప్రీ ప్రొడక్షన్ దశలో ఉండగా, సీక్వెల్‌ను మరింత గ్రాండ్‌గా, విస్తృతమైన యూనివర్స్‌తో తీసుకురావాలనే ఆలోచనలో టీమ్ ఉందని సమాచారం. కథా పరంగా, విజువల్ స్కేల్ పరంగా, అలాగే క్యారెక్టర్ ఎక్స్‌పాన్షన్ పరంగా కూడా మిరాయ్2 మరింత యాంబిషియస్ గా ఉండబోతోందని అంచనాలు పెరుగుతున్నాయి.దీంతో ఇప్పుడందరి దృష్టి మిరాయ్2 పై ఉండగా, ఈ ఫ్రాంచైజ్ ఎంత దూరం వెళ్తుందో అనేది ఆసక్తికరంగా మారింది.

NETI SHUBHODAYA Publisher, Editor and Owned by GONGURA SRINIVASA RAO, D No : 41-29/6-76, RANIGARI THOTA, KRISHNALANKA,VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520013. PRGI Reg No -"APTEL/26/A1193 .. Cell No - 9696571571 ..... Printed At SUNDAY PRINTING PRESS,"D No : 1-17-18, SVN COLONY, GUNTUR, ANDHRA PRADESH - 522006 .